ॐ

శ్రీ:

శ్రీకాళహస్తీశ్వరశతకమ్.

(లఘుటీకతో)

తెలుగు మూలము:: ధూర్జటి

ఐదు శతాబ్దాలనుండి తెలుగు సాహిత్యంలో

మన్ననలందుకొంటున్న విఖ్యాతతెలుగుశతకానికి

మా అమ్మ జోగాంబ గారి స్మృతి చిహ్నముగా

చేసిన సంస్కృతానువాదము.

సంస్కృత సాహిత్యాభిమానులకు, విశేషించి ఆంధ్రులకు ,

వినయముతో అందించిన కానుక .

శా.శ. 1937, మన్మథ చైత్ర శుక్ల దశమి. 29. 03. 2015.

అనువాదకుడు

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారి

పటేల్ నగర్, బాపట్ల, గుంటూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్ -522101

చరవాణి : 94402 60163

సంస్కృత సంప్రదాయప్రయోగాలకు టీకలో కేవలం భావమే వ్రాసాను.

ఓం

శ్రీః

శ్రీకాళహస్తీశ్వరశతకమ్.

(లఘుటీకయా)

తెలుగు మూలమ్:: ధూర్జటిః

పంచశతాబ్దపూర్వతోఽపి ఆంధ్రసాహిత్యే ఆదృతస్య

ప్రసిద్ధస్య తెలుగు శతకకావ్యస్య సంస్కృతానువాదః.

అస్మాకం మాతృదేవ్యాః జోగాంబాయాః స్మృత్యర్థ మితి

కృతి రియం సమర్పితా.

సంస్కృతసాహిత్యాభిమానిభ్యః విశేషతః ఆంధ్రేభ్యః

సవినయ మర్పితముపాయనమ్,

శా.శ. 1937. మన్మథ చైత్ర శుక్ల దశమ్యామ్ . 29. 03. 2015.

అనువాదకుడు

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారి

పటేల్ నగర్, బాపట్ల, గుంటూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్ -522101

చరవాణి : 94402 60163

సంస్కృతసంప్రదాయప్రయోగాలకు టీకలో కేవలం భావమే వ్రాసాను.

విషయసూచికా

సంఖ్య	విషయము	పుట
1	విషయసూచికా	5
2	విజ్ఞాపనమ్	7
3	విన్నపము	9
4	శ్రీకాళహస్తీశ్వరశతకమ్	11
5	ఉపసంహారః	123

విజ్ఞాపనమ్.

2014 తమే హూణవర్షే, జయవర్షే కార్తిక మాసే)అస్మాకం మాతృదేవీ శ్రీమతీ జోగాంబా స్వర్గతా. అనంతర మాస ఏవ అహం ఆంధ్ర రైపీతే మమ పదాదపి విశ్రాంతో ఉ_భవమ్.

మమ మాతుః స్మృత్యర్థం కిమపి కావ్యం రచయితు ముద్యుక్తో ఉ_హం కించిదివ వినూతనం చికీర్షమాణః, ధూర్జటిమాహాకవేః శ్రీకాళహస్తీశ్వరశతకం నామ లఘుకావ్య మిదం ప్రథమం సంస్కృతభాషాయాం అన్వవదమ్. అనుపదమేవ కంచెర్ల గోపకవేః దాశరథిశతకమపి తథైవ అనువక్తుం ఇచ్ఛామి. ఏత త్సర్వం చ మమ మనసః తుష్టయ ఏవ. అహం జానామ్యేవ, మమ చ కవిపదస్య చ హస్తిమశ కాంతరం అస్తీతి.

ఇమే ఉభే శతకకావ్యే అపి ఆంధ్రదేశే సుప్రసిద్ధే ఏవ. ఉభే చ భక్తిరస పరిపుష్టే ఏవ. కింతు, ద్వయో రేతయోః కావ్యయోః కించిదంతర మస్తి. అస్మిన్ కాళహస్తీశ్వరశతకే, భాషా చ కవితా చ, దాశరథిశతకాపేక్షయా, ప్రౌఢతరే ఇతి వక్తవ్యమ్.

మూలకావ్యం శార్దూలమత్తేభవృత్తద్వయయుక్త మపి, అస్మి న్ననువాదే మత్తేభం విహాయ, సర్వత్ర శార్దూలవిక్రీడతవృత్త మేవ ప్రయుక్తమ్. మూలకావ్యే విద్యమానం భాషాసౌందర్యం అనువాదే సమ్యక్ న సందర్శిత మస్తు వా. మూలానువాదతులనానుశీలనార్థినాం కృతే, సర్వస్య శ్లోకస్య అనుపదం మూలం తెలుగుపద్యం చ దత్తం.

గ్రంథో ఉ_యం మమాన్యై ర్గ్రంథైః సహ మమ జగద్వేదికాయాం చ వర్తతే. www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.

మార్కండేయప్రసాదః . భావపుర్యామ్. (బాపట్ల.)

మన్మథ చైత్ర శుక్ల దశమ్యామ్. 29. 03. 2015.

విన్నపము

2014 నవంబర్ నెలలో మా తల్లి శ్రీమతి జోగమ్మ గారు మరణించారు. ఆ తరువాత నెలలో నేను ఆంధ్రా బ్యాంక్ లో ఉద్యోగం నుండి విరమించుకొన్నాను. మా తల్లి గారి స్మృతిగా ఏదైనా కావ్యం వ్రాయాలనుకొని, కొంత వినూత్నంగా ఉంటుందని, ధూర్జటి రచించిన శ్రీకాళహస్తీశ్వరశతకాన్ని సంస్కృతంలోనికి అనువదించాను. అలాగే, తరువాత, భద్రాచల రామదాసు వ్రాసిన దాశరథిశతకాన్ని కూడ అనువదించే ఉద్దేశం ఉన్నది. ఇదంతా నా తృప్తికోసమే కాని, కవి శబ్దానికీ నాకూ హస్తిమశకాంతరమని నాకు తెలుసు.

ఈ శతకాలు రెండూ తెలుగులో సుప్రసిద్ధాలే. ఐనా, ఆ దాశరథి శతకానికి, ఈ శ్రీకాళహస్తీశ్వరశతకానికి, కొద్దిగా వార ఉన్నది. రెండూ భక్త్యావేశం వెల్లివెరిసే రచనలే ఐనా,దానికంటె దీనిలో మాత్రం, భాష కాని, కవిత కాని, ఒకించుక ప్రౌఢతర అనే చెప్పాలి.

అనువాదం మొత్తం శార్దూలవిక్రీడిత వృత్తాలలో ఉంటుంది.మూలంలో మత్తేభాలు కూడ ఉన్నప్పటికీ, వాటిని అనువాదంలో వాడలేదు. మూలంలో ఉన్న తెలుగు పలుబడులకు దీటైన భాషాప్రయోగం అనువాదంలో కొన్నిచోట్ల ఉండకపోవచ్చు. మూలానువాదాలను పరిశీలించి చూచుకొనే వీలుకోసం, ప్రతి అనువాదశ్లోకం తరువాత తెలుగు మూలపద్యాన్ని ఇచ్చాను.

ఈ పుస్తకం కూడ నా ఇతరపుస్తకాలతోపాటు ఈ వెబ్ సైట్ లో ఉంటుంది. www.vyshnavikrishnamemorial.in

మార్కండేయప్రసాద్, బాపట్ల.

మన్మథ చైత్ర శుక్ల దశమి. 29. 03. 2015.

* శ్రీకాళహస్తీశ్వరశతకమ్ *

1. శ్రీ విద్యుత్కలితాజవంజవ పయోవాహోఘవార్ధారయా
మచ్చిత్తాబ్జ వికాస ఏవ నిహతః కర్తవ్య మూఢో ఽభవమ్,
దేవ ! త్వత్కరుణా శరన్మహలవ ప్రాప్తిం ప్రయచ్ఛాధునా,
భూయిష్ఠం ప్రభవామి చిత్పర మనాః, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

శ్రీవిద్యుత్కలితాజవంజవమహాజీమూతపాపాంబుధా
రావేగంబున మన్మనోబ్జసముదీర్ణత్వంబుఁ గోల్పోయితిన్,
దేవా! మీ కరుణాశరత్సమయ మింతేఁ జాలు, సద్భావనా
సేవన్ దామరతంపరై మనియెదన్, శ్రీకాళహస్తీశ్వరా.

(మూలంలో తామరతంపర అనే చక్కని తెలుగు జాతీయం ఉన్నది.)

టీక:

శ్రీకాళహస్తీశ్వర = శ్రీకాళహస్తిలోని ఈశ్వరా! *(అన్ని శ్లోకాలటీకకు మొదట ఈ మకుటార్థాన్ని చేర్చుకోవాలి.)*

శ్రీ-విద్యుత్-కలితా-ఆజవంజవ-పయః-వాహ-అఘ-వాః-ధారయా = సంపదలనే మెరుపులతో కూడిన సంసారమనే మేఘముయొక్క, పాపములు అనే నీటి ధారవలన,

మత్-చిత్త-అబ్జ-వికాసః, ఏవ, నిహతః = నా మనసనే తామరయొక్క వికాసమే దెబ్బ తిన్నది.

కర్తవ్య-మూఢః, అభవమ్ = ఏమి చెయ్యాలో తెలియనివాడనైనాను.

దేవ = స్వామీ!

అధునా, త్వత్-కరుణా-శరత్-మహ-లవ-ప్రాప్తిమ్, ప్రయచ్ఛ = ఇప్పుడు నీ దయ అనే శరత్కాలమనే ఉత్సవాన్ని కొద్దిగా ఇవ్వు.

చిత్-పర-మనాః, భూయిష్ఠమ్, ప్రభవామి = జ్ఞానాసక్తమైన మనస్సుతో బాగా వర్ధిల్లుతాను.

2. **వాణీవల్లభదుర్లభే గృహముఖే స్థిత్వా తవ, ద్రోహివత్-**
నిర్వాణ శ్రియమాప్తుకామ ఇతి కిం న్వారోప్య దోషం మయి,
దౌర్గత్యే శుభసంక్షయే కునృపతి స్తోత్రే ఖలప్రార్థనే
త్వం మాం మజ్జయసి ! క్షణం కురు కృపాం, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

వాణీవల్లభదుర్లభంబగు భవద్ద్వారంబునన్ నిల్చి ని
ర్వాణశ్రీఁ జెరపట్టఁ జూచిన విచారద్రోహమో! నిత్యక
ల్యాణక్రీడలఁ బాసిదుర్దశలపాలై రాజలోకాధమ
శ్రేణీద్వారము దూరఁజేసె దిపుడో శ్రీకాళహస్తీశ్వరా!

(మూలంలో చెరపట్టు అనే నుడికారం ఉన్నది.)

టీక:

వాణీ-వల్లభ-దుర్లభే, తవ, గృహ-ముఖే, స్థిత్వా = బ్రహ్మకు కూడ చేరరాని నీ ఇంటిముంగిట ,

ద్రోహివత్, నిర్వాణ-శ్రియమ్, ఆప్తుకామః, ఇతి = ద్రోహిలాగా ముక్తిసంపదను పొందగోరుతున్నాను - అని

మయి, దోషమ్, ఆరోప్య, కిమ్, ను = నామీద తప్పు చూపించా ఏమిటి ,

త్వమ్, మామ్ =నీవు నన్ను,

దౌర్గత్యే, శుభ-సంక్షయే,కు-నృపతి-స్తోత్రే,ఖల-ప్రార్థనే = దారిద్ర్యంలో, శుభాలు

నశించటం,లోచెడ్డరాజులను పొగడటంలో, దుర్మార్గులను వేడుకోవటంలోను

మజ్జయసి = ముంచుతున్నావు!

క్షణమ్, కృపామ్, కురు = ఒక్కక్షణం పాటు దయ జూపించు.

3. మిథ్యా సర్వ మిదం జగత్, తదఖిలం జ్ఞాత్వాపి, బుద్ధి భ్రమాత్
నిత్యం దారతనూజదేహధనమి త్యాత్మాన మాయాసయస్ ,
మోహాబ్ధౌ పతిత శ్చరత్యనుకలం లోకో; న తు ధ్యాయతి
త్వత్పాదం పరమార్థ సాధనతమం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

అంతా మిథ్య తలంచి చూచిన, నరుం డట్లౌ టెరింగిన్ సదా

కాంతల్ పుత్త్రులు నర్థమున్ దనువు నిక్కంబంచు మోహార్ణవ

భ్రాంతిం జెంది చరించుఁగాని, పరమార్థంబైన నీయందుఁ దాఁ

జింతాకంతయుఁ జింత నిల్పఁడుకదా శ్రీకాళహస్తీశ్వరా!

(మూలంలో,అంతా అనే వ్యావహారికరూపం,ఎరింగిన్ అనే విశిష్టరూపం.)

టీక:

ఇదమ్, జగత్, సర్వమ్, మిథ్యా = ఈ ప్రపనంచమంతా వట్టిమాయ.

తత్, అఖిలమ్, జ్ఞాత్వా, అపి, లోకః = అది పూర్తిగా తెలిసి కూడ మనుష్యుడు,

బుద్ధి-భ్రమాత్ = చిత్తభ్రాంతి వల్ల,

దార-తనూజ-దేహ-ధనమ్, నిత్యమ్, ఇతి = భార్య,కొడుకులు,దేహం,ధనం - ఇవి శాశ్వతం అని తలచి,

ఆత్మానమ్, ఆయాసయస్ = తనను తాను కష్టపెట్టుకొంటూ,

అనుకలం, మోహ-అబ్ధౌ, పతితః, చరతి= ప్రతినిమిషమూ, మోహం అనే సముద్రంలో పడి తిరుగుతుంటాడు.

పరమ-అర్థ-సాధనతమమ్, త్వత్-పాదమ్, తు, న, ధ్యాయతి = మోక్షానికి అతిముఖ్యసాధనమైన నీ పాదాన్ని మాత్రం తలచడు.

4. అంగీకుర్విమ మావయోర్హి నియమం ; నైకం వరాటం త్వయా
మహ్యం దేయ, మహంపునః ప్రతికలం వర్తే భవత్సేవకః,
త్రాయస్వాంతరమిత్రతః కరుణయా, పర్యాప్త మేతత్తు మే
నేహేఽశ్వాన్, న గజాన్, నవా బహు ధనం, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నీ నా సందోడబాటు మాట వినుమా, నీ చేతఁ జీతంబు నేఁ
గానిం బట్టక సంతతంబు మది వేడ్కన్ గొల్తు నంతస్సప
త్నానీకంబున కొప్పగింపకుము న, న్నాపాటియే చాలుఁ, దే
జీ నొల్లన్, గరి నొల్ల, నొల్ల సిరులన్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ఆవయోః, ఇమమ్, నియమమ్, హి, అంగీకురు = మనిద్దరికి మధ్య ఈ నియమాన్ని మాత్రం అంగీకరించు.

త్వయా, మహ్యమ్, వరాటం, ఏకం, న, దేయం = నీవు నాకు ఒక్క గవ్వను ఈయ నక్కర లేదు.

అహమ్, పునః, ప్రతికలమ్, భవత్-సేవకః, వర్తే = మరి నేనో - ప్రతిక్షణం నీ సేవకుడిగా ఉంటాను.

కరుణయా, అంతః-అమిత్రతః, త్రాయస్వ = దయతో అంతశ్శత్రువుల బారినుండి (*అరిషడ్వర్గం నుండి*) కాపాడు.

ఏతత్, తు, మే, పర్యాప్తమ్ = ఇది మాత్రం నాకు చాలు.

అశ్వాన్, న, ఈహే, గజమ్ వా న,ఈహే,బహు, ధనం,వా,న,ఈహే= గుర్రాలను

కోరను, ఏనుగులనూ కోరను,చాల ధనాన్నీ కోరను.

5. 'సంసారాసవమత్తధీ రయ మభూత్, పాపీ న మాం సేవతే.'
మత్వైవం నను నారకాబ్ధిపతితం క్రోధా న్న మాం రక్షసి !
క్రీడాలోలమగమ్యకూపపతితం బాలం ప్రమాదాత్, స్వయం
యత్తః కిం న రిరక్షు రేతి జనకః ? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

భవకేళీమదిరామదంబున మహాపాపాత్ముడై వీడు న
న్ను వివేకింప డటంచు, నేను నరకార్ణోరాశిపాలైన, బ
ట్టవు, బాలుం డొకచోట నాట తమితోడ న్నూతఁ గూలంగఁ దం
డ్రి విచారింపక యుండునా కటకటా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

"అయమ్, సంసార-ఆసవ-మత్త-ధీః, అభూత్ = వీడు సంసారమనే మద్యంతో మనసుకు మత్తెక్కి ఉన్నాడు.

పాపీ, మామ్, న, సేవతే = పాపి. నన్ను సేవించుకోవటం లేదు",

ఏవం, మత్వా, నను = ఇలా అనుకొని కదూ,

నారక-అబ్ధి-పతితమ్, మామ్, క్రోధాత్, న, రక్షసి = నరకమనే సముద్రంలో పడిపోయిన నన్ను, కోపంకొద్దీ రక్షించకుండ ఉన్నావు!

క్రీడా-లోలమ్, ప్రమాదాత్, అగమ్య-కూప-పతితమ్, బాలమ్, రిరక్షుః = ఆటలోమునిగి పొరబాటున పాడుబడ్డ బావిలో పడ్డ బాలుడిని రక్షించగోరి,

జనకః, స్వయమ్,యత్తః, ఏతి, కిమ్, న?=తండ్రి తనకుతానే సన్నద్ధుడై రాడా?

6. రౌప్యాద్రిర్నిలయః , సఖా నిధిపతి,ర్భక్తస్తవ శ్శ్రీపతిః ,
య శ్చింతామణికల్పకామసురభిస్థానం స మేరు ర్ధనుః

ఏతాదృగ్విభవస్య క స్తవ సమో? దైన్యస్య కో నోదకః ?

సత్వం చేత్ సదయో న పాలయసి నః, శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

దివిజక్ష్మారుహధేనురత్నఘనభూతిప్రస్ఫురద్రత్నసా

నువు నీ విల్లు, నిధీశ్వరుండు సఖు, డర్ణోరాశికన్యావిభుం

డు విశేషార్చకు, డింక నీ కెన ఘనుండుం గల్గునే! నీవు చూ

చి విచారింపవు లేమి నెవ్వ డుడుపున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

తవ = నీకు,

నిలయః, రౌప్య-అద్రిః = నివాసమూ - వెండి కొండ.

సఖా, నిధి-పతిః = మిత్రుడా - కుబేరుడు.

భక్తః, శ్రీ-పతిః = భక్తుడా - లక్ష్మీపతి ఐన విష్ణువు.

ధనుః, చింతామణి-కల్ప-కామసురభి-స్థానం, యః, సః, మేరుః = = విల్లా - చింతామణి,కల్పవృక్షం, కామ ధేనువు- వీటికి నెలవైన ఆ మేరువు.

ఏతాదృక్-విభవస్య, తవ, సమః, కః = ఇటువంటి వైభవం ఉన్న నీకు సమానుడెవడు ?

సః, త్వమ్, స-దయః, నః, న,పాలయసి, చేత్ = అలాంటి నీవు, దయగలవాడవై మమ్ములను కాపాడకపోతే గనుక,

దైన్యస్య, నోదకః, కః = దారిద్ర్యాన్ని పోగొట్టే వాడెవడు ?

7. స్వామిద్రోహివదాశ్రితః కిమితరాన్? కిం నో విధేయోఽస్మి తే?

కిం మన్యే న భవాబ్ధితారణగతిం త్వామేవ సర్వాత్మనా ?

కస్మాన్మా మకృతాగసం బహుభయే దుఃఖార్ణవే క్షిప్తవాన్?

ఏతత్తే కరుణాంబుధేః కిముచితం? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

స్వామిద్రోహముఁ జేసి యే నొకనిఁ గొల్వం బోతినో! కాక నే

నీ మాటన్ విననొల్లకుండితినొ! నిన్నే దిక్కుగాఁ జూడనో!

యేమీ యిట్టి వృథాపరాధి నగు న న్నీ దుఃఖవారాశివీ

చీమధ్యంబున ముంచి యుంపఁదగునా! శ్రీకాళహస్తీశ్వరా!

(ఇక్కడ, వృథాపరాధి=నిరపరాధుడు)

టీక:

స్వామి-ద్రోహివత్, ఇతరాన్, ఆశ్రితః, కిమ్ = స్వామిద్రోహిలాగా (నిన్ను వదలి) నేను ఇతరులను ఆశ్రయించానా !

తే, విధేయః, న, అస్మి, కిమ్=నీకు విధేయుడను కానా!

భవ-అబ్ధి-తారణ-గతిమ్, త్వామ్, ఏవ, సర్వ-ఆత్మనా, మన్యే, న,కిమ్?= జన్మ సాగరాన్ని దాటటానికి దారి నీవే అని నేను మనసార అనుకోవటం లేదా!

అ-కృత-ఆగసమ్, మామ్ = ఏ తప్పుచేయని నన్ను,

బహుభయే, దుఃఖ-అర్ణవే, కస్మాత్, క్షిప్తవాన్ = ఎంతోభయంకరమైన దుఖసముద్రంలో ఎందుకు విసరివేసావు?

కరుణా-అంబుధేః, తే, ఏతత్, ఉచితమ్, కిమ్ = దయాసముద్రుడవైన నీకు ఇది తగినదేనా ?

8. న త్వాం ప్రీణయితుం కవిత్వపటిమా స్తోత్రైర్మనోజ్ఞై ర్మమ,
   త్వాం హంతుం ముసలేన న ప్రభు రహం, భక్తిః సమగ్రా న మే
   తాతం హంతు మనీశ్వర స్తవ కృతే,యోద్ధుం త్వయా నక్షమః,

త్వాం ద్రష్టుం మమ కాను యోగ్య సరణిః ? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

నీతో యుద్ధము సేయ నోపఁ, గవితానిర్మాణశక్తిన్ నినున్
బ్రీతుం జేయఁగ లేను, నీకొరకుఁ దండ్రిన్ జంపఁగాఁజాల , నా
చేతన్ రోకట నిన్ను మొత్త వెరతున్, జీకాకు నా భక్తి, యే
రీతిన్ నాకిక నిన్నుఁ జూడఁగలుగున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

మనోజ్ఞైః, స్తోత్రైః, త్వామ్, ప్రీణయితుమ్ = మనోహరాలైన స్తుతులతో నిన్ను సంతోషింపజేయటానికి

మమ, కవిత్వ-పటిమా, న = నాకు కవిత్వశక్తి లేదు.

ముసలేన, త్వామ్, హంతుమ్, అహమ్, ప్రభుః, న = రోకలితో నిన్ను బాదటానికి నేను సమర్థుడను గాను.

మే, భక్తిః, సమగ్రా, న = నా భక్తి పరిపూర్ణమైనది కాదు.

తవ, కృతే, తాతమ్, హంతుమ్, న-ఈశ్వరః = నీ కోసం (నా) తండ్రిని చంపటానికి చేతనైన వాడను గాను.

త్వయా, యోద్ధుమ్, క్షమః, న = నీతో పోరాడటానికి శక్తుడను గాను.

త్వామ్, ద్రష్టుమ్, మమ, యోగ్య-సరణిః, కా, ను = నిన్ను చూడటానికి నాకు తగ్గ దారి ఏది మరి !?

9. కస్మాద్దుర్భరబంధనై స్సుతసతీతాతార్థమాత్రంకితై –
ర్బధ్వా మాం దృఢ,మేతదన్యవిషయధ్యానాసమర్థం వృథా?
ధ్వస్తాంతఃకరణోత్థమోహజలధౌ మగ్నః కథం చింతయే
త్వాం? కేనాపి విధేన మే హర భయం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఆలుస్ బిడ్డలుఁ దల్లిదండ్రులు ధనం బంచుస్ మహాబంధనం

బేలా నా మెడఁ గట్టినాడ, విక నిన్నే వేళఁ జింతింతు ని

ర్మాలంబైన మనంబులోనఁ గడు దుర్మోహాబ్ధిలోఁ గ్రుంకి? ఈ

సీలామాలపుఁ జింత నెట్లుడిపెదో శ్రీకాళహస్తీశ్వరా!

(మూలంలో - మెడఁగట్టు, సీలామాలపు అనే నుడికారాలు.)

టీక :

సుత-సతీ-తాత-అర్థ-మాతృ-అంకితైః = కొడుకులు,భార్యలు,తండ్రి,సంపదలు, తల్లి, అనే పేరులు ఉన్న,

దుర్భర-బంధనైః,దృఢమ్ బద్ధ్వా = భరించరాని కట్లతో, గట్టిగా బంధించి వేసి,

ఏతత్-అన్య-విషయ-ధ్యాన-అ-సమర్థమ్, మామ్, కస్మాత్, వృధాః = ఇవి తప్ప వేరు విషయంగురించి తలచ వీలులేని వాడినిగా నన్ను ఎందుకు చేసావు?

ధ్వస్త-అంతఃకరణ-ఉత్థ-మోహ-జలధౌ, మగ్నః = పాడైపోయిన మనస్సునుండి పుట్టిన మోహమనే సముద్రంలో మునిగిన నేను,

త్వామ్, కథమ్, చింతయే = నిన్ను ఎట్లా ధ్యానించేది ?

కేన, విధేన, అపి, మే, భయం, హర= ఏదో ఒక రకంగా నా భయాన్ని పోగొట్టు.

10. త్వన్నామ శ్రవణం , కిమ ప్యఘుమహాతూలప్రవృద్ధానలో,

దుర్దాంతాంతకబాహుపాశశమనం, ముక్త్యంగనాసంగమః,

ఏవం శాస్త్రవచస్సు , పణ్డితవచస్స్వప్యేవమేవ స్థితే-

ష్వాశంకాపదమస్తి కిం సమధియాం , శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

నిప్పై పాతకతూలశైలమడచుస్ నీ నామముస్ మానవుల్

తప్పన్ దవ్వుల విన్న, నంతకభుజాదర్పోద్ధతక్లేశముల్

తప్పున్, దారును ముక్తులౌదురని శాస్త్రంబుల్ మహాపండితుల్

జెప్పంగాఁ దమకింక శంక వలెనా శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో వలెను అనేది దుష్టరూపమని, వలయును అని ఉండాలి కొందరు.

కాని, వలె అని తిక్కన్నే వాడాడు.)

టీక:

త్వత్-నామ-శ్రవణమ్, కిమ్, అపి = నీ నామాన్ని వినటం అనేది ఏదో

చెప్పలేనట్టిది. అది,

అఘ-మహా-తూల-ప్రవృద్ధ-అనలః = పాపాలనే దూది తిట్టలకు, రేగిన అగ్ని

లాంటిది.

దుర్దాంత-అంతక-బాహు-పాశ-శమనమ్ = అడ్డగించలేని యమపాశానికి -

విరుగుడు.

ముక్తి-అంగనా-సంగమః = ముక్తి అనే స్త్రీతో కలయిక.

ఏవం, శాస్త్ర-వచస్సు = ఈ విధంగా శాస్త్రవాక్యాలుండగా,

పణ్డిత-వచస్సు, అపి, ఏవమ్, ఏవ, స్థితేషు = పండితుల మాటలు కూడ ఈ

విధంగానే ఉండగా,

సమ-ధియామ్, ఆశంకా-పదమ్, కిమ్, అస్తి ? = సమదృష్టి ఉన్నవాళ్ళకు

సందేహించవలసినది ఏముంది?

11. సంపత్ప్రాప్తిషు, పూర్ణభుక్తిషు, పున స్తాంబూలసమ్మాననే-

ష్వాత్మస్తోత్రకథాసు, గాతృజనసంగీతే ష్వకస్మా దివ

దృష్ట్వా దాంభికదానకేళినిరతాః కేచి చ్చరం త్యుచ్చకై-

రేతాన్ ప్రత్యథ కిం బ్రవీమి ? ధిగిమాన్ , శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

వీడెంబబ్బిన యప్పుడుస్, దమనుతుల్ విన్నప్పుడుస్, బొట్టలోఁ

గూడున్నప్పుడు, శ్రీవిలాసములు పైకొన్నప్పుడుస్, గాయకుల్

బాడంగా వినునప్పుడుస్ జెలగు దంభప్రాయవిశ్రాణన

క్రీడాసక్తుల నేమి చెప్పవలెనో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక :

సంపత్-ప్రాప్తిషు = సంపదలు లభించినప్పుడు,

పూర్ణ-భుక్తిషు = సుష్ఠుగా భోజనం చేసినప్పుడు,

పునః, తాంబూల-సమ్మానసేషు = ఇంకా (ఎవరైనా తమకు) తాంబూలాలిచ్చి సమ్మానించినప్పుడు,

ఆత్మ-స్తోత్ర-కథాసు = తమ స్తోత్రకథల సందర్భంలో,

గాత్ర-జన-సంగీతేషు = గాయకులు పాడుతున్నప్పుడు,

అకస్మాత్, ఇవ = ఆకస్మికంగా చేసినట్లు,

దాంభిక-దాన-కేళి-నిరతాః, దృష్టాః, కేచిత్,ఉచ్చకైః,చరంతి= కపటదానలీలలలో మునుగుతూ కొందరు పొగరుబోతులు ఆరభటంతో ప్రవర్తిస్తారు.

ఏతాన్, ప్రతి, అథ, కిమ్, బ్రవీమి = వీళ్ళను గురించి ఇక ఏమనేది ?

ఇమాన్ ధిక్ = ఛీ! వీళ్ళకు సిగ్గు సిగ్గు! (ఛీ కొట్టడం తప్పు!)

12. త్వత్సేవాచరణే భవంతు విపదో, నిత్యోత్సవా వా మమ;

స్వల్పం మా మథవా మహామతి మిమాః స్వైరం వదంతు ప్రజాః

క్లేశో వా సుఖమస్తు వా గ్రహగతే; ర్మోహో ఽస్తు బోధో ఽస్తు వా;

సర్వం మే సమమేవ భూషణ మివ , శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

నిను సేవింపగ నాపదల్ బొడమనీ నిత్యోత్సవంబబ్బనీ,
జనమాత్రుం డననీ మహాత్ముడననీ, సంసారమోహంబు పై
కొననీ, జ్ఞానము గల్గనీ, గ్రహగతుల్ గుందింపనీ, మేలు వ
చ్చిన రానీ, యవి నాకు భూషణములో శ్రీకాళహస్తీశ్వరా!

టీక :

త్వత్-సేవా-ఆచరణే, మమ = నీ సేవ చేయటంలో నాకు –

విపదః, భవంతు, నిత్య-ఉత్సవాః, వా, భవంతు = కష్టాలే రానీ, అనుదినం సంబరాలే రానీ.

ఇమాః, ప్రజాః, స్వైరమ్, మామ్ = ఈ ప్రజలు వాళ్ళ ఇష్టం వచ్చినట్లు నన్ను, స్వల్పమ్, వదంతు, అథ, వా, మహా-మతిమ్, వదంతు = అల్పుడని అననీ, మేధావి అని అననీ.

గ్రహ-గతేః, క్లేశః, అస్తు, వా, సుఖమ్, అస్తు, వా = గ్రహచారంవలన కష్టమే రానీ, సుఖమే రానీ.

మోహః, అస్తు, బోధః, అస్తు, వా = భ్రాంతి కలగనీ, లేదా జ్ఞానం కలగనీ.

సర్వం, మే, భూషణమ్, ఇవ, సమమ్, ఏవ = అంతా నాకు, అలంకారంలాగ, సమానమే .

13. లూతా కిం కృతినీ శ్రుతి ? ష్వథ ఫణీ శాస్త్రేషు కిం ధృష్టధీ?-
ర్విద్యాఢ్యః కిము కుంజరో? వనచరః కిం మంత్రతంత్రాదివిత్?
జంతూనాం నితరాం త్వదంఘ్రి భజనం హేతుః ప్రబోధోద్భవే,
నో విద్యా, న కలా, న ధీ, ర్న మహిమా, శ్రీకాళహస్తీశ్వర!

మూలం :

ఏ వేదంబుఁ బఠించె లూత? భుజగం బే శాస్త్రముల్ సూచె? దా

నే విద్యాభ్యసనం బొనర్చెఁ గరి? చెంచే మంత్ర మూహించె? బో
ధావిర్భావనిధానముల్ జదువులయ్యా! కావు, మీ పాదసం
సేవాసక్తియె కాని జంతుతతికిన్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

లూతా, శ్రుతిషు, కృతినీ, కిమ్ = సాలెపురుగు (శ్రీ) వేదాలలో నేర్పరా ఏం?
అథ, ఫణీ, శాస్త్రేషు, ధృష్ట-ధీః, కిమ్=మరి- పాము(కాళ) శాస్త్రాలలో దిట్టా ఏం?
కుంజరః, విద్యా-ఆఢ్యః, కిమ్? = ఏనుగు (హస్తి) విద్యలలో మొనగాడా ఏం?
వన-చరః, మంత్ర-తంత్ర-ఆది-విత్, కిమ్ ? = బోయ (కన్నప్ప)- మంత్రాలూ
తంత్రాలూ తెలిసినవాడా ఏం ?
జంతూనామ్, ప్రబోధ-ఉద్భవే, నితరామ్, హేతుః, త్వత్-అంఘ్రి-భజనమ్ =
జీవులకు జ్ఞానం కలగటానికి మిక్కిలి కారణం, నీ పాద సేవనమే.
విద్యా, నో, కలా, న, ధీః, న, మహిమా, న = చదువులూ కాదు, శాస్త్రాలూ
కాదు, తెలివీ కాదు, గొప్పదనమూ కాదు.

14. త్వత్పూజాసు భజామి కీదృశమితి త్వాం? కా త్వదీయాకృతిః?
ప్రస్థః కిం?కిము జాను వా?కిము కుచః? కిం ఛాగవిష్ఠా భవేత్?
శంకాం మే కృపయా నివార్య , సగుణాకారం త్వదీయం మనో
నందం దర్శయ, చిత్సరోజ మధుప! శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

ని న్నే రూపముగా భజింతు మదిలో, నీరూపు మోకాలొ స్త్రీ
చన్నో! కుంచమొ! మెక పెంటికయొ! యీ సందేహముల్ మాన్పి, నా
కన్నారన్ భవదీయమూర్తి సగుణాకారంబుగాఁ జూపవే,
చిన్నీరేజవిహారమత్తమధుపా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-పూజాసు, త్వామ్, కీదృశమ్, ఇతి, భజామి = నీ పూజలలో నిన్ను ఎలాంటి వాడవని కొలిచేది?

త్వదీయ-ఆకృతిః, కా = నీ రూపం ఏది ?

ప్రస్థః, కిమ్ = మానికా ?

కిము, జాను, వా ? = మోకాలా మరి ?

కిము, కుచః = లేక స్త్రీ స్తనమా ?

ఛాగ-విష్ఠా, భవేత్, కిమ్ = మేక పెంటిక ఔతుందా?

చిత్-సరోజ-మధుప = జ్ఞానం అనే పద్మానికి తుమ్మెద లాంటివాడా!

మే, శంకామ్, కృపయా, నివార్య = నా సంశయాన్ని దయతో పోగొట్టి,

మనః-నందమ్, త్వదీయమ్, సగుణ-ఆకారమ్, దర్శయ = మనసుకు ఆనందాన్ని కలిగించే నీ సగుణమూర్తిని నాకు చూపించు.

15. దత్వోచ్ఛిష్ట,“ మదేద” మిత్యకరవం శాఠ్యం బలాత్కిం త్వయి?
స్వఃస్త్రీభ్యః కిము కుట్టనీవ తు మయా దౌత్యార్థ మభ్యర్థితః
కిం త్వాం వ,‘చ్మ్యవ మద్గృహాంగణమి’తి? ‘త్వద్భక్తసాధూనవే’
త్యేవాస్మద్వచనం, శృణోషి న కథం ? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

నిను నా వాకిలిఁ గావుమంటినొ! మరున్నీలాలకభ్రాంతిఁ గుం
టెన బొమ్మంటినొ! యెంగిలిచ్చి ‘తిను తింటేఁగాని కా’దంటినో!
నిను నెమ్మిం గని విశ్వసించు సుజనానీకంబు రక్షింపఁ జే
సిన నా విన్నప మేల కైకొనవయా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ఉచ్ఛిష్టమ్, దత్వా = ఎంగిలిని ఇచ్చి

ఇదమ్, అద, ఇతి, త్వయి, బలాత్, శాత్యమ్, అకరవమ్, కిమ్= "ఇది తిను. "

అని నీపట్ల బలవంతంగా మొండితనం చేసానా ?

కుట్టనీ,ఇవ,తు, స్వః-స్త్రీభ్యః, దౌత్య-అర్థమ్, మయా, అభ్యర్థితః, కిము= కుంటెన

కత్తెలాగా, దేవస్త్రీల కోసం రాయబారానికని నిన్నేమన్నా అడిగానా ?

మత్-గృహ-అంగణమ్, అవ, ఇతి, త్వామ్, వచ్మి, కిమ్= "నా ఇంటి

ముంగిలిని కావలి కాయి." అని నిన్నన్నానా?

త్వత్-భక్త-సాధూన్, అవ, ఇతి, ఏవ, అస్మత్-వచనమ్ = " నీ భక్తులైన

సాధుజనులను కాపాడు. " అనేదే నా మాట.

కథమ్, న, శృణోషి = (ఆ మాటను) ఎట్లా వినకుండా ఉంటున్నావు ?

16. న త్వాం తాడయితుం శిలాభిరదయం బాహూ న దక్షౌ మమ,

ప్రీత్యా ఉ_ఉలభ్య నిజం సుతం తవ కృతే పక్తుం న శక్తః పునః

నేత్రార్థం తవ నైవ నైవ కుశలః ప్రోచ్ఛేత్తు మాత్మేక్షణే,

కిం వక్ష్యే? మమ భాగ్యత స్తవ కృపా , శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

రాలన్ రువ్వగఁ జేతులాడవు, 'కుమారా రమ్ము ర' మ్మంచు నేఁ

జాలన్ జంపగ, నేత్రముల్ దివియగా శక్తుండ నేఁ గాను, నా

శీలం బేమని చెప్ప నున్న, దిక నీ చిత్తంబు నా భాగ్య, మో

శ్రీలక్ష్మీపతిసేవితాంఘ్రియుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, నీ చిత్తము నా భాగ్యము అనే నుడికారం.)

టీక:

త్వామ్, శిలాభిః, అదయమ్, తాడయితుమ్, మమ, బాహూ, దక్షౌ,న=నిన్ను

రాళ్ళతో నిర్దయంగా కొట్టటానికి నా చేతులు సమర్థాలు కావు.

పునః, నిజమ్, సుతమ్, ప్రీత్యా, ఆలభ్య, తవ,కృతే, పక్తుమ్, న, శక్తః= మరి-సొంత కొడుకును ఆనందంగా చంపి నీకోసం వండటానికి నేను చాలను.

తవ, నేత్ర-అర్థమ్, ఆత్మ-ఈక్షణే, ప్రోచ్చేత్తుమ్,కుశలః, న, ఏవ, న, ఏవ = నీ కంటికోసం నా సొంతకళ్ళను పెరకటానికి నేను సమర్థుడను కాను, కానేకాను.

కిమ్, వక్ష్యే, మమ, భాగ్యతః, తవ, కృపా=ఏం చెప్పేది?నా అదృష్టాన్నిబట్టి నీ దయ!

17. మత్తా భూపతయ, స్తదాప్త గృహభూహస్త్యశ్వ పల్యంకికా –
దాసీదాసధనాదికం తు , నితరామాత్మవ్యథాకారణం
తృప్త స్తై రలమేవ, రాజభజనం నామాపరో నారకో,
జ్ఞానశ్రీగ్రహణోత్కమేవ కురు మాం , శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

రాజుల్ మత్తులు, వారి సేవ నరకప్రాయంబు, వారిచ్చు నం
భోజాక్షీచతురంతయానతురగీభూషాదు లాత్మవ్యథా
బీజంబుల్, దదపేక్ష చాలుఁ, బరితృప్తిం బొందితిన్, జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామమిమ్ము దయతో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

భూ-పతయః, మత్తాః = రాజులు మదించి ఉంటారు.

తత్-ఆప్త-గృహ-భూ-హస్తి-అశ్వ-పల్యంకికా-దాసీ-దాస-ధన-ఆదికమ్,తు = వాళ్ళనుండి పొందిన ఇళ్ళు,భూములు,ఏనుగులు,గుర్రాలు,పల్లకులు, దాసీ దాసులు,ధనాలు - ఇవన్నీ,

నితరామ్,ఆత్మ-వ్యథా-కారణమ్=మనసుకు బాధ కలగటానికి ముఖ్యకారణం.

త్రైః, అలమ్, ఏవ, తృప్తః = నేను వాటితో మిక్కిలి తృప్తి చెందే ఉన్నాను.

రాజ-భజనమ్, నామ, అపరః, నారకః = రాజుల సేవ అనేది మరొక నరకం .

మామ్, జ్ఞాన-శ్రీ-గ్రహణ-ఉత్కమ్, ఏవ, కురు = నన్ను - జ్ఞానం అనే సంపద సాధించటానికి ఉబలాటపడేవాడిగా మాత్రమే చేయి.

18. నాదిం నాంత మహం తు వేద్మి తవ భోః! రూపస్య సంభావనే,
ప్రేమ్ణా త్వంతు న బోధయ, స్యథ వృథా కిం కర్తు మారభ్యతే ?
క్షీరే వా ఽథ జలే నిమజ్జయ , పరం త్వామేకమేవాశ్రయే,
కర్తవ్యం తవ త, ద్య దస్మదవనం, శ్రీకాళహస్తీశ్వర!
(శ్రీరామార్చితపాదపద్మయుగళ! శ్రీకాళహస్తీశ్వర!)

మూలము :

నీ రూపంబుఁ దలంపగాఁ దుదమొదల్ నేఁగాన, నీవైనచో
రా రా ర మ్మని యంచుఁ జెప్పవు, వృథారంభంబు లింకేటికిన్?
నీరన్ ముంపుము పాల ముంపు, మిక నిన్నే నమ్మినాడన్ జుమీ,
శ్రీరామార్చితపాదపద్మయుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, నీటముంచినా పాలముంచినా అనే నుడికారం.)

టీక:

భోః =అయ్యా,

తవ,రూపస్య, సంభావనే, అహమ్,తు, ఆదిమ్, న,వేద్మి, అంతమ్,న,వేద్మి=నీ రూపాన్ని ఊహించటంలో, నేనేమో మొదలూ ఎరుగను, తుదీ ఎరుగను.

త్వమ్, తు, ప్రేమ్ణా, న, బోధయసి = నీవేమో ప్రేమగా తెలియపరచవు.

అథ, వృథా, కిమ్, కర్తుమ్, ఆరభ్యతే (మయా) = ఇక వ్యర్థంగా ఏం చేయటానికి మొదలు పెట్టేది ?

క్షీరే, నిమజ్జయ, అథ,వా, జలే, నిమజ్జయ = పాలలో ముంచు, లేదా నీళ్ళలో ముంచు.

పరమ్, త్వామ్, ఏకమ్,ఏవ, ఆశ్రయే =కేవలం నిన్నొక్కడినే ఆశ్రయిస్తున్నాను.

అస్మత్-అవనమ్, యత్, తత్, తవ, కర్తవ్యమ్ = మమ్మల్ని కాపాడటం అనేది ఏదో, అది, నీ కర్తవ్యం.

19. మాంసం వాంఛసి చే, న్న దుర్లభ మభూ త్త త్తే, కరస్థే మృగే,
హస్తాగ్రే పరశౌ, శుచౌ చ నిటలే, శీర్షే జలే చ స్థితే
పక్త్వా కిం కరకర్పరే న కుశలో భోక్తుం? కథం భుక్తవాన్
వ్యాధోచ్ఛిష్టమృగామిషం? కి ముచితం? శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

నీకున్ మాంసము వాంఛ యేని కరవా! నీ చేత లేడుండగా,
జోకైనట్టి కుఠారముండ, ననలజ్యోతుండ, నీరుండగాఁ;
బాకం బొప్ప ఘటించి చేతి పునుకన్ భక్షింప కా బోయచేఁ
జేకొంటెంగిలి మాంస మిట్లు తగునా శ్రీకాళహస్తీశ్వరా!

(లేడి+ఉండ=లేడుండ, జ్యోతి+ఉండ=జ్యోతుండ అనే సంధులు విశిష్టాలు.)

టీక:

మృగే, కరస్థే = (నీకు) జింక చేతిలో ఉండగా,

హస్త-అగ్రే, పరశౌ = చేతిలో గొడ్డలి ఉండగా,

నిటలే, శుచౌ, చ = నుదుట అగ్ని కూడ ఉండగా,

శీర్షే, జలే, చ, స్థితే = తలమీద నీళ్ళు కూడ ఉండగా,

మాంసం, వాంఛసి, చేత్ = నీవు మాంసం కావాలనుకొంటే గనుక,

తత్, తే, దుర్లభమ్, న, అభూత్ = అది నీకు దొరకనిదేమీ ఐ ఉండలేదు.

కర-కర్పరే, పక్త్వా, భోక్తుమ్, కుశలః, న, కిమ్ = చేతి పుర్రెలో వండుకొని తినలేక పోయావా?

వ్యాధ-ఉచ్ఛిష్ట-మృగ-ఆమిషమ్, కథమ్, భుక్తవాన్? = బోయ ఎంగిలి చేసిన జంతుమాంసం ఎట్లా తిన్నావు?

ఉచితమ్,కిమ్ = ఇది తగినదేనా?

20. రాజాంకా దమృతాంశుర ప్యహరహం చంద్రః క్షయీ క్షీయతే,
సంప్రాప్తః క్షతిమక్ష్ణి సోఽపి ధనదో యో రాజరాజాభిధః,
సర్వాప్తైః సహ రాజరాజపదభాక్ యుద్ధే హతః కౌరవః,
రాజాఖ్యాం తు భవాంతరేఽపి న సహే శ్రీకాళహస్తీశ్వర

మూలము:

రాజై దుష్కృతిఁ జెందెఁ జందురుడు, రారాజై కుబేరుండు దృ
గ్రాజీవంబునఁ గాంచె దుఃఖము, కురుక్ష్మానాథుడా మాటనే
యాజిం గూలె సమస్తబంధువులతో, నా రాజశబ్దంబు ఛీ
ఛీ జన్మాంతరమందు నొల్లను జుమీ! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

రాజ-అంకాత్, అమృతాంశుః, అపి, చంద్రః = రాజు అనే పేరువలన, అమృతకిరణుడైన చంద్రుడు గూడ,

క్షయీ, అహరహమ్, క్షీయతే = క్షయరోగం కలిగి దినదినమూ క్షీణిస్తూ ఉన్నాడు.

రాజరాజ-అభిధః, యః, సః, ధనదః, అపి = రాజరాజు అనే పేరు ఉన్న ఆ కుబేరుడు కూడ,

అక్ష్ణి, క్షతిమ్, సంప్రాప్తః = కంటివిషయంలో హానిని పొందాడు (కన్ను దెబ్బ

తిన్నది.).

రాజరాజ-పద-భాక్, కౌరవః = రాజరాజు అనే పేరును పొందిన కురురాజు (దుర్యోధనుడు),

సర్వ-ఆప్తైః, సహ, యుద్ధే, హతః = తనవాళ్ళందరితోపాటు యుద్ధంలో చంపబడ్డాడు.

రాజ-ఆఖ్యామ్, తు, భవ-అంతరే, అపి, న, సహే = రాజు అనే మాటను మాత్రం, ఇంకొక జన్మలో కూడ సైచలేను.

21. రాజా చే ద్ధనలుబ్ధధీః , క్వ ను పదం ధర్మస్య లోకస్థితేః ?
వర్ణాచారకథా కథం ను? సుఖతో జీవంతి మాన్యాః కథం?
వేశ్యానాం క్వ చ పాలకాః ? కథ మమీ భక్తా స్తవారాధనం
నిశ్శంకం తవ కుర్వతే , స్థిరధియః ? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

రా జర్థాతురుడైనచో నెచట ధర్మంబుండు? నె రీతి నా
నాజాతిక్రియ లేర్పడుస్? సుఖము మాన్యశ్రేణి కెట్లబ్బు? రూ
పాజీవాళికి నేది దిక్కు? ధృతి నీ భక్తుల్ భవత్పాదనీ
రేజంబుల్ భజియింతు రే తెరగునస్? శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

రాజా, ధన-లుబ్ధ-ధీః, చేత్ = రాజు గనుక డబ్బుకు కక్కురితిపడే వాడైతే,

లోక-స్థితేః, ధర్మస్య, పదమ్, క్వ, ను = లోకానికి ఆధారమైన ధర్మానికి చోటెక్కడ మరి?

వర్ణ-ఆచార-కథా, కథం, ను = ఏ వర్ణాల ఆచారాలు ఆ వర్ణాలకు అనే ప్రసక్తి ఎట్లా ఉంటుంది ?

మాన్యాః, సుఖతః, కథం, జీవంతి? = పూజ్యులు హాయిగా ఎట్లా జీవిస్తారు?
వేశ్యానామ్,పాలకాః, చ, క్వ = వేశ్యలకు దిక్కు/రక్షకులు కూడా ఎక్కడ?
అమీ, తవ, భక్తాః, నిశ్శంకం, స్థిర-ధియః, తవ, ఆరాధనం, కథం, కుర్వతే = ఈ నీ భక్తులు, భయం లేకుండ, నిశ్చలమైన మనసులతో, నీ సేవ ఎట్లా చేసుకొంటారు?

22. * స్థైర్యే మారుతదీపికాః , ముకురకాః , అశ్వత్థపత్రాంచలాః ,
ఖద్యోతద్యుతయః , కరిశ్రుతిపుటాః , వ్యోమాక్షరా, ణ్యూర్మికాః
ప్రాణా నామ, మరీచికా అథ శ్రియో జ్యోత్స్నాపయఃపిండవత్;
లోకానాం కిమిదం మదాంధ్య మిహ భోః! శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

తరగల్, పిప్పలపత్రముల్, మెరుగుటద్దంబుల్, మరుద్దీపముల్,
కరికర్ణాంతము, లెండమావుల తతుల్, ఖద్యోతకీటప్రభల్,
సురవీథీలిఖితాక్షరంబు, లసువుల్ జ్యోత్స్నాపయఃపిండముల్;
సిరులం దేల మదాంధు లౌదురొ జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

ప్రాణాః, నామ, స్థైర్యే = ప్రాణాలనేవి, స్థిరత్వం విషయంలో,
ముకురకాః, అశ్వత్థ-పత్ర-అంచలాః = అద్దాలు, రావి ఆకు కొనలు,
ఖద్యోత-ద్యుతయః, కరి-శ్రుతి-పుటాః, వ్యోమ-అక్షరాణి= మిణుగురు పురుగుల వెలుగులు,ఏనుగుల చెవులు,ఆకాశంలో వ్రాసిన అక్షరాలు,
ఊర్మికాః ,మరీచికాః = అలలు, ఎండమావులు. (వీటి అంత చంచలములు).
అథ శ్రియః,జ్యోత్స్నా-పయః-పిండవత్= ఇక సంపదలు, వెన్నెల పాలముద్దల లాంటివి.
భోః =అయ్యా!

లోకానామ్, ఇహ, = లోకంలో జనులకు, ఈ విషయంలో
(బ్రదుకుల,సంపదల),
ఇదమ్ మద-ఆంధ్యమ్ కిమ్ = పొగరుతో ఈ కన్నుగాననితనం ఏమిటో!

23. విశ్వాస స్త్వయి కేవలం, న తు పరే; ష్వన్యో న మే త్వామృతే ;
నో త్రాతా,న పితా, గురుర్న,న సుహృత్,భ్రాతా న,మాతాన మే
ఉత్తా ర్యైతదనంతసంసృతివిషాదాంభోనిధిం, మాం కదా
నిత్యానందసుఖాంబుధౌ సుఖయసి ! శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

నిన్నున్ నమ్మిన రీతి నమ్మ నొరులన్; నీకన్న నా కెన్న లే,
రన్నల్ దమ్ములు, దల్లిదండ్రులు, గురుం, డాపత్సహాయుండు; నా
యన్నా! యెన్నడు నన్ను సంసృతివిషాదాంభోధి దాటించి య
చ్ఛిన్నానందసుఖాబ్ధిఁ దేల్చెదొ కదే! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

మే = నాకు,
త్వయి, కేవలమ్, విశ్వాసః, పరేషు, న,తు = నీ పట్ల మాత్రమే నమ్మకం.
ఇతరుల మీదనైతే లేదు.
త్వామ్, ఋతే, అన్యః, న = నీవు తప్ప మరెవరూ లేరు.
మే, త్రాతా, నో, పితా, న, గురుః, న, సుహృత్,న = నాకు రక్షకుడు లేడు,తండ్రి
లేడు,గురువు లేడు, మిత్రుడు లేడు,
న, భ్రాతా, న, మాతా, న = సోదరుడు లేడు, తల్లి లేదు.
ఏతత్-అనంత-సంసృతి-విషాద-అంభః-నిధిమ్, ఉత్తార్య = ఈ అంతులేని
సంసారదుఃఖం అనే సముద్రాన్ని దాటించి,

నిత్య-ఆనంద-సుఖ-అంబుధౌ, మామ్, కదా, సుఖయసి = శాశ్వతానంద మనే సముద్రంలో నన్ను ఎప్పుడు సుఖింపజేస్తావు !

24. తాంబూలం తవ, నామ, పాద సలిలం, తీర్థం, ప్రసాదం భజన్
నన్వేవం శిశురస్మి తే? న భవితుం త్వన్యస్య శక్తో ఉధునా
తస్మాన్మామవ శీఘ్రమేవ, కరుణాం సందర్శయన్ మయ్యహో!
త్యక్తుం మాం ధృతపూర్వ మర్హసి కథం ? శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

నీ పేరున్, భవదంఘ్రితీర్థము, భవన్నిష్ఠ్యూతతాంబూలమున్,
నీ పళ్ళెంబు ప్రసాదముం గొని కదా నీ బిడ్డ డైనాడ, న
న్నీపాటిం గరుణింపు, మోప నిక నే నెవ్వారికిం బిడ్డఁగాఁ ;
జేపట్టం దగుఁ, బట్టి మానఁదగదో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

తవ, తాంబూలం, నామ, పాద-సలిలం, తీర్థం, ప్రసాదం, భజన్, నను = నీ తాంబూలం,పేరు,పాదజలం,తీర్థం,ప్రసాదమూ సేవించి కదూ

తే,శిశుః, అస్మి = నేను నీ బిడ్డనైనాను!

అధునా, అన్యస్య, శిశుః, భవితుమ్, న, శక్తః = ఇప్పుడు మరొకరి బిడ్డను కాజాలను.

తస్మాత్, మయి, కరుణామ్, సందర్శయన్, శీఘ్రమ్, ఏవ, మామ్, అవ = కాబట్టి నా మీద దయ చూపుతూ తొందరగా నన్ను కాపాడు.

అహో! ధృత-పూర్వమ్, సంత్యక్తుమ్, కథం, అర్హసి = అయ్యో! మునుపు చేపట్టిన వాడిని, నన్ను వదలటం నీకు తగునా?

25. నిత్యం త్వన్నిలయాశ్రయా, ద్యది లభే భైక్ష్యమ్, వరం తన్మమ,
క్షుద్రక్ష్మాపకృమీన్ భజే నతు , నిధౌ లభ్యే ऽపి తేభ్యో మయా
భృత్యం మాం కృపయాయదీచ్ఛసి, కుటుంబార్థం కృతాన్ దుర్భ్రమాన్
ఆశాపాశవశస్య మే పరిహర, శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

నీ పంచం బడియుండగాఁ గలిగినన్ భిక్షాన్నమే చాలు, ని
క్షేపం బబ్బిన రాజకీటముల నే సేవింపగా నోప, నా
శాపాశాంబులఁ జుట్టి త్రిప్పకుము సంసారార్థమై, బంటుగాఁ
జేపట్టన్ దయగల్గెనేని మదిలో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

నిత్యమ్, త్వత్-నిలయ-ఆశ్రయాత్ = ఎప్పుడూ నీ ఇంటిని ఆశ్రయించి ఉండటంవలన,

యది, భైక్ష్యమ్, లభే, తత్, మమ, వరం = బిచ్చం దొరకినా గానీ నాకు అది మేలే.

తేభ్యః, మయా, నిధౌ, లభ్యే, అపి, క్షుద్ర-క్ష్మాప-కృమీన్, న,తు, భజే = వాళ్ళ నుండి నాకు నిధి దొరకినా సరే- నీచరాజులనే పురుగులను మాత్రం చేరను.

కృపయా, మామ్, భృత్యమ్, ఇచ్ఛసి, యది = దయతో నన్ను బంటుగా కావాలనుకొంటే,

ఆశా-పాశ-వశస్య, మే, కుటుంబ-అర్థమ్, కృతాన్, దుః-భ్రమాన్, పరిహర= ఆశ అనే బంధానికి లోబడి కుటుంబపోషణకని నేను పడ్డ త్రిప్పటలను పోగొట్టు.

26. 'హే మాతః ! పిత' రిత్యహమ్ యది వచో వ, చ్మ్యేతదాలాపనం
త్వాం ప్రత్యేవ, న మాతరం న పితరం ప్రత్యుక్త మిత్యూహ్యతామ్

ఆచార్యో, జననీ, పితాచ సకలం సాక్షాత్త్వమేవాసి మే ;

సంసారోగ్రతమిస్రతో ఽవ కృపయా , శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

అమ్మా యయ్య యటంచు నెవ్వరిని నే నన్నన్ శివా! నిన్ను నే
సుమ్మీ! నీ మదిఁ దల్లిదండ్రులనటంచున్ జూడఁగాఁబోకు, నా
కిమ్మైఁ దల్లియుఁ దండ్రియున్ గురుడు నీవే కాక, సంసారపున్
జిమ్మంజీకటి గప్పినన్ గడపునన్ , శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, చిమ్మచీకటి అనటానికి చిమ్మంజీకటి అనేది విశిష్టప్రయోగం)

టీక:

హే ,మాతః, పితః, ఇతి, వచః, అహమ్, వచ్మి, యది = ఓ తల్లీ తండ్రీ! అనే మాట నేను అంటే గనుక,

ఏతత్, ఆలాపనమ్, త్వామ్, ప్రతి, ఏవ = ఈ మాట నిన్ను ఉద్దేశించి మాత్రమే.

న, మాతరమ్, ప్రతి, ఉక్తమ్ = తల్లిని ఉద్దేశించి అన్నది గాదు,

న, పితరమ్, ప్రతి, ఉక్తమ్, ఇతి, ఊహ్యతామ్= తండ్రిని ఉద్దేశించి అన్నది గాదు, అని తెలుసుకో(*బడాలి*).

మమ, ఆచార్యః, జననీ, పితా, చ, సకలమ్, సాక్షాత్, త్వమ్, ఏవ, అసి= నాకు గురువు తల్లి తండ్రి సమస్తమూ సాక్షాత్తూ నీవే.

కృపయా, సంసార-ఉగ్ర-తమిస్రతః, అవ = దయతో సంసారమనే భయంకరమైన చీకట్లబారినుండి కాపాడు.

27. 'నాస్మాకం తనయా'ఇతి చ్యుతధియో భ్రాంత్యా రుదంత్యాతురాః

లక్ష్యం స్యా ద్ధృతరాష్ట్ర ఏవ , కిమసౌ ప్రాప్త స్సుతానాం శతాత్?

దౌర్గత్యం కిమభూత్ శుకస్య తనయై ర్హీనస్య? యో జ్ఞానవాన్

మోక్షాత్ భ్రంశతి కిం న్వపుత్ర ఇతి సః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

కొడుకుల్ బుట్టరటంచు నేడ్తు రవివేకుల్, జీవనభ్రాంతులై,
కొడుకుల్ బుట్టరె కౌరవేంద్రున కనేకుల్? వారిచే నే గతుల్
వడసెన్? బుత్రులు లేని యా శుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్?
జెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

చ్యుత-ధియః, భ్రాంత్యా = మతిచెడ్డ వాళ్ళు భ్రాంతితో,

అస్మాకమ్, తనయాః, న, ఇతి, ఆతురాః, రుదంతి= "మాకు కొడుకులు లేరు." అని అల్లాడుతూ ఏడుస్తారు.

ధృతరాష్ట్రః, ఏవ, లక్ష్యం, స్యాత్ = ధృతరాష్ట్రుడే ఉదాహరణం .

సుతానామ్, శతాత్, అసౌ, కిమ్, ప్రాప్తః = నూరుగురు కొడుకులవలన ఇతడికి ఏమి వచ్చింది ?

తనయైః, హీనస్య, శుకస్య, కిమ్, దౌర్గత్యమ్, అభూత్ = కొడుకులు లేని శుకుడికి ఏమి దుర్గతి వచ్చింది ?

యః, జ్ఞానవాన్, సః = ఎవడు జ్ఞానంగల వాడో వాడు,

అ-పుత్రః, ఇతి, మోక్షాత్, భ్రంశతి, కిమ్, ను ? = కొడుకులు లేని వాడన్న కారణంగా- మోక్షానికి గాకుండా పోతాడా ?

28. యైః కైర్వా గ్రహచార దోష నిచయై, ర్దుష్టై ర్నిమిత్తై , స్సదా
త్వన్నామైకపరోత్తమోత్తమజనాన్ కిం శక్యతే బాధితుమ్?
సంరోద్ధుమ్ శలభా అలం కి మనలమ్? లోకాస్తు కుర్వంతి న
త్వత్సేవా , మపహంతు మార్తి మఖిలాం , శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

గ్రహదోషంబులు దుర్నిమిత్తములు, నీ కల్యాణనామంబుఁ బ్ర

త్యహముం బేర్కొను నుత్తమోత్తముల బాధం బెట్టగా నోపునే?

దహనుం గప్పఁగఁజాలునే శలభసంతానంబు! నీ సేవఁ జే

సి హతక్లేశులు గారుగాక మనుజుల్ శ్రీకాళహస్తీశ్వరా !

టీక:

సదా-త్వత్-నామ-ఏక-పర-ఉత్తమ-ఉత్తమ-జనాన్ = ఎప్పుడూ నీ నామ

స్మరణలో మునిగి ఉండే మహోత్తములను,

గ్రహ-చార-దోష-నిచయైః = గ్రహచారదోషాలు,

దుష్టైః, నిమిత్తైః = చెడు శకునాలు,

యైః, కైః, వా, బాధితుమ్, శక్యతే, కిమ్ = ఏవైనా సరే, బాధించగలవా ఏం ?

(తృతీయా,శక్ల్ ధాతుకర్మణిప్రయోగాల యోగం.)

శలభాః, అనలమ్, సంరోద్ధుమ్, అలమ్, కిమ్?= మిడుతలు అగ్నిని

ఆపగలవా?

అఖిలామ్, ఆర్తిమ్, అపహంతుమ్ = ఉన్న బాధనంతా పోగొట్టుకోవటానికి

లోకాః, తు, త్వత్-సేవామ్, న కుర్వంతి= జనం మాత్రం నీ సేవను

చేయటం,లేదు.

29. ప్రాణత్రాణపరాయణో న సుతరామ్ యాచే త్వదన్యాధ్వగాన్,

త్వత్పాదార్చనమగ్నచిత్త విబుధాన్ యాస్యామి యాచే యది

త్వామాశ్రిత్య కథం కథామపి సహే వృత్తేః పరాపేక్షయా?

కామ్యం నాన్య ,మిమాం వినా తవ కృపామ్,శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

అడుగం బోనిక నన్యమార్గరతులన్ బ్రాణావనోత్సాహినై,
యడుగం బోయినఁ బోదు నీదుపదపద్మారాధకశ్రేణి యు
న్నెడకున్, నిన్ను భజింపగాఁ గనియు నాకేలా పరాపేక్ష? కో
రెడి దింకేమి, భవత్ప్రసాదమె తగున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-అన్య-అధ్వగాన్ = నీదారిగాక వేరేమార్గాన్ని అనుసరించే వాళ్ళను, ప్రాణ-త్రాణ-పరాయణః, సుతరామ్, న, యాచే = ప్రాణాలు నిలబెట్టుకొనే లౌల్యంతో, ఏమాత్రం యాచించను.

యది, యాచే = యాచిస్తే గనుక,

త్వత్-పాద-అర్చన-మగ్న-చిత్త-విబుధాన్, యాస్యామి= నీ పాదాలను పూజించటంలో మనసు లగ్నం చేసిన విజ్ఞుల దగ్గరకు పోతాను.

త్వామ్, ఆశ్రిత్య = నిన్ను ఆశ్రయించుకొని ఉండి,

పర-అపేక్షయా, వృత్తేః, కథామ్, అపి, కథమ్, సహే = ఇతరులమీది ఆశతో బతకటం అనే మాటనైనా ఎట్లా సహిస్తాను?

ఇమామ్, తవ, కృపామ్, వినా, అన్యమ్, కామ్యమ్, న = ఈ నీ దయ తప్ప వేరేదీ కోరేది లేదు.

30. కౌశేయం, తురగం, గజం, మణిగణం, పల్యంకికాం, చందనం
దాసీం, దాస, మథేతరేప్సితమపి ప్రాప్తుం , సమాప్తశ్రమాః
రాజద్వారనిరీక్షణే క్షతధియో వ్యర్థం క్షిపంతి క్షణాన్ ;
మోక్షం దాతు మిమే క్షమాః కిము నృణాం? శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

మదమాతంగము లందలంబులు హరుల్ మాణిక్యముల్ పల్లకుల్

ముదితల్ చిత్రదుకూలముల్ పరిమళంబుల్ మోక్షమీఁజాలునే?

మదిలో వీని నపేక్ష సేసి నృపధామద్వారదేశంబుఁ గా

చి దినంబుల్ వృథ పుత్తు రజ్ఞు లకటా, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

కౌశేయమ్, తురగమ్, గజమ్, మణి-గణమ్ = పట్టుబట్టను, గుర్రాన్ని, ఏనుగును, రత్నాలను,

పల్యంకికామ్, చందనమ్, దాసీమ్, దాసమ్ = పల్లకిని, గంధాన్ని, పనికత్తెను, బంటును,

అథ, ఇతర-ఈప్సితమ్, అపి, ప్రాప్తుమ్, = ఇంకా ఏదైనా కావాలనుకొన్న దానిని సంపాదించుకోవటానికి,

సమాప్త-శ్రమాః, క్షత-ధియః = కష్టాలుపడుతూ- మతిచెడ్డవాళ్ళు,

రాజ-ద్వార-నిరీక్షణే, వ్యర్థమ్, క్షణాన్, క్షిపంతి = రాజుల వాకిళ్ళ ముందు పడిగాపులు కాయటంలో నిష్ప్రయోజనంగా కాలం గడుపుతున్నారు.

ఇమే, నృణామ్, మోక్షమ్, దాతుమ్, క్షమాః, కిము = ఇవి (పై వస్తువులు) జనులకు మోక్షాన్ని ఈయగలవా?

31. స్త్రీ సౌఖ్యేషు మనాగ్విరక్తమివ మే చిత్తం, న సంపూర్ణశో;
భార్యాపుత్రధనైషణా ల్లవమివ వ్యావృత్త, ముచ్చై ర్నతు
కించి ల్లుంఛతి కామనామలతికాః , నామూల; మీష త్తవ-
ప్రీత్యై యత్త, మనిర్భరమ్; దమయ తత్ ; శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

రోసీ రోయదు, కామినీజనుల తారుణ్యోరుసౌఖ్యంబులన్,

బాసీ పాయదు పుత్రమిత్రజనసంపద్భ్రాంతి, వాంఛాలతల్

గోసీ కోయదు నా మనం, బకట నీకుం బ్రీతిగా సత్క్రియల్

జేసీ చేయదు, దీని త్రుళ్ళణచవే, శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో రోసీరోయదు, పాసీ పాయదు, కోసీ కోయదు, చేసీ చేయదు అనేవి వ్యావహారికప్రయోగాలు.)

టీక:

మే, చిత్తమ్ = నా మనసు,

స్త్రీ-సౌఖ్యేషు, మనాక్, ఇవ, విరక్తమ్, సంపూర్ణశః, న = స్త్రీసుఖాల పట్ల ఏ కొద్దిగానో విరక్తమైనట్లు ఉన్నది గాని పూర్తిగా కాలేదు.

భార్యా-పుత్ర-ధన-ఏషణాత్= ఆలు-బిడ్డలు-సొమ్ము అనే మూడిటి మీదినుండి (ఏషణత్రయం)

లవమ్, వ్యావృత్తమ్, ఇవ, ఉచ్చైః, న,తు= కొంచెం మళ్ళినట్లున్నది కాని ఏమంత ఎక్కువగా మాత్రం కాదు.

కామ-నామ-లతికాః, కించిత్, లుంఛతి, న, ఆమూలమ్ = కోరికలన్న తీగలను కొద్దికొద్దిగా కోసివేస్తున్నది గాని, అడుగంట మాత్రం కాదు.

తవ, ప్రీత్యై, ఈషత్, యత్తమ్, అ-నిర్భరమ్ = నిన్ను మెప్పించాలని కొంచెం సిద్ధమైంది గాని పూర్తిగా కాదు.

తత్, దమయ = దానిని (మనసును) అణచు.

32. యావంతం నివసామి కాలమథ?కిం ప్రాప్నోమి?రక్షామి కాన్?

సేవే త్వాం నియమేన కేన ను? కదా నిత్యః ప్రమోదో మమ?

మయ్యేవం సతి కిం భవిష్యతి ఫలం కస్యాపి కాలస్య వా?

త్వం మాం న త్వవధీర్య, రక్ష కృపయా ; శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

ఎన్నేళ్ళుండుదు నేమి గందు నిక, నే నెవ్వారి రక్షించెదన్?
నిన్నే నిష్ఠ భజించెదన్, నిరుపమోన్నిద్రప్రమోదంబు నా
కెన్నం డబ్బెడు? నెంత కాల మిక నే నిట్లున్న నేమయ్యెడిన్,
జిన్నంబుచ్చక నన్ను నేలుకొనవే, శ్రీకాళహస్తీశ్వరా!
(దీనిలో చిన్నబుచ్చక అనటానికి చిన్నంబుచ్చక అనేది విశిష్టప్రయోగం.)
టీక:
అథ, యావంతమ్, కాలమ్, నివసామి = ఇంక ఎంత కాలం ఉంటాను ?
కిమ్, ప్రాప్నోమి ? = దేనిని సాధిస్తాను ?
కాన్, రక్షామి ? = ఎవరిని ఉద్ధరిస్తాను ?
త్వామ్, కేన, నియమేన, సేవే, ను ? = నిన్ను ఏ నియమంతో సేవిస్తానో?
మమ, నిత్యః, ప్రమోదః, కదా?= నాకు శాశ్వతానందం ఎప్పుడు (లభిస్తుంది)?
మయి, ఏవం, సతి, కస్య, కాలస్య, అపి, వా, కిం, ఫలం, భవిష్యతి ? = నేనిలా ఉంటే ఎంత కాలానికి మాత్రం ఏం ఫలితం కలుగుతుంది?
మాం, న, తు, అవధీర్య, త్వం, కృపయా, రక్ష = నన్ను మాత్రం తిరస్కరించక, నీవు దయతో కాపాడు.

33. విజ్ఞాయాప్యవసానకాల, మవశైః ప్రాణాశయా వర్త్యతే
కో వైద్యో మమ రక్షకః ? ఫలతి మే కిం వా నవం భేషజమ్?
కో దేవః కృపయావతీతి మనుజైః ; కించి న్న సంచింత్యసే,
జీవశ్రాద్ధమపి స్వయం కృతవతా , శ్రీకాళహస్తీశ్వర!

మూలము:
చావం గాలము చేరువౌ టెరిగియున్ జాలింపగాలేక, త
న్నే వైద్యుండు జికిత్సఁ బ్రోవఁగలడో, యే మందు రక్షించునో!

యే వేల్పుల్ కృపఁ జూతురో యనుచు, ని న్నింతైనఁ జింతింప, డా
జీవశ్రాద్ధముఁ జేసికొన్న యతియున్, శ్రీకాళహస్తీశ్వరా!
టీక:
అవసాన-కాలమ్, జ్ఞాత్వా, అపి = చివరిసమయం అని తెలుసుకొని కూడ,
అవశైః, మనుజైః, = వివశులైన జనులు,
మమ, రక్షకః, వైద్యః, కః = నన్ను కాపాడే వైద్యుడు ఎవరు?
కిమ్, నవమ్, భేషజమ్, వా, మే, ఫలతి = ఏ కొత్త మందు నాకు ఫలితాన్ని
ఇస్తుంది?
కః, దేవః, కృపయా, అవతి = ఏ దేవుడు దయతో కాపాడతాడు ?
ఇతి, ప్రాణ-ఆశయా, వర్త్యతే = అని ప్రాణాల మీద ఆశతో ఉంటారు.
స్వయమ్, జీవ-శ్రాద్ధమ్, అపి, కృతవతా, కించిత్, న, సంచింత్యసే = సాక్షాత్తూ
జీవప్రాయశ్చిత్తం కూడ చేసుకొన్నవాడైనా సరే కొంచెమైనా నిన్ను తలచడు.

34. స్నాత్వా నిత్య మదస్సువర్ణముఖరీనద్యాం, సమీపామ్రవ-
న్యంతర్స్థోపలవేదికాముపరి యః పద్మాసనస్థ శ్చిరమ్
త్వాం ధ్యాయన్ హృది వీక్షతే, సహి సుఖీ; తన్నామ సౌఖ్యం నృణాం
సౌఖ్యం కిం కమలావిలాసనటనమ్? శ్రీకాళహస్తీశ్వర!

మూలము:
దినమున్ జిత్తములో సువర్ణముఖరీతీరప్రదేశామ్రకా
ననమధ్యోపలవేదికాగ్రమున నానందంబునన్, బంకజా
సననిష్ఠన్ నినుఁజూడఁగన్న నదివో సౌఖ్యంబు, లక్ష్మీవిలా
సిని మాయానటనల్ సుఖంబు లగునే, శ్రీకాళహస్తీశ్వరా!
(దీనిలో చూడఁగనుట అని నుడికారం.)

టీక:

నిత్యమ్ = ప్రతిదినమూ,

అదః-సువర్ణముఖరీ-నద్యామ్, స్నాత్వా = ఈ సువర్ణముఖరీ నదిలో స్నానం చేసి,

సమీప-ఆమ్ర-వనీ-అంతఃస్థ-ఉపల-వేదికామ్, ఉపరి, పద్మాసనస్థః = పక్కన ఉన్న మామిడి తోపులోని రాతి తిన్నె మీద పద్మాసనంలో కూర్చుండి,

చిరమ్, ధ్యాయన్ = ఎంతో సేపు ధ్యానిస్తూ,

యః, త్వామ్, హృది, వీక్షతే = ఎవడు నిన్ను తన హృదయంలో దర్శిస్తాడో,

స, హి, సుఖీ = వాడు గదా సుఖి అంటే.

నృణామ్, సౌఖ్యమ్, తత్, నామ = జనులకు సౌఖ్యం అంటే అది.

కమలా-విలాస-నటనమ్, సౌఖ్యమ్, కిమ్ = లక్ష్మీదేవి విలాసంగా చేసే నటన (*అశాశ్వతసంపద*) సుఖమా ?

35. భార్యాం నామ గళే ఽవసజ్య నిగళం, తస్యాం విధాయ ప్రజాః ,
సంబంధాన్ తదను ప్రబధ్య చ తదాఽఽదానప్రదానోద్భవాన్
బంధుత్వా న్మమతానురాగవివశాన్ కృత్వా జనాన్ భ్రామయన్
సర్వం శంక్వనుశంకువ ద్వ్యహితవాన్; శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

ఆలంచున్ మెడఁగట్టి, దానికి నపత్యశ్రేణిఁ గల్పించి, త
ద్బాలవ్రాతము నిచ్చి పుచ్చుకొను సంబంధంబుఁ గావించి, యా
మాలర్కంబున బాంధవం బనెడి ప్రేమన్ గొందరన్ ద్రిప్పగా,
సీలన్ సీల నమర్చినట్లొసగితో శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, మెడఁగట్టి, ఇచ్చిపుచ్చుకొను, సీలన్ సీలను , అన్నవి నుడికారాలు.

మాలరికం అనటానికి మాలర్కం అనేది విలక్షణమైన రూపం.)

టీక:

భార్యాం, నామ, నిగళమ్, గళే, అవసజ్య = భార్య అనే పేరుతో ఒక గొలుసును మెడకు తగిలించి,

తస్యామ్, ప్రజాః, విధాయ = దానియందు సంతానాన్ని కలిగించి,

తత్-అను = దాని తరువాత,

తత్-ఆదాన-ప్రదాన-ఉద్భవాస్, సంబంధాస్, ప్రబధ్య, చ= ఆ సంతానాన్ని/ సంతానానికి ఇచ్చిపుచ్చుకోవటాలవలన వచ్చే సంబంధాలను కూడ కల్పించి,

బంధుత్వాత్, జనాస్ = బంధుత్వంవలన జనులను,

మమతా-అనురాగ-వివశాస్, కృత్వా, భ్రామయస్ = మమత, అనురాగం అనే వాటికి లోబడ జేసి ఆడిస్తూ,

సర్వమ్, శంకు-అను-శంకువత్ విహితవాస్ = అంతా మేకు వెంబడి మేకు కొట్టినట్లు చేసావు గదా!

36. దేహం వా కురు నిత్యమేవ,యది త త్కార్యం నచే, న్మే పునర్-
జన్మైవ క్షపయే, ర్నచే త్తదుభయం శక్యం త్వయా, తద్వద
యద్యత్కర్తు మహం ప్రభు స్తదఖిలం కృత్వా తవారాధనే
త్వాం ద్రక్ష్యామి యుగాంతరే ऽపి నియతం , శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

తనువే నిత్యముగా నొనర్పు, మది లేదా, చచ్చి జన్మింపకుం
డ నుపాయంబు ఘటింపు, మీ గతుల రెంటన్నేర్పు లేకున్న లే
దని నాకిప్పుడె చెప్పు, చేయఁగల కార్యంబున్న సంసేవఁ జే

సి నినుస్ గాంచెదఁగాక కాలముననో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

దేహమ్, నిత్యమ్, ఏవ, కురు,వా= శరీరాన్ని శాశ్వతంగానే ఉండేటట్లైనా చేయి.

తత్, కార్యమ్, న, చేత్ = అది చేయటానికి కుదరనిదైతే గనుక,

మే, పునః-జన్మ, ఏవ, క్షపయేః = నాకు మరొక పుట్టుకనే పోగొట్టు.

తత్-ఉభయమ్, త్వయా, శక్యమ్, న, చేత్, తత్, వద = ఆ రెండూ నీకు

వలను గాకపోతే గనుక, అదే మాట చెప్పు.

తవ, ఆరాధనే, అహమ్, యత్,యత్, కర్తుమ్, ప్రభుః, తత్,అఖిలమ్, కృత్వా=

నీ సేవలో నేను ఏమేమి చేయగలనో అదంతా చేసుకొని,

యుగ-అంతరే, అపి, నియతమ్, త్వామ్, ద్రక్ష్యామి = యుగాల తర్వాతైనా సరే

తప్పక నిన్ను చేరతాను (చూస్తాను) .

37. ఆపూర్వాపరశైలభూమి మశిష ద్రాజా పురైక శ్చిరమ్ ;

దివ్యాని ప్రభుతాం చతుర్దశయుగా న్యన్యే భువో భుక్తవాన్ ;

ఆసస్ కేఽ_ప్యపరే ; శ్రుతా న కిమమీ? కేచిత్తు నీచాః కథం

మత్తా నామ "నృపా నృపా వయ" మితి ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

పదునాల్గేలె మహాయుగంబు లొక భూపాలుండు, చెల్లించెఁ న

య్యుదయాస్తాచలసంధి నొక డాయుష్మంతుడై, వీరి య

భ్యుదయం బెవ్వరు చెప్పగా వినరో! యల్పుల్ మత్తులై యేల చ

చ్చెదరో రాజులమంచు, నక్కటకటా, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పురా, ఏకః, రాజా = ఒకప్పుడు ఒక రాజు,

ఆ-పూర్వ-అపర-శైల-భూమిమ్, చిరమ్, అశిషత్= తూర్పు పడమటి కొండల మధ్యనున్న భూమినంతటినీ చాల కాలం శాసించాడు.

అన్యః = మరొకడు,

చతుర్దశ-యుగాని, దివ్యాని, భువః, ప్రభుతామ్, భుక్తవాన్= పదునాలుగు మహాయుగాల పాటు భూమికి ఆధిపత్యాన్ని అనుభవించాడు.

అపరే, కే, అపి, ఆసన్ = ఇతరులు *(అలాంటివాళ్ళు)* ఇంకా కూడా ఉన్నారు.

అమీ, కిమ్, న, శ్రుతాః = వీళ్ళను గూర్చి వినలేదా ఏం ?

కేచిత్, నీచాః, తు = కొందరు నీచులైతే ,

వయమ్, నృపాః, నృపాః ,ఇతి, కథమ్, మత్తాః, నామ = "మేం రాజులం, రాజులం." అని మదమెక్కి ఎట్లా ఉంటారో?

38. రా జేత్యేవ జనం త్యజంతి కిమహో! ధర్మః శ్రుతోత్థక్షమా,
విద్వన్మిత్రజనావనం, కులజతా, విశ్వాసితా సత్యవాక్,
సౌజన్యం కృతవేదితా చ, కరుణా; నో చేత్, నృపాలాః కథం
దుర్బీజోద్భవవ చ్చరంతి కుధియః శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

రాజన్నంతనె పోవునా కృపయు, ధర్మం, బాభిజాత్యంబు, వి
ద్యాజాతక్షమ, సత్యభాషణము, విద్వన్మిత్రసంరక్షయున్,
సౌజన్యంబు, కృతం బెరుంగుటయు, విశ్వాసంబుఁ, గాకున్న దు
ర్బీజశ్రేష్ఠులు గాఁ గతంబు గలదే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ధర్మః, శ్రుత-ఉత్థ-క్షమా = ధర్మము, విద్యలను నేర్వటంవలన వచ్చిన ఓర్పు,

విద్వత్-మిత్ర-జన-అవనమ్, కులజతా = విద్వాంసులైన మిత్రులను

కాపాడటం, సత్కులీనత్వం,

విశ్వాసితా, సత్యవాక్ = ఒకరిమీద నమ్మిక కలిగి ఉండటం, సత్యం పలుకటం,

సౌజన్యమ్, కృతవేదితా, చ, కరుణా = మంచితనం, చేసిన మేలును తెలిసి

ఉండటం, దయ,ఈ గుణాలన్నీ

రాజా, ఇతి, ఏవ, జనమ్, త్యజంతి, కిమ్ = రాజు అన్నంత మాత్రానసే

మనిషిని వదలి పోతాయో ఏమో!

న, చేత్ = కాకపోయినట్లైతే

కుధియః, నృపాలాః, దుః-బీజ-ఉద్భవవత్, కథం, చరంతి = దుర్బుద్ధులైన

రాజులు నీచపు పుట్టుక పుట్టిన వాళ్ళలాగా నడచుకొంటున్నా రెందుకు?

39. యే ధన్యా భవతా ఽ పవర్గపదవీం సంప్రాపితా, స్తై రహం

తుల్యో, వ్యాధగజాహికీటకముఖై ; స్తాల్యం కథం చే చ్ఛృణు

హింస్రో ఽహం, మదవానతీవ, కుటిలః, క్షుద్ర; స్తథా తుల్యతా;

భేదో ఽయం, న మయా త్వమీక్షిత ఇతి; శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

మును నీచే నపవర్గరాజ్యపదవీమూర్ధాభిషేకంబుఁ గాం

చిన పుణ్యాత్ములు నేను నొక్కసరివో చింతించి చూడంగ, నె

ట్లనినన్, గీటఫణీంద్రపోతమదవేదండోగ్రహింసావిచా

రినిఁ గాగా, నినుఁ గానఁగాక మదిలో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

భవతా, అపవర్గ-పదవీమ్, సంప్రాపితాః, ధన్యాః, యేః = నీవు మోక్షమార్గానికి

పంపిన ధన్యులెవరో-

తైః, వ్యాధ-గజ-అహి-కీటక-ముఖైః, అహమ్, తుల్యః = ఆ బోయ, ఏనుగు,

పాము, పురుగు- మొదలైన వాళ్ళతో నేను సమానుడను.

తౌల్యమ్, కథం, చేత్, శృణు = సమానత్వం ఎట్లా అంటే- విను .

అహమ్, హింస్రః = నేను హింసాప్రవృత్తి ఉన్నవాడను. (బోయ).

అతీవ, మదవాన్ = చాల మదించినవాడను (ఏనుగు) .

కుటిలః = వక్రమార్గం వాడను (పాము) .

క్షుద్రః = అల్పుడను (సాలె పురుగు).

తథా, తుల్యతా = ఆ విధంగా సమానత్వం. (*మరి తేడా ఏమిటి?*)

మయా, త్వమ్, న, ఈక్షితః, ఇతి, అయం, భేదః = నేను నిన్ను చూడలేదు అన్న ఈ ఒక్కటి తేడా. (వాళ్ళకు నీవు దర్శనం ఇచ్చావు,నాకు ఈయలేదు.)

40. వాసస్తే గజ చర్మ, భూషణమహిః , ప్రీత్యై తవ వ్యాధతా ;
తస్మా ద్యుజ్యత ఏవ, త ద్గజఫణివ్యాధావనం త్వత్కృతం ;
లూతామ ప్యపవర్గపాత్ర మకరోః, కస్మాత్?; కిమేషా భవ-
ల్లీలా? కో ను వినోద హేతు రిహ తే ! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

పవమానాశనభూషణప్రకరముల్ , భద్రేభచర్మంబు, నా
టవికత్వంబు ప్రియంబులై, భుజగశుండాలాటవీచారులన్
భవదుఃఖంబులఁ బాపు టొప్పుఁ, జెలదిన్ బాటించి కైవల్య మి
చ్చి వినోదించుట కేమి కారణమయా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

తే = నీకు,

వాసః, గజ-చర్మ = వస్త్రం, ఏనుగు తోలు.

భూషణమ్, అహిః = అలంకారం, పాము.

వ్యాధతా, తవ, ప్రీత్యై = బోయతనం నీకు ఇష్టం.

తస్మాత్, త్వత్-కృతమ్ = అందువల్ల- నీవు చేసిన,

తత్-గజ-ఫణి-వ్యాధ-అవనమ్, యుజ్యతే = ఆ ఏనుగు,పాము, బోయలను కాపాడటం బాగానే ఉంది.

లూతామ్, అపి, అపవర్గ-పాత్రమ్, అకరోః = మరి- సాలె పురుగునుగూడ మోక్షానికి యోగ్యంగా చేసావే!

కిమ్, ఏషా, భవత్-లీలా = ఏమిటి ఈ నీ లీల?

ఇహ, తే, వినోద-హేతుః, కః, ను = దీనిలో నీ వినోదానికి కారణం ఏమిటో!

41. మోహో న క్షయమేతి కించిదపి, సంభుజ్యాపి దివ్యాంగనాః ;
నాఽఽశా బ్రహ్మపదేన శామ్యతి ; నచ క్రోధో జగద్ధ్వంసనాత్
వాంఛా నాస్త్యధునా మమైహిక సుఖే ; త్వత్సేవయా కేవలం
కాంక్షా మ్యుత్కటపాపవార్ధితరణం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

అమరస్త్రీల రమించినన్ జెడదు మోహంబింతయున్, బ్రహ్మప
ట్టము సిద్ధించిన నాస దీరదు, నిరూఢక్రోధమున్ సర్వలో
కములన్ మ్రింగిన మాన, దిందుఁ గల సౌఖ్యం బొల్ల, నీ సేవఁ జే
సి మహాపాతకవారిరాశిఁ గడతున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

దివ్య-అంగనాః, సంభుజ్య, అపి, మోహః, కించిత్, అపి, క్షయమ్, న, ఏతి = దేవతాస్త్రీలను అనుభవించినా, మోహం కొంచెంకూడ తరగదు.

బ్రహ్మ-పదేన, ఆశా, న, శామ్యతి = బ్రహ్మ పదవితో ఆశ అణగదు.

జగత్-ధ్వంసనాత్ క్రోధః, న, శామ్యతి, చ = లోకాలన్నీ ధ్వంసం చేసినా,

క్రోధమూ ఉడుగదు.

అధునా, మమ, ఐహిక-సుఖే, వాంఛా, న, అస్తి = ఇప్పుడు నాకు ఈలోకపు సుఖంమీద కోరిక లేదు.

త్వత్-సేవయా = నీ సేవ ద్వారా,

ఉత్కట-పాప-వార్ధి-తరణమ్, కేవలమ్, కాంక్షామి =- పెల్లెక్కిన పాపాలనే సముద్రాన్ని దాటటం మాత్రమే కోరుకొంటున్నాను.

42. ప్రేతస్య స్వజనస్య రోదనమిదం నో రోదనం సత్యశస్–,
తత్తేషాం శపనం యమం ప్రతి కృతం , స్నాత్వా శ్మశానాంతికే
"నూనం త్వాం వయమప్యమీ న చిరతః ప్రాప్యామ" ఇత్యేవ; త-
న్మూఢా నైవ విదంతి గూఢచరితం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

చనువారింగని యేడ్చువారు, 'జముడా! సత్యంబుగా వత్తు మే
మనుమానం బిక లేదు నమ్ము' మని తా రావేళ నా రేవునన్
మునుగం బోవుచు బాససేయుట సుమీ, ముమ్మాటికిన్ జూడగా౯
జెనటుల్ గానరు దీని భావ మిదివో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ప్రేతస్య, స్వ-జనస్య, రోదనమ్, ఇదమ్, సత్యశః, రోదనమ్, నో = మరణించిన వాడి బంధువుల ఏడుపనేది- ఇది నిజానికి ఏడుపు కాదు.

తత్ = అది,

స్మశాన-అంతికే, స్నాత్వా = స్మశానం దగ్గర స్నానం చేసి,

న, చిరతః, అమీ, వయమ్, అపి, నూనమ్, త్వామ్, ప్రాప్స్యామః, ఇతి = "తొందరలోనేఇదుగో, మేము కూడా తప్పకుండ నీ దగ్గరకు వస్తాము." అని,

యమమ్, ప్రతి, కృతమ్, తేషామ్, శపనమ్, ఏవ = యముడిని ఉద్దేశించి చేసిన, వాళ్ళయొక్క శపథమే.

గూఢ-చరితమ్, తత్, మూఢాః, విదంతి, న, ఏవ = గూఢమైన ఆ చర్యను మూఢులు తెలుసుకోనే తెలుసుకోలేరు.

43. కిం నిర్యాంతి భవార్తయో మమ భృశం రాజక్రిమి ప్రార్థనైః ?
త్వత్పాదద్వయసేవయైవ సకలక్లేశక్షయో దేహినాం
మాతృస్తన్య మివ ప్రకృష్ట కరుణం, బాలస్య నిర్మూలయేత్
క్షుద్బాధాం కిమజాగళస్తన యుగః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

భవదుఃఖంబులు రాజకీటముల నేఁ బ్రార్థింపగాఁ బాయునే!
భవదంఘ్రిస్తుతిచేతఁగాక, విలసద్బాలక్షుధాక్లేశదు
ష్టవిధుల్ మానునె చూడ మేకమెడచంటన్, దల్లి కారుణ్యదృ
ష్టివిశేషంబున నిచ్చు చంటబలె నో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

రాజ-క్రిమి-ప్రార్థనైః, భృశమ్, మమ, భవ-ఆర్తయః, నిర్యాంతి, కిమ్ = రాజులనే కీటకాలను ఎక్కువగా వేడుకోవటం ద్వారా నా సంసారబాధలు తీరునా?

దేహినామ్ = జీవులకు,

సకల=క్లేశ-క్షయః = అన్ని బాధలూ తీరటం,

త్వత్-పాద-ద్వయ-సేవయా, ఏవ= నీ పాదాలను సేవించటం ద్వారా మాత్రమే.

ప్రకృష్ట-కరుణమ్,మాతృ-స్తన్యమ్,ఇవ = నిండు దయతో ఇచ్చే తల్లిపాలలాగా, అజా-గళ-స్తన-యుగః, బాలస్య, క్షుత్-బాధామ్, నిర్మూలయేత్ కిమ్= మేక మెడ చనుగవ, పసివాడి ఆకలిని పోగొట్టుతుందా?

44. వజ్రం పుష్పతి, పావకో హిమతి, వారాశి ర్మహీభాగతి ,
ప్రాణాప్తత్యహితో, ఒ ప్యసుక్షయకరక్ష్వేళో ఒపి దివ్యాన్నతి
తేషాం, ప్రత్యహముచ్చకై "శ్శివశివే" త్యాలాపలోలా స్తు యే ;
త్వన్నామ త్రిజగద్వశీకృతిపటు ; శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

పవి పుష్పంబగు, నగ్ని మంచగు, నకూపారంబు భూమీస్థలం
బవు, శత్రుం డతిమిత్రుడౌ, విషము దివ్యాహారమౌ నెన్నగా,
నవనీమండలిలోపలస్ శివశివేత్యాభాషణోల్లాసికిస్,
శివ నీ నామము సర్వవశ్యకరమౌ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

యే, తు, ప్రత్యహమ్, ఉచ్చకైః = ఎవరైతే దినదినం గాఢంగా ,
శివ, శివ, ఇతి, ఆలాప-లోలాః= శివా!శివా! అనే మాటలలో మునిగి ఉంటారో,
తేషామ్ = వాళ్ళకు,
వజ్రం, పుష్పతి = వజ్రం-పువ్వు ఔతుంది.
పావకః, హిమతి = అగ్ని-మంచు ఔతుంది.
వారాశిః, మహీభాగతి = సముద్రం-భూభాగం ఔతుంది.
అహితః, అపి, ప్రాణాప్తతి = శత్రువు కూడ ప్రాణమిత్రుడు ఔతాడు.
అసు-క్షయ-కర-క్ష్వేళః, అపి, దివ్యాన్నతి = ప్రాణాలను పోగొట్టే విషం కూడ దివ్యాన్నం ఔతుంది.
త్వత్-నామ, త్రి-జగత్-వశీకృతి-పటు = నీ పేరు అనేది- ముల్లోకాలను వశం చేసుకొనటంలో సమర్థమైనది.

45. నా ఽరణ్యే ఫలమూలకందనివహాః కిం సంతి? కిం నో గుహాః ?
కిం నాపశ్చ నదీషు? కిం విటపినాం నో పల్లవత్వక్ఛదాః ?
కిం త్వం నాసి సతాం హృది ప్రతికలం త్రాతుం? జనా భూపతీస్
కస్మా ద్యాం త్యుపసేవితుం తు కృపణాః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

లేవో కానలఁ గందమూలఫలముల్! లేవో గుహల్! తోయముల్
లేవో యేరులఁ! బల్లవాస్తరణముల్ లేవో! సదా యాత్మలో
లేవో నీవు విరక్తులస్ మనుపఁ! జాలింబొ౦ది భూపాలురస్
సేవల్సేయగఁ బోదురేలొకొ జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అరణ్యే, ఫల-మూల-కంద-నివహాః, కిం,న, సంతి = అడవిలో కాయలు,
వేరులు, పండ్లు, దుంపలు ఉండవా?
గుహాః, సంతి, నో, కిం, = గుహలు ఉండవా?
నదీషు, ఆపః, చ, సంతి, కిం, న = నదులలో నీళ్ళు లేవా?
విటపినామ్, పల్లవ-త్వక్-ఛదాః, సంతి, కిం, న = చెట్లకు చిగుళ్ళు, బెరళ్ళు,
ఆకులు లేవా?
ప్రతికలమ్, త్రాతుమ్, సతామ్, హృది, త్వమ్, న, అసి, కిమ్ = అనుక్షణం
కాపాడటానికి, సజ్జనుల మనసులలో నీవు లేవా?
జనాః, కృపణాః, భూ-పతీస్, ఉపసేవితుమ్, తు, కస్మాత్, యాంతి = జనులు
దీనులై రాజులను కొలవటానికని పోతారెందుకు ?

46. అజ్ఞ స్సంసరతో న వేద్మి కతి వా జన్మాన్యతీతాని మే ;
కర్మా ణ్యేషు కియంతి వేత్యపి న వా జానే ; తథాపి ప్రభో !

ఆశా జన్మ మమేద మంత్య మితి ; మా మేతావతా మోచయ,

త్వత్సేవార్జితపుణ్యసత్ఫలమివ, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

మును నేఁ బుట్టిన పుట్టులెన్ని గలవో, మోహంబుచే నందుఁ జే

సిన కర్మంబుల ప్రోవు లెన్ని గలవో, చింతించినన్ గాన, నీ

జననంబే యని యున్నవాఁడ, నిదియే చాలింపవే, నిన్నుఁ గొ

ల్చిన పుణ్యంబునకున్ గృపారతుడవై శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అజ్ఞః = నేను అజ్ఞానిని. (కనుకనే)

సంసరతః, మే, కతి, జన్మాని, అతీతాని, వా, న, వేద్మి = సంసారంలో పడి ఉన్న నాకు, ఎన్ని జన్మలు గడిచాయో, నాకు తెలియదు.

ఏషు, కర్మాణి, కియంతి, వా, ఇతి, అపి, న, జానే = ఈ జన్మలలో నా కర్మలు ఎంతటివో అని కూడ నేను ఎరుగను.

తథా, అపి, ప్రభో = అట్లైనా గానీ స్వామీ!

ఇదమ్, జన్మ, అంత్యమ్, ఇతి, మమ, ఆశా = ఈ జన్మ చివరిది అని నా ఆశ.

త్వత్-సేవా-ఆర్జిత-పుణ్య-సత్-ఫలమ్, ఇవ = నీ సేవతో సంపాదించుకొన్న పుణ్యానికి తగిన ఫలితం అన్నట్లు,

ఏతావతా, మామ్, మోచయ = నన్ను ఇంతటితో ముక్తుడిని చేయి.

47. దేహో యావదయం చరిష్యతి మమ, త్రాయస్వ తావత్, కృపా-

దృష్ట్యా మామవలోకయన్, భయగదా ద్వ్యద్వేజనేభ్యో విభో!

పశ్చా న్మామచలం తథా కురు, యథా స్థాస్యామి పాదౌ తవ

ధ్యాయన్నేవ జగద్విరక్త మనసా, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తనువెందాక ధరిత్రి నుండు, నను నందాకన్ మహారోగదీ

పనదుఃఖాదులఁ బొందకుండ ననుకంపాదృష్టి వీక్షించి, యా

వెనుకన్ నీ పదపద్మముల్ దలచుచున్ విశ్వప్రపంచంబుఁ బా

సిన చిత్తంబున నుండఁజేయగదవే శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

విభో = స్వామీ,

అయమ్, మమ, దేహః, యావత్, చరిష్యతి, తావత్ = ఈ నా దేహం ఎంత కాలం నడుస్తుందో, అంత కాలం,

మామ్, కృపా-దృష్ట్యా, అవలోకయన్ = నన్ను దయగలచూపులతో చూస్తూ, భయ-గద-ఆది-ఉద్వేజనేభ్యః, త్రాయస్వ = భయాలు- రోగాలు మొదలైన బాధలబారినుండి రక్షించు (ఇది మొదట).

పశ్చాత్ = ఆ తరువాత,

జగత్-విరక్త-మనసా, తవ, పాదౌ, ధ్యాయన్,ఏవ, యథా, స్థాస్యామి, తథా = లోకాన్ని రోసిన మనసుతో, నీ పాదాలనే ధ్యానిస్తూ ఉండేటట్లు

మామ్, అచలమ్, కురు= నన్ను నిశ్చలుడినిగా చెయ్యి.

48. స్త్రీణాం కిం శతపత్రమాస్య?మశుచి ర్యోని స్సుషుమ్నా నుకిం?
ఫాలం చంద్రకళా నుకిం? కి మధరా రోమావళిః కుణ్డలీ?
యోగః కిం సురతం? పదేక్షణకరా శ్చక్రాణి షట్ కిం? కథం
సేవంతే వనితాః వృథా, హతధియః ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

మలభూయిష్ఠమనోజధామము సుషుమ్నాద్వారమో! యారు కుం

డలియో! పాదకరాక్షియుగ్మములు షట్చక్రంబులో! మోము దాఁ

జలజంబో! నిటలంబు చంద్రకళయో! సంగంబు యోగంబొ! గా

సిలి సేవింతురు కాంతలస్ భువి జనుల్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

స్త్రీణామ్, ఆస్యం, శతపత్రం, కిమ్ = స్త్రీల ముఖం పద్మమా ఏమి?

అ-శుచిః, యోనిః, సుషుమ్నా, కిం,ను = మురికి యోని, సుషుమ్నా నాడియా?

ఫాలమ్, చంద్ర-కళా, కిం,ను = నుదురు, ఏమైన చంద్రకళా ?

అధరా, రోమ-ఆవళిః ,కుణ్డలీ, కిమ్ = అధోరోమాలు, కుండలియా?

సురతం, యోగః, కిం= మైథునం, యోగమా ఏమిటీ?

పద-ఈక్షణ-కరాః, షట్, చక్రాణి,కిమ్? = పాదాలు,కన్నులు,చేతులు- ఇవి ఏమైన షట్చక్రాలా?

హత-ధియః, వృథా, వనితాః, కథం, సేవంతే = బుద్ధిమాలినవాళ్ళు వ్యర్థంగా స్త్రీలను ఎలా/ఎందుకు సేవిస్తుంటారు?

49. వాక్పుష్పం, సురసాభిషేకసలిలం, సత్పాతతౌర్యత్రికం ,
నానాలంకృతివస్త్రకం, గుణమహాదీపం, మనోమందిరం ,
మాధుర్యైకమహోపహార, మధునా గృహ్ణీష్వ కావ్యార్చనం ,
భక్త్యావిష్టహృదా యథామతికృతం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

జలకంబుల్ రసముల్, ప్రసూనములు వాచాబంధముల్, వాద్యముల్

కలశబ్దధ్వను, లంచితాంబరమలంకారబు, దీప్తుల్ మెరుం

గులు, నైవేద్యము మాధురీమహిమగాఁ , గొల్తుస్ నినుస్ భక్తి రం

జిల, దివ్యార్చనఁ గూర్చి నేర్చిన క్రియన్, శ్రీకాళహస్తీశ్వరా!

(ఇక్కడ ఒక చిన్న వివరణం. దీనిలో, మూలంలో దివ్యార్చన అన్న పాఠమే ఉన్నది కాని, కావ్యార్చనం అని అనువదించాను. ఎందుకంటే, కవి తన కావ్యమే తాను చేసే అర్చన అని తన కావ్యాన్ని అర్చనతో రూపిస్తున్నాడు. కావ్యానికి ఉండే అంశాలన్నిటినీ అర్చనలో ఉండే అంశాలతో సరిపోల్చాడు. అప్పుడు కావ్యార్చనం అంటే సరిపోతుంది గాని, దివ్యార్చనం అనే ప్రయోగం ఏమిటి? పైగా, మానవుడైన కవి చేసే అర్చన దివ్యం (=స్వర్గసంబంధి) ఎలా ఔతుంది? 'ఆహా! దివ్యంగా ఉంది' అన్నట్లు వాడే వ్యావహారికప్రయోగానికి ఇది సందర్భం కాదు. కాబట్టి, దివ్యార్చన అనేది అపపాఠమేమో- అని శంకించుకొని, ప్రస్తుతానురూపంగా కావ్యార్చన అని తీసుకొన్నాను. ఇది సాహసం అని తోచినా, నా ఊహ తప్పైనా, ఈ మార్పు నచ్చకపోయినా, అనువాదంలో కూడ కావ్యార్చనం అనే పదానికి మారు, దివ్యార్చనం అని చదువుకో వచ్చు. మనోమందిరం అనే మాట అమూలకం.)

టీక :

భక్తి-ఆవిష్ట-హృదా = భక్తి చొచ్చిన మనసుతో,

వాక్-పుష్పైః = మాటలే పువ్వులుగా (కలది),

సు-రస-అభిషేక-సలిలమ్= మంచి రసాలే అభిషేకపు నీటిగా,

సత్-పాఠ-తౌర్యత్రికమ్ = బాగా చదువటమే మూడురకాల వాద్యాలుగా,

నానా-అలంకృతి-వస్త్రకమ్ = రకరకాల అలంకారాలే వస్త్రాలుగా,

గుణ-మహా-దీపమ్ = *(కావ్య)* గుణాలే పెద్ద పెద్ద జ్యోతులుగా,

మనః-మందిరమ్ = మనస్సే పూజామందిరంగా,

మాధుర్య-ఏక-మహా-ఉపహారమ్ = మాధుర్యమే మహానైవేద్యంగా,

యథా-మతి, కృతమ్, కావ్య-అర్చనమ్, అధునా, గృహ్ణీష్వ = బుద్ధికి

తోచినంతగా చేసిన కావ్యమనే పూజను ఇప్పుడు అందుకో.

50. వ్యంగ్యేన, ధ్వనినా, ఽర్థశబ్ద వివిధాలంకారసంశోభితై-
ర్భాషాశేషపదై, రలభ్య మపటూ రూపం కథం నౌమి తే ?
సత్యం వర్ణయితుం కవిత్వమపి కిం శక్నోతి ! దంభై రలం,
ధిగ్ధి ఙ్మాదృశనిస్త్రపాన్ కవిపదాన్, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఏ లీల న్నుతియింపవచ్చు నుపమోత్ప్రేక్షాధ్వనివ్యంగ్యశ
బ్దాలంకారవిశేషభాషల కలభ్యంబైన నీ రూపమున్!
జాలున్ జాలుఁ, గవిత్వముల్ నిలచునే సత్యంబు వర్ణించుచో!
ఛీ! లజ్జింపరుగాక మాదృశకవుల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

వ్యంగ్యేన, ధ్వనినా = వ్యంగ్యానికి,ధ్వనికి,

అర్థ-శబ్ద-వివిధ-అలంకార-సంశోభితైః = రకరకాలైన శబ్దాలంకారాలు-అర్థాలంకారాలతో విలసిల్లే,

భాషా-అశేష-పదైః = భాషలో ఉన్న అన్ని మాటలకు(కూడ),

అ-లభ్యమ్, తే, రూపమ్ = అందరానిదైన నీ రూపాన్ని,

అపటుః, కథమ్, నౌమి = చేతగానివాడిని, నేను ఎట్లా స్తుతించేది ?

దంభైః, అలమ్ = వట్టిమాటలు వద్దు.

సత్యమ్, వర్ణయితుమ్, కవిత్వమ్, అపి, శక్నోతి, కిమ్ = సత్యాన్ని వర్ణించటానికి, కవిత్వానికి కూడ చేతనౌతుందా?

కవి-పదాన్, మాదృశ-నిః-త్రపాన్, ధిక్ ధిక్ = కవులనే పేరుతో ఉన్న మాబోటి సిగ్గులేని వాళ్ళకు - ఛీ! ఛీ! (సిగ్గు ! సిగ్గు !)

51. 'భుంక్ష్వాన్నం పయసా సుతే'తి వచసా బాలే ముహు ర్లాలితే ,
'మోచాం దేహి నచే న్న మేస్త్వి'తి స చేత్ శాఠ్యం కరోత్యర్భకః;
కిం నో ఖాదయత స్తదైవ పితరా వాదాయ వాత్సల్యతః
తద్వ న్మే త్వయి కుర్వితో ౾ధికరతిం, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

'పాలుం బువ్వయుఁ బెట్టెదన్ గుడువరా పాపన్న! రా యన్న! లే
లేలెమ్మ' న్న, 'నరంటిపండ్లు గొని తే, లేకున్న నేనొల్ల' నం
టే లాలింపరె తల్లిదండ్రు లపు డట్లే తెచ్చి వాత్సల్యల
క్ష్మీలీలావచనంబులన్ గుడుపరా, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

సుత, పయసా, అన్నం, భుంక్ష్వ, ఇతి, వచసా = "అబ్బాయీ! పాల అన్నం తిను." అనే మాటతో,

ముహుః, బాలే, లాలితే, = చాల సార్లు బాలుడిని ముద్దు చేయగా,

మోచామ్, దేహి, న, చేత్, మే, న, అస్తు,ఇతి = "అరటిపండు ఇవ్వు. లేకపోతే నాకు వద్దు. " అని,

సః, అర్భకః, శాఠ్యమ్, కరోతి, చేత్ = ఆ కుర్రవాడు మొండితనం చేస్తే గనుక,

పితరౌ, తదా, ఏవ, ఆదాయ, వాత్సల్యతః, కిం,నో, ఖాదయతః = తల్లిదండ్రులు అప్పుడే తెచ్చి ప్రేమగా తినిపించరా?

తద్వత్ = ఆవిధంగా,

మే, త్వయి, ఇతః-అధిక-రతిమ్, కురు= నాకు నీ మీద ఇప్పుడున్నదానికంటె ఇంకా ఎక్కువ ధ్యానం కలిగించు.

52. దుఃస్వప్నగ్రహయోగదుఃశకునరుగ్దృగ్దోషసాముద్రిక

క్ష్వేళవ్యాళపిశాచనామవివిధక్లేశా నశక్తాత్మనామ్

ప్రాణేషు క్షణికేషు దుస్త్యజరతిం త్వన్మాయయా బిభ్రతామ్

లోకానాం కియతో వ్యధాః హి మహతః శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

కలలంచున్ శకునంబులంచు గ్రహయోగంబంచు సాముద్రికం

బులటంచున్ దెవులంచు దృష్టి యనుచున్ భూతంబులంచున్ విషా

దులటంచున్ నిమిషార్థజీవనములందున్ బ్రీతిఁ బుట్టించి యీ

సిలుగుల్ ప్రాణుల కెన్ని సేసితివయా శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-మాయయా = నీ మాయవలన,

క్షణికేషు, ప్రాణేషు, దుస్త్యజ-రతిమ్, బిభ్రతామ్, అశక్తానామ్, లోకానామ్ = క్షణికాలైన ప్రాణాలపట్ల వదలరాని ప్రేమను పూని ఉన్న అశక్తులైన లోకులకు,

దుఃస్వప్న-గ్రహయోగ-దుఃశకున-రుగ్-దృగ్దోష-సాముద్రిక-క్ష్వేళ-వ్యాళ-పిశాచ-నామ-వివిధ-క్లేశాన్ = పీడకలలు, గ్రహాలకూటమి, చెడు శకునాలు, రోగాలు, దృష్టిదోషాలు, సాముద్రికదోషాలు, విషాలు, పాములు, భూతాలు అనే పేర్లతో ఉన్న రకరకాల కష్టాలను ,

మహతః, కియతః, వ్యధాః, హి = గొప్ప గొప్ప వాటిని ఎన్నిటిని పెట్టావో గదా!

53. శీర్షే ఉర్వాకుసుమం, విభూతిరలికే, రుద్రాక్షమాలాగళే ,

భ్రూమధ్యే లఘు గంధ లక్ష్మ , భవతో నైవేద్యకం భుక్తయే ,

యస్య స్యు , స్స చరిష్యతి ధ్రువపదో రౌప్యాచలే త్వత్సఖః ;

నిస్తుల్య స్త్వదనుగ్రహస్య మహిమా, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తలమీదం గుసుమప్రసాద, మలికస్థానంబు పై భూతియుస్,

గళసీమంబున దం

డ, నాసిక తుదస్ గంధప్రసారంబు, లో

పల నైవేద్యముఁ జేర్చు నే మనుజు డా భక్తుండు నీకెప్పుడుస్

జెలికాడై విహరించు రౌప్యగిరిపై శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

శీర్షే, అర్చా-కుసుమమ్ = తలమీద నీపూజ చేసినపూవు,

అలికే, విభూతిః = నొసట విభూతి,

గళే, రుద్రాక్ష-మాలా = మెడలో రుద్రాక్ష పూసల దండ,

భ్రూ-మధ్యే, లఘు, గంధ-లక్ష్మ = కనుబొమల మధ్య చిన్న గంధపు చుక్క,

భుక్తయే, భవతః, నైవేద్యకమ్ = తినటానికి నీ నైవేద్యం,

యస్య, స్యుః, సః = ఎవడికి ఉంటాయో వాడు,

త్వత్-సఖః , ధ్రువ-పదః, రౌప్య-అచలే, చరిష్యతి = నీ సఖుడై శాశ్వతమైన స్థానంతో కైలాసంలో విహరిస్తాడు.

త్వత్-అనుగ్రహస్య, మహిమా నిః-తుల్యః = నీ దయకు ఉన్న మహిమ సాటిలేనిది.

54. మిత్రజ్ఞాతికళత్రపుత్ర నివహాః నేష్టార్థదానేశ్వరాః ;

మౌఢ్యా త్తాస్ భజతోఽనిశం న దయసే, పశ్యస్ వినోదీ సుఖీ

అత్రాత్వా తవ సేవకాస్, కి మధునాఽభ్యాగారికో వర్తసే?

కేభ్యో నామ శ్రియ శ్చినోషి ? వద మే! శ్రీకాళ హస్తీశ్వర !

మూలము :

ఆలుస్ బిడ్డలు మిత్రులుస్ హితులు నిష్టార్థంబు లీ నేర్తురే!
వేళస్ వారి భజింప జాలిపడ కావిర్భూతమోదంబునస్
గాలంబెల్ల సుఖంబు నీకు, నిక భక్తశ్రేణి రక్షింపకే
శ్రీలెవ్వారికిఁ గూడఁబెట్టెదవయా శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

మిత్ర-జ్ఞాతి-కళత్ర-పుత్ర-నివహాః = మిత్రులు, దాయాదులు,భార్యలు-వీళ్ళంతా, ఇష్ట-అర్థ-దాన-ఈశ్వరాః, న = కోరిన కోరికలను ఈయటానికి సమర్థులు గారు.
మౌఢ్యాత్, అనిశం, తాన్, భజతః, న, దయసే = మూఢత్వం వల్ల ఎల్లకాలం వాళ్ళను సేవించే వాళ్ళను చూసి దయదలచవు.
పశ్యన్,వినోదీ, సుఖీ = చూస్తూ వినోదిస్తూ సుఖంగా ఉన్నావు.
తవ, సేవకాన్, అ-త్రాత్వా, అధునా, అభ్యాగారికః, వర్తసే, కిమ్ = నీ భక్తులను రక్షించక- ఇప్పుడు గృహస్థుడిగా (ఆర్జనపరుడిగా) ఉన్నావా ఏం ?
కేభ్యః, నామ, శ్రియః, చినోషి, వద, మే = ఎవరికోసమని సంపదలు కూడ బెట్టుతావు? నాకు చెప్పు.

55. భూపాః సంతు మహోత్తమాశ్చ సులభా మూర్ఖాశ్చతద్దుష్క్రియా
క్షుబ్ధాత్మాఽపి,న తే త్యజామి చరణౌ; య త్వ ల్లభే త న్మమ
సాక్షాత్ బ్రహ్మపదావలంబనసుఖం, క్షీరాబ్ధివాస్తవ్యతా ,
త్వద్రౌప్యాచలవాసవైభవ మపి ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

సులభుల్ మూర్ఖులు నుత్తమోత్తములు రాజుల్ గల్గి యేవేళ న
న్నలతంబెట్టిన , నీ పదాబ్జములఁ బాయంజాల, నే మిచ్చినస్
గలధౌతాచల మేలు, టంబునిధిలోఁ గాపుండు, టబ్జంబు పైఁ

జెలువొప్పన్ సుఖియింపఁగాంచుట సుమీ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

భూపాః, మహా-ఉత్తమాః, చ, సులభాః, మూర్ఖాః, చ, సంతు = రాజులు ఎంతో ఉత్తములైనా అందుబాటులో ఉండేవాళ్ళైనా మూర్ఖులైనా కానీ.

తత్-దుః-క్రియా-క్షుబ్ధ-ఆత్మా, అపి = వాళ్ళ పాడుపనులవలం నా మనసు కలత పడినప్పటికీ,

తే, చరణౌ, న, త్యజామి = నీ పాదాలను వదలను.

త్వత్, యత్, లభే, తత్, మమ, సాక్షాత్ = నీ నుండి ఏది దొరుకుతుందో అది నాకు సాక్షాత్తూ,

బ్రహ్మ-పద-అవలంబన-సుఖమ్ = బ్రహ్మపదవి పొందటం వల్ల వచ్చినసుఖం,

క్షీర-అబ్ధి-వాస్తవ్యతా = పాల సముద్రంలో నివసించటం,

త్వత్-రౌప్య-అచల-వాస-వైభవమ్, అపి = నీ వెడికొండ మీద నివసించటమనే వైభవం కూడ.

56. గోవ్యాఘ్రాజినకర్పరాహిభసిత ఙ్మాద్రాస్థిమాలా ఇతి-
త్వత్స్వం; తస్య చ దాయభాగభయతో,దాయాదహీనో౽భవః
తస్యోప ర్యభజ చ్చ, సాధు ! శశభృద్రేఖాదికం త్వాం, త్వయి
ప్రాప్తే, జాతు న భాజ్యతా ఉ౽త్మన ఇతి; శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

కలధౌతాద్రియు, నస్థిమాలికయు, గోగంధర్వమున్, బున్కయున్,
బులితోలున్, భసితంబుఁ, బాపతొడవుల్ బోకుండఁ దోబుట్లకై,
తొలి నేవారలతోడఁ బుట్టవు, కళాదుల్లల్గె మేలయ్యె నా
సిలుగుల్ దూరము సేసికొం టెరిగియే శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

గో-వ్యాఘ్ర-అజిన-కర్పర-అహి-భసిత-క్ష్మాధ్ర-అస్థి-మాలాః = ఎద్దు, పులితోలు, కపాలం, పాములు, బూడిద కొండ, ఎముకల దండలు-

ఇతి, త్వత్-స్వం = అనేవి నీ ఆస్తి!

తస్, చ = (*ఆమాత్రానికే*)దానికి కూడా,

దాయభాగ-భయతః = దాయాదులకు భాగం ఇవ్వాలనే భయంతో,

దాయాద-హీనః, అభవః = దాయాదులు లేనివాడిగా ఐనావు.

తస్య, ఉపరి = దానికి తోడు (ఆ ఉన్న ఆస్తి కాక),

శశభృత్-రేఖా-ఆదికమ్, త్వామ్, అభజత్, చ = చంద్రరేఖ మొదలైనది కూడ నిన్ను చేరింది.

సాధు = బలే!

త్వయి, ప్రాప్తే, ఆత్మనః, భాజ్యతా, జాతు, న, ఇతి = నిన్ను చేరుకొంటే తనకు (*చంద్రరేఖాదికానికి*) ఎప్పటికీ (*మరొకళ్ళతో*) పంపకం ఉండదు అని. (*నిన్ను చేరినవి.*)

57. శ్రుత్యభ్యాసపరాశ్చ శాస్త్రపటవ, స్తత్వార్థసంశోధకాః ,

"సత్యం బ్రహ్మ, శరీర మస్థిర మితి జ్ఞాతం పరం తత్త్వి " తి

శక్తా వక్తు మమీ, సభాసు వచసాం గంభీరగుంభై ర్వృథా ;

నో జానంతి మనోజయస్థిరసుఖం ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

శ్రుతు లభ్యాసము చేసి, శాస్త్రగరిమల్ శోధించి, తత్త్వంబులన్
మతి నూహించి , శరీర మస్థిరము బ్రహ్మం బెన్న సత్యంబు. గాం
చితి మంచున్ సభలన్ వృథావచనముల్ చెప్పంగనే కాని, ని

ర్జితచిత్తస్థిరసౌఖ్యముల్ దెలియరో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

శ్రుతి-అభ్యాస-పరాః చ = వేదాలను అభ్యసించే వాళ్ళు,

శాస్త్ర-పటవః = శాస్త్రాలలో పండితులు,

తత్వ-అర్థ-సంశోధకాః = తత్వాల అర్థాలను శోధించే వాళ్ళు,

సభాసు, వచసామ్, గంభీర-గుంభైః = సభలలో మాటలను గంభీరంగా

గుప్పిస్తూ, (మాటలయొక్క గంభీరమైన దట్టింపులతో)

బ్రహ్మ, సత్యమ్, శరీరమ్, అ-స్థిరమ్, ఇతి, జ్ఞాతం= “బ్రహ్మ శాశ్వతం- దేహం

అశాశ్వతం అని, తెలిసింది.....”

తత్, తు, పరమ్, ఇతి, వక్తుమ్, శక్తాః, అమీ="ఇది మాత్రం పరమమైన జ్ఞానం”

అని చెప్ప గలిగిన వీళ్ళు,

మనః-జయ-స్థిర-సుఖమ్, నో, జానంతి = మనస్సును గెలవటం వల్ల వచ్చే

శాశ్వతమైన సుఖాన్ని తెలియరు.

58. త్వద్భక్తే ష్వపవర్గగేషు, సులభాః అన్నార్జనార్తాః పరం
వర్తంతే కథ? “మాయు రన్న మి”తి వేదోక్తి ర్నత్తైః కిం శ్రుతా?
యద్వా, కర్ణగతాపి, సంసృతితమోదుష్టాత్మభి ర్విస్మృతా?
కోన్వన్నోదకదైన్యవాన్ తవ జనః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

గతినీ వంచు భజించువార లపవర్గం బొందగా, నేల సం
తతముస్ గూటికినై చరింప? వినలేదా ‘యాయురన్నం ప్రయ
చ్ఛతి’ యంచుస్ మొరవెట్టగా శ్రుతులు? సంసారాంధకారాభిదూ
షితదుర్మార్గులుగానఁ గానఁబడవో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-భక్తేషు, అపవర్గేషు = నీ భక్తులు మోక్షం పొందుతుండగా,

సులభాః, పరమ్, అన్న-ఆర్జన-ఆర్తాః, కథం, వర్తంతే = లఘుబుద్ధులు కేవలం తిండి సంపాదనకై అల్లాడుతూ ఎట్లా ఉంటున్నారు ?

ఆయుః, అన్నమ్, ఇతి వేద-ఉక్తిః తైః శ్రుతా నకిం = "ఆయు రన్నం (ప్రయచ్ఛతి)" అనే వేదవాక్కును వారు వినలేదా ?

యద్వా, కర్ణ-గతా, అపి = లేదా- విన్నదైనప్పటికీ,

సంసృతి-తమః-దుష్ట-ఆత్మభిః, విస్మృతా? = సంసారపు అజ్ఞానంవలన మనసులు చెడిపోయి మరచిపోయారా?

తవ, జనః, అన్న-ఉదక-దైన్యవాన్, కః, ను = నీ వాడు- అన్నోదకాలకు దరిద్రుడైనవా డెవడని?

59. గోవాహే శుకవాహనస్య సమరోత్సాహం విలోక్య త్వయి ,
క్రుద్ధ స్త్వం చ సమాపతో మనసిజం హంతుం ; ప్రవృత్తో రణః
త్రస్తో ఽహం సమితేవ గోగవయయో రేణః , స్థితం మాం శుచా
దీనం సార్తరవం , దయామతి రవ ! శ్రీకాళహస్తీశ్వర!

మూలము:

రతిరా జుద్ధతి మీర నొక్కపరి గోరాజాశ్వు నిన్నొత్తఁబో,
నతడా దర్పకు వేగ నొత్త, గవయం బాబోతునుస్ దాకి యు
గ్రతఁ బోరాడగ నున్న యన్నడిమి లేగల్వోలె శోకానల
స్థితి పాలై మొరపెట్టు నస్ మనుపవే శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

గో-వాహే, త్వయి = ఎద్దు వాహనంగా ఉన్న నీ మీద,

శుక-వాహనస్య, సమర-ఉత్సాహమ్, విలోక్య = - చిలుక వాహనంగా ఉన్న మన్మథుడి యుద్ధోత్సాహాన్ని చూచి,

క్రుద్ధః, త్వమ్, చ, మనసిజమ్, హంతుమ్, సమాపతః= మండిపడి, నీవు కూడ మన్మథుడ్ని చంపటానికి దూకావు.

రణః, ప్రవృత్తః = యుద్ధం జరిగింది.

గో-గవయయోః, సమితా, ఏణః, ఇవ, అహమ్, త్రస్తః = ఎద్దు కారెద్దుల పోట్లాటకు జింక భయపడ్డట్లు (మీ యుద్ధానికి) నేను భయపడ్డాను.

స-ఆర్త-రవమ్, శుచా, దీనం, స్థితమ్, మామ్ = ఆర్తనాదాలు చేస్తూ దుఃఖంతో దీనంగా ఉన్న నన్ను

దయా-మతిః, అవ = దయతో ఉన్న మనసు గలవాడవై కాపాడు.

60. సర్వం సంశయితం శరీరఘటనం , సర్వం విషాదాన్వితం;
సర్వం దుఃఖసమన్వితం తను రిదం, సర్వం భయైకాశ్రితం
సర్వం దేహవిశోషణాంత, మఖిలం దుర్వ్యాపృతం దేహినా
మంత స్త్వా మనుచింత్య యాంతి న జనాః, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

అంతా సంశయమే శరీరఘటనం, బంతా విచారంబె, లో
నంతా దుఃఖపరంపరార్జితమె, మే నంతా భయభ్రాంతమే,
యంతానంతశరీరశోషణమె, దుర్వ్యాపారమే దేహికిన్
జింతన్ నిన్నుఁ దలంచి పొందరు నరుల్, శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, అంతా అనేది గ్రామ్యం. అంతా+అనంత=అంతానంత అనే సంధి చింత్యం.)

శరీర-ఘటనమ్, సర్వమ్, సంశయితమ్ = శరీరపు కూర్పు అంతా

సందేహాస్పదం *(అస్థిరం).*

సర్వమ్, విషాద-అన్వితమ్ = అంతా బాధామయం.

ఇదమ్, తనుః, సర్వమ్, దుఃఖ-సమన్వితమ్, సర్వమ్, భయ-ఏక-ఆశ్రయమ్= ఈ శరీరమంతా దుఃఖాలతో నిండింది. కేవలం భయాలకు నెలవు.

దేహినామ్, సర్వమ్, దేహ-విశోషణ-అంతమ్ = జీవులకు అంతా, చివరకు శరీరాన్ని ఎండగట్టుకోవటం.

అఖిలమ్, దుర్వ్యాపృతమ్ = అంతా చెడుపనులు.

జనాః, త్వామ్, అంతః, అనుచింత్య, యాంతి, న = జనులు నిన్ను మనసులో స్మరించి చేరుకోవటం లేదు.

61. తుష్టో ఽహం బహుకామినీజనసుఖై,శ్చిత్తభ్రమాఽఽధాయిభి-
స్తృప్తోఽహం బహురాజగేహచరణై ర్విత్తస్పృహాఽఽధాయిభిః
తేభ్యో ఽహం విరతో భవామి, దయయా సందర్శయాచంచల-
బ్రహ్మానందపదప్రయాణపదవీం, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

సంతోషించితిఁ జాలుఁజాలు రతిరాజద్వారసౌఖ్యంబులస్,
శాంతిస్ బొందితిఁ జాలుఁజాలు బహురాజద్వారసౌఖ్యంబులస్,
శాంతిస్ బొందెదఁ జూపు బ్రహ్మపదరాజద్వారసౌఖ్యంబు, ని
శ్చింతస్ శాంతుడ నౌదు నీ కరుణచే, శ్రీకాళహస్తీశ్వరా !

(మూలములో రెండవ పాదము మొదట, శాంతిస్ అని కాక, శ్రాంతిస్ అని ఉండాలేమో! అప్పుడు అనువాదం, శ్రాంతో ఽహమ్' అని అనవచ్చు.)

టీక:

చిత్త-భ్రమ-ఆధాయిభిః, బహు-కామినీ-జన-సుఖైః, అహమ్,తుష్టః= మనసుకు

భ్రమ పుట్టించే అనేకస్త్రీసుఖాలతో నేను తృప్తుడనైనాను.

విత్త-స్పృహా-ఆధాయిభిః, బహు-రాజ-గేహ-చరణైః, అహమ్,తృప్తః = ధనంమీద ఆశ పుట్టించే అనేకరాజభవనసంచారాలతో నేను తృప్తుడనైనాను.

అహమ్, తేభ్యః, విరతః, భవామి = నేను వాటినుండి విరమిస్తాను.

దయయా, అ-చంచల-బ్రహ్మ-ఆనంద-పద-ప్రయాణ-పదవీమ్ ,సందర్శయ= దయతో, శాశ్వతమైన బ్రహ్మానందస్థానానికి పోయే దారిని చూపించు.

62. అన్యస్తోత్రపరాఙ్ముఖా ఇవ జనాః కేచిత్తు దంభవ్రతాః ,
పాత్రాణీతి సమాశ్రయంతి నృపతీన్ నీచాన్,స్వయం యాచకాః
భర్తుం కేవల మాత్మదారతనయాన్; కింన్వేష ధర్మ స్సతామ్?
శ్లాఘ్యం తచ్చరితం కదాచన న మే, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

స్తోత్రం బన్యులఁ జేయనొల్లని వ్రతస్థుల్వోలె వేసంబుతోఁ
బుత్రీపుత్రకళత్రరక్షణకళాబుద్ధిన్ నృపాలాధమున్
బాత్రంబంచు భజింపఁబోదు రిదియున్ భావ్యంబె? యవ్వారి చా
రిత్రం బెన్నడు మెచ్చనెంచ మదిలో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

కే, చిత్, జనాః, తు, అన్య-స్తోత్ర-పరాఙ్ముఖాః, ఇవ, దంభ-వ్రతాః = కొందరైతే, ఇతరులను పొగడటానికి విముఖులైనట్లు దొంగ నియమాలు నటిస్తూ,

స్వయమ్, యాచకాః, పాత్రాణి, ఇతి, నీచాన్, నృపతీన్ = తాము యాచకులై, యోగ్యులంటూ నీచులైన రాజులను,

ఆత్మ-దార-తనయాన్, భర్తుమ్, కేవలమ్, సమాశ్రయంతి = కేవలం తమను, తమ ఆలుబిడ్డలను పోషించుకోవటానికి ఆశ్రయిస్తారు.

సతామ్, ఏషః, ధర్మః, కిం,ను = సజ్జనులైనవాళ్ళకు ఇది ధర్మమేనా?
తత్-చరితమ్, మే, కదాచన, న, శ్లాఘ్యమ్ = వాళ్ళ ప్రవర్తన నాకు
ఎప్పటికీ నచ్చదు.

63. నాదో, బిందు, రథో కళా, హృది సదా ధ్యాతాః స్సుఖాటవ్యట-
ద్ధృజ్జంతు గ్రహణోద్యతస్య, త ఇమే; ఘంటా చ దీప శ్చ ధీః
బద్ధ్వా చిత్త మచంచలా స్తవ పదం ధ్యాయంతి యే మానవాః,
తే ఛిందంతి భవోగ్రబంధ లతికాః ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

అకలంకస్థితి నిల్పి నాదమను ఘంటారావమున్ బిందుదీ
పకళాశ్రేణివివేకసాధనము లొప్పంబూని, యానందతా
రకదుర్గాటవిలో మనోమృగము గర్వస్ఫూర్తి వారించు వా
రికిగా వీడు భవోగ్రబంధలతికల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

సదా, హృది, ధ్యాతాః, నాదః, బిందుః, అథో, కళా, తే, ఇమే = ఎప్పుడూ మనసులో ధానించుకొన్న నాదం,బిందువు,కళ - అనే ఆ ఈ మూడు, సుఖ-అటవీ-అటత్-హృత్-జంతు-గ్రహణ-ఉద్యతస్య = సుఖాలనే అడవులలో తిరుగుతున్న మనస్సనే జంతువును పట్టుకోవటానికి ప్రయత్నించినవాడికి, ఘంటా, చ, దీపః, చ, ధీః = గంట (వేటగాళ్ళు వేటలో మోగించేది), కాగడా, తెలివి, ఔతాయి.

యే మానవాః చిత్తం బద్ధ్వా అ-చంచలాః తవ పదమ్ ధ్యాయంతి = ఏ మనుజు లైతే మనస్సును కట్టివేసి-చలనం లేకుండ నీ పాదాన్ని ధ్యానిస్తారో,
తే, భవ-ఉగ్ర-బంధ-లతికాః, ఛిందంతి = వాళ్ళు, భీకరమైన భవబంధాలు అనే

కట్టుతీగలను కోసివేస్తారు.

64. యాచే త్వాం పర మేక, "మస్తు, న హి మే రక్తిః కవిత్వే వ్రజే "
త్యుక్తిశ్చే త్తవ; శృణ్విదంతు; కవితా జిహ్వాస్వభావో మమ ;
మత్ప్రీత్యర్థ మియం సదా ప్రసరతి త్వత్ప్రార్థనే ; శక్యతే కిం
త్వాం ద్రష్టుం వచసా ఉర్థనైః కతిపయైః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఒక యర్థంబును నిన్ను నేనడుగగా నూహింతు, 'నట్లైనఁ బొ
మ్ము కవిత్వంబులు నాకుఁ బెందనివి యేమో' యంటివా! నాదు జి
హ్వాకు నైసర్గికకృత్య మింతియ సుమీ, ప్రార్థించుటే కాదు, కో
రికలస్ నిన్నుఁ గనంగ నాకు వశమా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వామ్, పరమ్, ఏకమ్, యాచే = నిన్ను ఒక్కటి మాత్రమే అడుగుతాను.

అస్తు. మే, కవిత్వే, న, హి, రక్తిః. వ్రజ. ఇతి, తవ, ఉక్తిః, చేత్ = "సరే. నాకు కవిత్వంమీద ఇష్టం లేదు పో." అనేది నీ మాట ఐతే గనుక ,

ఇదమ్, తు, శృణు = ఇది మాత్రం విను.

కవితా, మమ, జిహ్వా-స్వ-భావః = కవిత్వం అన్నది నా నాలుకకు ఉన్న సహజలక్షణం.

ఇయమ్,మత్-ప్రీతి-అర్థమ్, సదా, త్వత్-ప్రార్థనే, ప్రసరతి = ఈ కవిత్వం నా తృప్తికోసం ఎప్పుడూ నీ ప్రార్థనలో నడుస్తుంటుంది.

వచసా, కతిపయైః, అర్థనైః, త్వామ్, ద్రష్టుమ్, శక్యతే, కిమ్= నోటిమాటగా కొన్ని కోరికలతోనే, నిన్ను చూడటం సాధ్యమౌతుందా ?

65. గత్వా పుష్పిత కింశుకాన్ శుకగణః ప్రీత్యా ఫలాపేక్షయా ,
నైష్ఫల్యా దపరం యియాసతి తరుం ఖిన్నో వృథాయాసతః
విద్వాంసో ఽపి కళాసు కర్మసు, రతా, స్తేషాం తు శాస్త్రశ్రమ-
భ్రాంతానాం నిహతా పరార్థ పదవీ ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

శుకముల్ కింశుకపుష్పముల్ గని ఫలస్తోమం బటంచున్ సము
త్సుకతన్ జేరగఁబోవ నచ్చట మహాదుఃఖంబు సిద్ధించుఁ గ
ర్మకళాభాషలకెల్లఁ బ్రాపులగు శాస్త్రంబుల్ విలోకించువా
రికి నిత్యత్వమనీష దూరముగదా శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

శుక-గణః ఫల-అపేక్షయా, ప్రీత్యా = చిలుకల గుంపు, 'పండ్లు దొరుకతాయి' అనే ఆశతో, సంతోషపడుతూ,

పుష్పిత-కింశుకాన్, గత్వా = పూచి ఉన్న మోదుగు చెట్లను చేరి,

నైష్ఫల్యాత్, వృథా-ఆయాసతః, ఖిన్నః = (*పండ్లు దొరకకపోవటంతో*) వైఫల్యం వలన, వృథా శ్రమతో బాధపడి,

అపరమ్, తరుమ్, యియాసతి = వేరే చెట్టును చేరాలనుకొంటుంది.

విద్వాంసః, అపి, కళాసు, కర్మసు, రతాః = పండితులు కూడ, విద్యలలో కర్మకాండలలో మునిగి ఉంటారు.

శాస్త్ర-శ్రమ-భ్రాంతానామ్, తేషామ్, తు = శాస్త్రాలలో కృషిచేస్తూ తిప్పలుపడే ఆ పండితులకు మాత్రం

పర-అర్థ-పదవీ, నిహతా = మోక్షమార్గం దెబ్బతిన్నదే (చేజారిందే).

66\. కస్మా దన్యపదం సమాప్తు మితరాన్ కేచి జ్జిఘాంసం త్యహో!

కిం నంక్ష్యంతి న తే?క్రమేణ నచ కిం నంక్ష్యంతి తేషాం శ్రియః?

కిం వత్స్యంతి సదారపుత్రసుహృదో నిర్మృత్యవః? కిం మృతి-

స్సర్వేషా మపి జీవతాం న భవతి? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఒకరిన్ జంపి పదస్థులై బ్రదుకఁ దా మొక్కొక్క రూహింతు రే

లొకో! తా మెన్నఁడుఁ జావరో! తమకుఁ బోవో సంపదల్ ! పుత్రమి

త్రకళత్రాదులతోడ నిత్యసుఖమందంగందురో! యున్నవా

రికి లేదో మృతి యెన్నఁడున్ గటకటా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

కేచిత్ = కొందరు,

అన్య-పదమ్, సమాప్తుమ్, ఇతరాన్, జిఘాంసంతి, అహో = ఇతరుల పదవులను పొందటానికి, ఇతరులను చంపాలని చూస్తారు. అయ్యో!

తే, నంక్ష్యంతి, న, కిమ్ = వాళ్ళు (*చంపాలని చూసేవాళ్ళు*) చావరా?

తేషామ్, శ్రియః, చ, క్రమేణ, నంక్ష్యంతి, న, కిమ్ = వాళ్ళ సంపదలు మాత్రం కాలక్రమంలో పోవా?

స-దార-పుత్ర-సుహృదః, నిః-మృత్యవః వత్స్యంతి కిమ్ = ఆలు, బిడ్డలు, మిత్రులతో చావు లేకుండ ఉండబోతారా ఏం ?

జీవతామ్, సర్వేషామ్, అపి, మృత్యుః, భవతి, కిమ్, న = జీవులకు అందరికి కూడ చావు ఉండేది కాదా?

67\. నీచాన్ నాశ్రయతే ; వచాంసి కృపణా నీషచ్ఛ నాభాషతే ;

దంభాన్ నో భజతే ; న చాన్యమతసంప్రాప్తిం కదాపీచ్ఛతి

న క్లేశై ర్వికలో భవిష్యతి; నరో నాన్యాన్ జనాన్ సేవతే

కారుణ్యస్య త వాస్తి పాత్రమిహ చేత్ , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నీ కారుణ్యముగల్గినట్టి నరు డే నీచాలయంబున్ జొరం

డే కార్పణ్యపు మాటలాడనరుగం డెవ్వారితో, వేషముల్

గైకో, డే మతమున్ భజింప, డిల నే కష్టప్రకారంబులన్

జీకాకై చెడిపోడు జీవనదశన్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

నరః, ఇహ, తవ, కారుణ్యస్య, పాత్రం, అస్తి, చేత్ = జనుడు, లోకంలో నీ దయకు పాత్రుడైతే కనుక,

నీచాన్, న, ఆశ్రయతే = అల్పులను ఆశ్రయించడు.

కృపణాని, వచనాని, ఈషత్, చ, న, ఆభాషతే = దీనమైన మాటలను ఏమాత్రం మాట్లాడడు.

దంభాన్, నో, భజతే = కపటమార్గాలను అనుసరించడు.

అన్య-మత-సంప్రాప్తిమ్, కదా, అపి, చ, న, ఇచ్ఛతి = ఇతర మతాలలో చేరటాన్ని కూడ ఎప్పుడూ కోరడు.

క్లేశైః, వికలః, న, భవిష్యతి = కష్టాలకు చికాకు పడడు.

అన్యాన్, జనాన్, న, సేవతే = ఇక వేరెవ్వరినీ చేవించడు.

68. ఈర్ష్యావిష్టహృదః , సదా కపటినో, విద్రోహిణో, జ్ఞాతయ-;

స్తత్కృత్యాని సుదుస్సహాని నితరాం; దోషః ప్రతీకారతః

త్యక్త్వా తాన్ యతివ ద్వ్రజామి యది చేత్; దుర్వారరోషావిలం

చేత శ్శామ్యతి నైవ; కా మమ గతిః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

జ్ఞాతుల్ ద్రోహులు, వాండ్రు సేయు కపటేర్ష్యాదిక్రియాదోషముల్

నా తండ్రాన సహింపరాదు, ప్రతికర్మం బించుకేఁ జేయగాఁ

బోతే దోసము గాన, మాని యతినై పోఁగోరినస్, సర్వదా

చేతః క్రోధము మాం దెట్లు నడుతుస్ శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, చేయగాఁబోతే అన్న చోట, పోతే=పోగా అని తీసుకొన్నా,

పోతే/పోతి(స్)ఏ(స్)=పోయితినేస్ అని తీసుకొన్నా, వ్యావహారికమే.)

టీక:

జ్ఞాతయః, సదా = దాయాదులు ఎప్పుడూ,

కపటినః, ఈర్ష్యా-ఆవిష్ట-హృదః,విద్రోహిణః = మోసగాళ్ళు, అసూయతో నిండిన మనసులతో ఉంటారు, ద్రోహం చేసేవాళ్ళు.

తత్-కృత్యాని, నితరామ్, సు-దుః-స్సహాని = వాళ్ళు చేసే పనులు బొత్తిగా ఏమాత్రం సహించరానివి.

ప్రతీకారతః, దోషః = (వాటికి) ప్రతీకారం చేస్తే (నాకు) పాపం.

తాస్, త్యక్త్వా, యతివత్, వ్రజామి, యది,చేత్ =వాళ్ళను వదలి, సంన్యాసిలాగా వెళ్ళిపోదామంటే,

దుః-వార-రోష-ఆవిలః, చేతః, న, శామ్యతి, ఏవ= ఆపలేని కోపంతో కళవళపడ్డ మనసు ఏమాత్రం శాంతించదు.

మమ గతిః కా = నాకు దారి ఏది ?

69\. నానావాదవినోదవిద్వదధమస్వేచ్ఛావచోమోహితం

చిత్తం మే ; బహుసంశయోగ్రవనసంతానభ్రమై రాకులమ్

కామక్రోధకిరాతతర్జిత మథ ప్రభ్రష్ట మేవాభవత్ ;

స్వస్థం కర్తు మిదం త్వమేవ నిపుణః; శ్రీకాళహస్తీశ్వర !

మూలము:

చదువుల్ నేర్చిన పండితాధములు స్వేచ్ఛాభాషణక్రీడలన్
వదరన్ సంశయభీకరాటవులఁ ద్రోవల్ దప్పి వర్తిల్లగా,
మదనక్రోధకిరాతు లందుఁ గని భీమప్రౌఢిచేఁ దాకినన్
జెదరున్ జిత్తము, చిత్తగింపఁ గదవే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

మే, చిత్తమ్ = నా మనస్సు,

నానా-వాద-వినోది-విద్వత్-అధమ-స్వేచ్ఛా-వచో-మోహితమ్=పలు వాదాలతో పొద్దు పుచ్చే పండితాధములు తోచినట్లు చెప్పే మాటలవలన, వికలమైనది.

బహు-సంశయ-ఉగ్ర-వన-సంతాన-భ్రమైః, ఆకులమ్ = ఎన్నో సందేహాలనే భయంకరమైన అడవులలో తిరగటంవలన భయపడ్డది.

అథ = ఆ పైన,

కామ-క్రోధ-కిరాత-తర్జితమ్ = కామమూ క్రోధమూ అనే బోయలచేత భయపెట్ట బడినదై,

ప్రభ్రష్టమ్, ఏవ, అభవత్ = పూర్తిగా భ్రష్టమే ఐ పోయింది.

ఇదమ్, స్వస్థమ్, కర్తుమ్, త్వమ్, ఏవ, నిపుణః = దీనిని (నా మనసును) సరి చేయటానికి నీవే సమర్థుడవు.

70\. చిత్తే స్వామిని జీవినః , కిమితి వా త్యక్తం, విరక్తిశ్చ కా?
కింలిప్తం, కిము లేపనంచ, మదసంలిప్తే సదా దేహిని ?
కిం ముక్తం, కిము మోచనంచ,నిరతం మౌఢ్యే హృది ప్రస్ఫుటే,
కింకృత్యం, కిము వా కృతం బత వృథా? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

రోసిందేటిది రోత లేటివి మనోరోగస్థుడై దేహి, తాఁ

బూసిందేటిది పూత లేటివి మదాపూర్ణంబు లీ దేహముల్,

మూసిందేటిది మూతలేటివి సదా మూఢత్వమే కాని, తాఁ

జేసిందేటిది చేతలేటివి వృథా, శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో రోసింది,పూసింది,మూసింది,చేసింది అనేవి గ్రామ్యరూపాలు.)

టీక :

చిత్తే, జీవినః, స్వామిని = మనస్సు జీవికి ప్రభువుగా ఉండగా (జీవి మనసుకు లొంగి ఉన్నంతవరకు) ,

త్యక్తమ్, కిమ్,ఇతి,వా, విరక్తిః, చ, కా = (*విరక్తితో*) వదలింది ఏమిటి? విరక్తి ఏమిటి?

దేహిని, సదా, మద-సంలిప్తే = జీవుడెప్పుడూ మదంతో సంసక్తుడై ఉండగా,

లిప్తమ్, కిమ్, లేపనం,చ, కిము = (*ఒంటికి*) పూసుకొన్నదేమిటి? పూత మాత్రం ఏమిటి?

నిరతమ్, హృది, మౌఢ్యే, ప్రస్ఫుటే = ఎప్పుడూ మనసులో మూఢత్వం స్పష్టంగా ఉంటూ ఉండగా,

ముక్తమ్, కిమ్, మోచనం, చ, కిము= మానుకొన్నది దేనిని? మానుకొనటం ఏమిటి?

కృత్యం, కిం, కృతం, కిము, వా = చేయవలసినది ఏమిటి? చేసినది మాత్రం ఏమిటి?

బత వృథా = అయ్యో! అంతా వ్యర్థం!

71. కిం శ్రీశైల శివం భజే? కిమభవం కాంచీపురాధీశ్వరమ్?
విశ్వేశం కిము కాశికామధి? మహాకాళేశ్వరం కిం భజే ?
శక్తో నాస్మి; మయా కృతం లవమపి స్వీకృత్య తన్మేరువత్- ,
రక్ష త్వత్కరుణావిలాసహసితైః , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

శ్రీశైలేశు భజింతునో, యభవుఁ గాంచీనాథు సేవింతునో,
కాశీవల్లభుఁ గొల్వఁబోదునొ, మహాకాళేశుఁ బూజింతునో!
నా శీలం బణువైన మేరువనుచున్ రక్షింపవే నీ కృపా
శ్రీశృంగారవిలాసహాసములచే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

శ్రీశైల-శివమ్, భజే,కిమ్= శ్రీశైలంలోని శివుడిని (మల్లికార్జునుడిని) సేవిస్తానా?
కాంచీ-పుర-అధీశ్వరమ్, అభవమ్,(భజే),కిమ్?= కాంచీపురపతి ఐన శివుడిని (ఏకామ్రేశ్వరుణ్ణి/ఏకాంబరేశ్వరుణ్ణి) సేవిస్తానా?
కాశికామ్, అధి, విశ్వేశమ్, (భజే)కిమ్ = కాశిలోని విశ్వేశ్వరుడిని సేవిస్తానా?
మహాకాళేశ్వరమ్, భజే, కిమ్ = (ఉజ్జయినిలోని) మహాకాలుడిని సేవిస్తానా?
శక్తః, న, అస్మి = నేను సమర్థుడను కాను (ఇవేవీ నా కు చేత కావు).
మయా, కృతమ్, లవమ్, అపి, తత్, మేరువత్, స్వీకృత్య = నేను చేసినది కొంచెమైనా, దానిని మేరుపర్వతమంతగా స్వీకరించి,
త్వత్-కరుణా-విలాస-హసితైః, రక్ష= నీ దయ, నీ విలాసం కలిసిన నవ్వులతో నన్ను కాపాడు.

72. గత్వాచార్యపదం చరంతు, దదతు స్వాంఘ్ర్యంబు సంసేవినే ;
శిష్యప్రాణతనుర్ధనాద్యమఖిలం స్వైరం వదంతు స్వకమ్ ;

విద్వాంస స్తు, కిమీశతే నిజమనో జేతుం, శ్రియః ప్రోజ్ఝితుం ,

త్వాం ద్రష్టుం హృది, ముక్తకర్మ నివహాః ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

అయవారై చరియింపవచ్చుఁ, దన పాదాంభోజతీర్థంబులన్

దయతోఁ గొమ్మనవచ్చు, సేవకుని యర్థప్రాణదేహాదుల

న్నియు నా సొమ్మనవచ్చుఁగాని, సిరులన్ నిందించి, నిన్నాత్మ ని

ష్క్రియతన్ గానగరాదు పండితులకున్ శ్రీకాళహస్తీశ్వరా!

(అయవారు=అయ్యవారు=గురువు. అనువాదంలో తనుః శబ్దం సకారాంతం, నపుంసకలింగం. దీని వాడుక అరుదు. ఊకారాంతం, స్త్రీలింగం ఐన తనుః శబ్దం వాడుక ఎక్కువ. 'శిష్యప్రాణశరీరవిత్తం' అని అంటే కూడ సరిపోతుంది.)

టీక:

విద్వాంసః, తు = పండితులైతే మరి,

ఆచార్య-పదమ్, గత్వా, చరంతు = గురువు అనే పదవిని పొంది తిరిగితే తిరగుతారు గాక.

సంసేవినే, స్వ-అంఘ్రి-అంబు, దదతు = భక్తుడికి/శిష్యుడికి తన పాదతీర్థం ఇస్తే ఇస్తారుగాక.

శిష్య-ప్రాణ-తనుః-ధన-ఆద్యమ్, అఖిలమ్ (శిష్యప్రాణశరీరవిత్త మఖిలమ్) = శిష్యుల ప్రాణాలు,దేహాలు,ధనాలు, మొదలైనది అంతా,

స్వకమ్, స్వైరమ్, వదంతు = తమదిగా, స్వేచ్ఛగా అంటే అంటారుగాక.

ముక్త-కర్మ-నివహాః = కర్మకాండలను వదిలిపెట్టిన వారై ,

నిజ-మనః, జేతుమ్ = తమ మనస్సును గెలవటానికీ,

శ్రియః, ప్రోజ్ఝితుమ్ = సిరులను వదలుకోవటానికీ,

హృది, త్వామ్, ద్రష్టుమ్ = హృదయంలో నిన్ను దర్శించటానికీ,

ఈశతే, కిమ్ = సమర్థులు కాగలరా?

73. కేనాజాండకరండకోటి రఖిలా చూర్ణీకృతా? దృగ్ఘతః

కేనాజయ్యపరాక్రమో మనసిజః? కేనోద్ధుతాః శ్రీభ్రమాః

కేనాయుర్హరణైకశీలభుజగో మృత్యు స్సలీలం జితః ?

త్వద్భిన్నేన మమావనం కథమివ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

మాయాజాండకరండకోటిఁ బొడిగా మర్దించిరో! విక్రమా

జేయుస్ గాయజుఁ జంపిరో! కపటలక్ష్మీమోహముల్ బాసిరో!

యాయుర్ద్రాయభుజంగమృత్యువు ననాయాసంబునస్ జంపిరో!

శ్రేయోదాయకు లౌదు రెట్లు లితరుల్ శ్రీకాళహస్తీశ్వరా!

(మూలంలో, మూడవ పాదం మొదట,

'ఆయుర్ద్రాయభుజంగమృత్యువు' అన్నచోట, 'ఆయుర్వాయుభుజంగ

మృత్యువు' అని ఉండాలేమో అని నా శంక.)

టీక:

అజ-అణ్డ-కరణ్డ-కోటిః, అఖిలా, కేన, చూర్ణీకృతా = బ్రహ్మాండ భాండాల

సమూహాన్నంతా పిండి చేసినవాడు ఎవడు?

అ-జయ్య-పరాక్రమః, మనసిజః, కేన, దృక్-హతః = గెలువరాని పరాక్రమం గల

మన్మథుడిని, కంటిచూపుతో చంపినవాడు ఎవడు ?

శ్రీ-భ్రమాః,కేన,ఉద్ధుతాః=సంపదలమీది భ్రాంతులను ఎగురగొట్టిన వాడు ఎవడు

ఆయుః-హరణ-ఏక-శీల-భుజగః,మృత్యుః, స-లీలమ్,కేన, జితః=ఆయువులను

కాజేయటమే లక్షణంగా ఉండే మృత్యువనే పామును అవలీలగా గెలిచిన వాడెవడు?

త్వత్-భిన్నేన, మమ, అవనమ్, కథమ్, ఇవ = నీవు తప్ప వేరే వాడివలన నాకు రక్షణం ఎట్లు?

74. శ్రోతుం,స్ప్రష్టు,మథేక్షితుం,రసయితుం,ఘ్రాతుం పటూన్ జీవినః

స్పృష్ట్వా తైః, పటుతాభి రాభి రసకృ త్పాపాని సంచాయయన్

కస్మా త్క్రీడసి మాయయా బత వినోదార్థీవ? మూఢాత్మనాం

జంతూనా మవమర్దనై ర్వ్రజసి కిం? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

చవిగోఁ, జూడ, వినంగ, మూర్కొనఁ, దనూసంఘర్షణాస్వాద మొం

ద వినిర్మించెదవేల జంతువుల? నేతత్క్రీడలన్ పాతక

వ్యవహారంబులు సేయనేమిటికి? మాయావిద్యచేఁ బ్రొద్దు పు

చ్చివినోదింపగ దీన నేమి ఫలమో! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

జీవినః = జీవులను,

శ్రోతుమ్, స్ప్రష్టుమ్, అథ, ఈక్షితుమ్, రసయితుమ్, ఘ్రాతుమ్ = వినటానికి, తాకటానికి, చూడటానికి, రుచి చూడటానికి, వాసన చూడటానికి,

పటూన్ సృష్ట్వా = శక్తిగల వారినిగా పుట్టించి,

తైః, ఆభిః, పటుతాభిః, అసకృత్, పాపాని, సంచాయయన్ = ఆ జీవులచేత, ఈ శక్తులద్వారా, పదే పదే పాపాలను పోగు జేయిస్తూ,

బత= అయ్యో పాపం!

వినోద-అర్థీవ, మాయయా, కస్మాత్, క్రీడసి = వినోదం కోసమన్నట్లు నీ మాయచేత ఎందుకు ఆటాడుకుంటావు?

మూఢ-ఆత్మనామ్, జంతూనామ్, అవమర్దనైః, కిమ్, వ్రజసి= అమాయికులైన జీవులను హింసించటం ద్వారా ఏమి సాధిస్తావు ?

75. స్మృత్వా ఽతీతమదుగ్రపాపచరితం చిత్తే జుగుప్సా పరా ;
రోమాంచః పరితో నికృష్ట మరణా న్యాలోక్య సంజాయతే ;
మామాలోక్య, కృతాని భావి గతిమ ప్యాలోచ్య, భీతో భృశమ్ ;
రక్షాస్మా త్పహు గాఢ పాప తమసః ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

వెనుకన్ జేసిన ఘోరదుర్దశలు భావింపంగ రోతయ్యెడున్,
వెనుకన్ ముందట వచ్చు దుర్మరణముల్ వీక్షింప భీతయ్యెడున్
నను నేఁ జూచియు నా విధుల్ దలపగా నాకే భయం బయ్యెడున్,
జెనకున్ జీకటి నాయెఁ గాలమునకున్ శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో రోత+అయ్యెడున్= రోతయ్యెడున్ అనే సంధిరూపం విశిష్టం. అలాంటిదే భీతి+అయ్యెడున్=భీతయ్యెడున్ అనేదికూడ. కాని, దీనిని బీతు+అయ్యెడున్= బీతయ్యెడున్ అని సవరించుకోవచ్చు. అయ్యె అనటనికి ఆయె అనేది వ్యావహారికరూపం. దీనిని కూడ అయ్యె అని సవరించుకోవచ్చు.)

టీక:

అతీత-మత్-ఉగ్ర-పాప-చరితమ్, స్మృత్వా = గడచిన నా భయంకరపాపాలను తలచుకొని (=తలచుకొంటే)

చిత్తే, పరా, జుగుప్సా(*సంజాయతే*)= మనసులో ఎంతో రోత కలుగుతున్నది .

పరితః, నికృష్ట-మరణాని, ఆలోక్య, రోమాంచః, సంజాయతే = చుట్టుపక్కల నీచపు చావులను చూచి (=చూడగా) , గగురుపాటు కలుగుతున్నది.
మామ్, ఆలోక్య = నన్ను చూచుకొని,
కృతాని, భావి-గతిమ్, అపి, ఆలోచ్య, భృశమ్, భీతః = నేను చేసిన పనులను గురించి, నా ముందు గతినిగురించి, ఆలోచించి ఎంతో భయపడి ఉన్నాను.
అస్మాత్, బహు-గాఢ-పాప-తమసః, రక్ష = ఎంతో వెక్కసమైన ఈ పాపమనే చీకట్ల బారినుండి కాపాడు.

76. విజ్ఞాతా బహుమంత్ర తంత్రవిధయః, సాంఖ్యాది యోగాః శ్రుతాః;
శాస్త్రాణ్యాకలితాని సుష్ఠుచ, చతుర్వేదా అధీతా మయా
సందేహ స్తు న వారితో మమ సహస్రాంశోఽపి,హృత్వా భయం
జ్ఞానప్రాప్తిసువర్త్మ దర్శయ మమ శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

పరిశీలించితి మంత్రతంత్రములు, చెప్పన్ వింటి సాంఖ్యాదియో
గరహస్యంబులు, వేదశాస్త్రములు వక్కాణించితిన్, శంక వో
దరయన్ గుమ్మడికాయలోన యవగింజంతైన, నమ్మించి సు
స్థిరవిజ్ఞానము త్రోవఁ జెప్పఁగదవే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

బహు-మంత్ర-తంత్ర-విధయః, విజ్ఞాతాః = చాలా మంత్రాలు తంత్రాలూ వాటి విధానాలూ తెలుసుకొన్నాను.
సాంఖ్య-ఆది-యోగాః, శ్రుతాః =సాంఖ్యం మొదలైన యోగశాస్త్రాలను విన్నాను.
శాస్త్రాణి, సుష్ఠు, ఆకలితాని = శాస్త్రాలను బాగా అర్థం చేసుకొన్నాను.
మయా, చతుః-వేదాః, అధీతాః = నేను నాలుగు వేదాలనూ చదివాను.

మమ, సందేహః, తు, సహస్ర-అంశః, అపి, న, వారితః = నా అనుమానం మాత్రం వేయవ వంతు కూడ తీరలేదు.

మమ, భయం, హృత్వా, జ్ఞాన-ప్రాప్తి-సు-వర్త్మ, దర్శయ= నా భయాన్ని పోగొట్టి, జ్ఞానం సంపాదించటానికి సరైన దారిని చూపించు.

77. పూర్వేషాం ప్రతిపాదనాని సకలాన్యుద్ధృత్య యేదుర్మదాః
ఆత్మేష్టాని చికీర్షవో; హసతి తాన్ ప్రత్యేష కాలో మహాన్
కింనాఽఽగామిఖలై శ్చ పూర్వసుకృతం నిర్మూల్యతే తై రివ?
ద్రష్టుం భావి న శక్యతే కుమతిభిః, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

మొదలన్ జేసినవారి ధర్మముల నిర్మూలంబుగాఁ జేసి దు
ర్మదులై యిప్పుడు వారి ధర్మము లొనర్పన్ దమ్ము దైవమ్ము న
వ్వదె! రా నున్న దురాత్ములెల్లఁ దమ త్రోవన్ బోవరే! యేల చే
సెదరో మీదుఁ దలంచి చూడ కధముల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

యే, దుర్మదాః = ఏ పొగరుబోతులైతే,

పూర్వేషామ్, ప్రతిపాదనాని, సకలాని, ఉద్ధృత్య = వెనుకటి వాళ్ళ దానధర్మాలను నిర్మూలించి,

ఆత్మ-ఇష్టాని, చికీర్షవః = తమకు ఇష్టమైనవాటిని చెయ్యగోరుతారో,

తాన్, ప్రతి, ఏషః, మహాన్, కాలః, హసతి = వాళ్ళను చూచి మహాశక్తిమంత మైన ఈ కాలం నవ్వుతుంది.

తైః, ఇవ, ఆగామి-ఖలైః, చ, పూర్వ-సుకృతమ్, నిర్మూల్యతే, కిం, న? = వాళ్ళ లాగానే, రాబోయే దుష్టులు కూడ తమ ముందువాళ్ళు చేసిన దానధర్మాలను

నిర్మూలించరా?

కుమతిభిః,భావి, ద్రష్టుమ్,న, శక్యతే= దుర్మార్గులు ముందు గతిని చూడలేరు!

78. ధత్తే కింను సుఖం మనాగపి?మనోవాంఛా శ్చ కిం పూరయేత్?

కీర్తిం కిం జగతి ప్రసారయతి వా? కిం పాతకం హంతి వా?

ప్రేతే కిం సహయాపయ త్యణుమపి? త్వద్దర్శనే కిం పటు-

స్సంసారోఽయ?మితః స్పృహాం మమ హర; శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

కాసంతైన సుఖంబొసర్చునొ, మనఃకామంబు లీడేర్చునో!

వీసం బైనను వెంట వచ్చునొ! జగద్విఖ్యాతిఁ గావించునో!

దోసంబుల్ వెడఁబాపునో! వలసినన్ దోడ్తో మిమున్ జూపునో!

ఛీ! సంసారదురాశ యేలుడుపవో! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అయం, సంసారః = ఈ సంసారము (*జననమరణచక్రం*),

మనాక్, అపి, సుఖం, ధత్తే, కిం,ను = ఏ మాత్రమన్న సుఖాన్ని కలిగిస్తుందా?

మనః-వాంఛాః, చ, కిమ్, పూరయేత్ = మనసులోని కోరికలను మాత్రం ఏమైన తీర్చుతుందా?

జగతి, కీర్తిమ్, ప్రసారయతి, కిం, వా= లోకంలో కీర్తినైనా వ్యాపింప జేస్తుందా?

పాతకమ్, హంతి, కిం, వా = పాపాన్ని అణగిస్తుందా?

ప్రేతే, అణుమ్, అపి, సహ,యాపయతి, కిం = చచ్చిన తరువాత రవ్వంతైనా వెంట పంపుతుందా?

త్వత్-దర్శనే, పటుః, కిమ్= నిన్ను చూడటానికి శక్తి గలిగినదా?

ఇతః, మమ, స్పృహామ్, హర = దీనిపట్ల నా కోరికను పోగొట్టు.

79. క్లిశ్నా త్యేవ శరీర మీషదశనం న్యూనం కదాచి ద్యది ;

చ్ఛాయా మాతపభీత మేతి ; హసనీం శీతార్దితం వాంఛతి;

వృష్టే రాశ్రయతే గృహం గృహ;మహో! త్యక్త్వా తదీయం సుఖం,

నైవేచ్ఛంతి జనాః అనుత్తమపదం; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఒక పూ టించుక కూడు తక్కువగునే నోర్వంగ లే, దెండ కో

పక నీడన్ వెదకున్, జలిన్ జడిసి కుంప ట్లెత్తుకోఁ జూచు, వా

నకు నిల్లిల్లును దూరు నీ తనువు, దీనన్ వచ్చు సౌఖ్యంబు రో

సి కడాసింపరు గాక మర్త్యు లకటా! శ్రీకాళహస్తీశ్వరా!

(కడ+ఆసింపరు=కడాసింపరు అనే సంధి విశిష్టం.)

టీక:

శరీరమ్= ఈ శరీరం,

కదాచిత్, అశనమ్, ఈషత్, న్యూనమ్, యది, క్లిశ్నాతి, ఏవ= ఎప్పుడైన, తిండి కొద్దిగా తగ్గితే గనుక, ఉసూరుమంటుంది.

ఆతప-భీతం, ఛాయాం, ఏతి = ఎండకు భయపడి, నీడకు చేరుతుంది.

శీత-అర్దితమ్, హసనీమ్, వాంఛతి = చలికి బాధపడి, కుంపటి కావాలంటుంది.

వృష్టేః, గృహమ్, గృహమ్, ఆశ్రయతే = వానకు, ఇల్లిల్లూ చేరుతుంది.

అహో! = ఆహా!

జనాః, తదీయమ్, సుఖం, త్యక్త్వా, న-ఉత్తమ-పదమ్, ఇచ్ఛంతి, న, ఏవ = జనులు ఆ శరీరసుఖాన్ని వదలి, ఉత్తమసుఖాన్ని కోరటమే లేదు

80. కేదారాది సమస్త తీర్థగమనైః కిం త్వం మనస్సో్ధ యది ?

స్యా త్కాశీగమనం గృహాంగణగతిః , కైలాసయాత్రా ఽశనమ్

అజ్ఞాన క్షయత, స్తదైవ లభతే సర్వోచ్చసౌఖ్యం జనో ,

జాతం త్వత్పదచింతనం హృది యదా, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

కేదారాదిసమస్తతీర్థములు కోర్కెన్ జూడఁబో నేటికిన్?

గాదా ముంగిలి వారణాసి, కడుపే కైలాసశైలంబు? మీ

పాదధ్యానము సంభవించు నపుడే భావింపగా జ్ఞానల

క్ష్మీదారిద్రులుగాక లోకు లకటా! శ్రీకాళహస్తీశ్వరా!

(జ్ఞానలక్ష్మీదారిద్రులు అనే పదం విశిష్టంగా ఉంది. జ్ఞానలక్ష్మీదరిద్రులు అని ఉండాలి. '...లక్ష్మీదారిద్ర్యులు' అని ఒక ఆధునికముద్రణలో ఉన్నది. బహువ్రీహిగా అది కొంత సమర్థనీయమేమో ! వైయాకరణులు నిర్ణయించాలి.)

టీక:

త్వమ్, మనః-స్థః, యది = నీవు మనసులో ఉంటే గనుక,

కేదార-ఆది-సమస్త-తీర్థ-గమనైః, కిమ్ = కేదారం మొదలైన తీర్థాలన్నీ తిరగటంఎందుకు?

గృహ-అంగణ-గతిః, కాశీ-గమనమ్ స్యాత్ = ఇంటి ముంగిట నడవటమే కాశికి పోవటం ఔతుంది.

అశనమ్, కైలాస-యాత్రా, స్యాత్ = తిండి తినటమే కైలాసయాత్ర ఔతుంది .

త్వత్-పద-చింతనమ్, యదా, హృది, జాతమ్, తదా, ఏవ = నీ పాదాలను ధ్యానించటం ఎప్పుడైతే మనసులో మొదలౌతుందో, అప్పుడే,

అ-జ్ఞాన-క్షయతః, నరః, సర్వ-ఉచ్చ-సౌఖ్యమ్, లభతే =అజ్ఞానం నశించటం ద్వారా నరుడు అత్యుత్తమమైన సౌఖ్యాన్ని (మోక్షాన్ని) పొందుతాడు.

81. అన్యస్త్రీధనచౌర్యసక్త మనిశం, మచ్చిత్తపాటచ్చరం ,
సంగృహ్యాశు, విరాగరజ్జుతతిభి ర్బద్ధ్వా సమంతాత్ దృఢమ్
ఆనీయా ౖథ భవత్పదద్వయమహాస్తంభే కదా నిశ్చలం
బధ్నాసి ప్రమదాయ మే, స్మరహర! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తమకం బొప్పఁ బరాంగనాజనపరద్రవ్యంబులస్ ముచ్చిలం
గ మహోద్యోగము సేయు నెమ్మనము దొంగస్ బట్టి వైరాగ్యపా
శములస్ జుట్టి బిగించి నీదు చరణస్తంభంబునస్ గట్టిపై
చి ముదం బెప్పుడుఁ గల్గఁ జేయఁ గదవే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

స్మర-హర = మన్మథుణ్ణి చంపినవాడా!
అనిశమ్ = ఎల్లప్పుడూ
అన్య-స్త్రీ-ధన-చౌర్య-సక్తమ్, మత్-చిత్త-పాటచరమ్ = ఇతరుల స్త్రీలను సంపదనూ దొంగిలించటంలో నిమగ్నమైన, నా మనసు అనే దొంగను,
ఆశు, సంగృహ్య, విరాగ-రజ్జు-తతిభిః, సమంతాత్, దృఢమ్, బద్ధ్వా, ఆనీయ= వెంటనే పట్టుకొని, వైరాగ్యమనే తాళ్ళతో అంతట గట్టిగ కట్లు కట్టి తెచ్చి,
మే, ప్రమదాయ, అథ, = నాకు సంతోషం కలిగేటట్లు ఇక
భవత్-పద-ద్వయ-మహా-స్తంభే నిశ్చలమ్ కదా బధ్నాసి = నీ పాదద్వయమనే పెద్ద స్తంభానికి, కదలనీయక, ఎప్పుడు బంధిస్తావు ?

82. వేధా నార్హతి నిందనం తు; విదుషః కస్మాదసౌ సృష్టవాన్ ?
శక్యత్వా ద్యది, నో విరమ్య చ తతః కస్మాత్ క్షుదాది వ్యధాత్ ?
తచ్చావశ్యక మేవ చేత్ , స హతధీ , ర్నావేక్ష్య పూర్వాపరం ,

దుర్మార్గా నకరో న్నృపాన్ కథమితి ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

వేధన్ దిట్టగరాదుగాని భువిలో విద్వాంసులన్ జేయనే

లా! ధీచాతురిఁజేసెఁ, జేసిన గులా మాపాటనే పోక క్షు

ద్బాధాదుల్ గలిగింప నేల? యది కృత్యంబైన, దుర్మార్గులన్

ఛీ! ధాత్రీశులఁ జేయ నేటి కకటా! శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, గులామ్ అన్నది అన్యదేశ్యపదం. బ్రహ్మను తిట్టగూడదు గాని.. అంటూనే , గులామ్ అని అనటం చమత్కారం. ఆ గులామ్ కాస్తా, అనువాదంలో 'హతధీః' ఐంది.)

టీక:

వేధాః, నిందనం, తు, న, అర్హతి = బ్రహ్మదేవుడికి(మీద) నింద తగదు గాని,

అసౌ, విదుషః, కస్మాత్, సృష్టవాన్ ? = అతడు విద్వాంసులను ఎందుకు సృష్టించాడు?

యది, శక్యత్వాత్ = చేతగావటంవలన- ఐతే గనుక,

తతః, నో, విరమ్య, చ = అంతటితో కూడ ఆగకుండ,

క్షుద్-ఆది, కస్మాత్, వ్యధాత్ ? = (ఆ విద్వాంసులకు) ఆకలి లాంటివి ఎందుకు పెట్టాడు?

తత్, చ, ఆవశ్యకమ్, ఏవ, చేత్ = అది గూడ అగత్యమే ఐతే గనుక,

సః, హత-ధీః = ఆ తెలివిమాలిన వాడు (బ్రహ్మ),

కథమ్, ఇతి, దుర్మార్గాన్, నృపతీన్, అకరోత్ ? = ఎట్లా అనుకొని దుర్మార్గులను రాజులనుగా చేసాడు?

83. అజ్ఞాత్వా పరమేక బిల్వ రచితా ల్లభ్యం త్వదభ్యర్చనాత్
పుణ్యం; మోదకపొళ్యపూపపృథుకక్షీరాన్న ముఖ్యైః కృతైః
నైవేద్యై ర్బహుదేవతర్పణపరో నానావిధై రర్చనై-
స్సర్వభ్రష్టతయా వినశ్యతి జనః , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

పుడమిన్ నిన్నొక బిల్వపత్రముననే పూజించి పుణ్యంబులన్
బడయన్నేరక, పెక్కు దైవములకున్ బప్పుల్ ప్రసాదంబులున్
గుడుముల్ దోసెలు సారెసత్తు లడుకుల్ గుగ్గిళ్ళునుం బెట్టుచున్
జెడి యెందున్ గొరకాకపోదు, రకటా, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పరమ్, ఏక-బిల్వ-రచితాత్, త్వత్-అభ్యర్చనాత్ = కేవలం ఒక్క మారేడు ఆకుతో చేసే నీ పూజవలన,

పుణ్యమ్, లభ్యమ్, అజ్ఞాత్వా = పుణ్యం వస్తుందని తెలియక,

మోదక-పొళి-అపూప-పృథుక-క్షీర-అన్న-ముఖ్యైః = లడ్డు, గుగ్గిళ్ళు, అప్పాలు,అటుకులు,పరమాన్నాలు మొదలైన వాటితో

కృతైః నైవేద్యైః = సిద్ధం చేసిన నైవేద్యాలతో,

నానా-విధైః అర్చనైః = రకరకాలైన పూజలతో,

బహు-దేవ-తర్పణ-పరః, జనః, సర్వ-భ్రష్టతయా, వినశ్యతి = ఎందరో దేవుళ్ళను మెప్పించటంలో మునిగి, మనిషి అన్నిరకాల భ్రష్టుడై నాశనమౌతున్నాడు.

84. యస్యావాల మసత్,పయస్త్వఘమతి,ర్బీజంత్వసంవిత్స్వయం
యస్యాహంమతి రంకురో,ऽనృతవచో ముఖ్యం స్థిరాలంబనం

దుష్కార్యాణి సుమాని, కామజమహాదోషాః ఫలం, తం మనో
నింబక్ష్మాజ మముం విమూలయ మమ ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

విత్తజ్ఞానము, పాదనిత్యము, భవావేశంబు రక్షాంబువుల్,
మత్తత్త్వంబు తదంకురం, బనృతముల్ మారాకు, లత్యంతదు
ర్వృత్తుల్ పూవులు, బండ్లు మన్మథముఖావిర్భూతదోషంబులున్.
జిత్తాభ్యున్నతనింబభూజమునకున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

యస్య = దేనికైతే,

అసత్, ఆవాలమ్=అనిత్యవస్తువే పాదుగా ఉన్నదో,

అఘ-మతిః, పయః= పాపపు ఆలోచనే నీరుగా ఉన్నదో,

స్వయమ్, అ-సంవిత్, బీజమ్ = సాక్షాత్తూ అజ్ఞానం బీజంగా ఉన్నదో,

యస్య, అహం-మతిః, అంకురః = దేనికి అహంకారమే మొలకగా ఉన్నదో,

అ-ఋత-వచో-ముఖ్యమ్, స్థిర- ఆలంబనమ్ = అసత్యవాక్కు మొదలైనది బలమైన మారాకుగా ఉన్నదో,

దుః-కార్యాణి, సుమాని = చెడు పనులే పూవులుగా ఉన్నవో,

కామ-జ-మహా-దోషాః, ఫలమ్ = కామంనుండి పుట్టిన పెద్దపెద్ద దోషాలే పండ్లుగా ఉన్నవో,

తమ్ = దానిని,

మమ, మనః-నింబ-క్ష్మాజమ్, అముమ్, విమూలయ = నా మనసు- అనే ఈ వేపచెట్టును వ్రేళ్ళతోసహ పెకలించు.

85. యః ప్రోత్సాహయతి త్వదీయచరిత్రై స్స్రష్టుంచ కావ్యాని మాం,
యో మా మర్థయతే త్వదర్థరచితం పారాయణార్థీ కృతిమ్
య స్త్వత్కావ్యకథాః పఠ త్యచలిత, స్తే నామ మే బాంధవాః ;
ధిక్! సత్యం కిము జన్మబాంధవమిదం? శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

నీ పైఁ గావ్యముఁ జెప్పు మన్న యతడుస్, నీ పద్యముల్ వ్రాసి యి
మ్మా పాఠం బొనరింతునన్న యతడుస్. మంజుప్రబంధంబు ని
ష్టాపూర్తిస్ బఠియించుచున్న యతడుస్, సద్బాంధవుల్ గాక, ఛీ
ఛీ! పృష్ఠాగతబాంధవంబు నిజమా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వదీయ-చరిత్రైః, కావ్యాని, స్రష్టుమ్, చ = నీ కథలతో కావ్యాలు వ్రాయటానికి
మాం, యః, ప్రోత్సాహయతి = ఎవడైతే నన్ను ప్రోత్సహిస్తాడో,
త్వత్-అర్థ-రచితమ్, కృతిమ్ = నీ మీద వ్రాసిన కావ్యాన్ని,
పారాయణ-అర్థీ, మామ్, యః, అర్థయతే = అనుదినం చదువుకోవటానికి
ఎవడైతే నన్ను అడుగుతాడో,
అచలితః, త్వత్-కావ్య-కథాః, యః, పఠతి = నిశ్చలుడై నిన్ను గూర్చిన
కావ్యాలను ఎవడైతే చదువుతాడో,
తే, నామ, మే, బాంధవాః = వాళ్ళూ, నాకు చుట్టాలంటే!
ధిక్! ఇదమ్, జన్మ-బాంధవమ్, సత్యం, కిమ్ = ఛీ! పుట్టుకనుబట్టి వచ్చిన ఈ
చుట్టరికం నిజమైనదా?

86. త్యక్త్వా శ్రీభవగర్వ, మంతరహితాన్ జిత్వా, విహాయ స్పృహాః ,
హిత్వా చిత్తమలం , నిరస్య నిఖిలాన్ బంధాన్, నిరుద్ధ్యోద్ధతిం

హత్వా కామవికార , మింద్రియబలం సంహృత్య , నిష్ఠాపరా-

స్త్వాం గంతుం ప్రభవంతి; నైవ వచనైః ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

సంపద్గర్వముఁ బారఁద్రోలి, రిపులన్ జంకించి, యాకాంక్షలన్

దంపుల్వెట్టి, కళంకముల్ నరకి, బంధక్లేశదోషంబులన్

జింపుల్ సేసి, వయోవిలాసములు సంక్షేపించి, భూతంబులన్

జెంపల్వేయక నిన్నుఁగాననగునా శ్రీకాళహస్తీశ్వరా!

(దంపులు వెట్టి, జింపులు సేసి, చెంపలు వేసి, అనేవి నుడికారాలు.)

టీక:

శ్రీ-భవ-గర్వమ్, త్యక్త్వా = సంపదలవల్ల వచ్చిన గర్వాన్ని వదలుకొని,

అంతః-అహితాన్, జిత్వా = అరిషట్కాన్ని గెలిచి,

స్పృహాః, విహాయ = కోరికలని విడచి,

చిత్త-మలమ్, హిత్వా= మనసులోని మాలిన్యాన్ని వదలించుకొని,

బంధాన్, నిఖిలాన్, హిత్వా= తగులాటకాలనన్నిటినీ విడచి,

ఉద్ధతిమ్, నిరుద్ధ్య = దూకుడును / గర్వాన్ని నివారించి ,

కామ-వికారమ్, హిత్వా = కోరికల వల్ల కలిగిన మనోవికారాలను వదలి,

ఇంద్రియ-బలమ్, సంహృత్య = ఇంద్రియాల బలాన్ని అణచి,

నిష్ఠా-పరాః, త్వామ్, గంతుమ్, ప్రభవంతి = నియమపరులైనవాళ్ళు నిన్ను చేరటానికి సమర్థులౌతారు.

వచనైః, ఏవ, న = వట్టి మాటలతోనే కాదు.

87. రాజ్ఞాం దాసవ దాశ్రయః కిముసుఖం సంప్రాప్తు మీష ద్ధనమ్?

కిం స్వేచ్ఛాచరణం భవాబ్ధితరణం త్వత్సేవనం వా సుఖం?

నో జానంతి జనా అమీ, ప్రతిపదప్రక్రాంత పాపక్రియా
సంజాతోద్ధతదుర్మదాంధహృదయాః , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

రాజశ్రేణికి దాసులై సిరులఁ గోరం జేరగా సౌఖ్యమో!
యీ జన్మంబుఁ దరింపఁజేయఁగల మిమ్మే ప్రొద్దు సేవించు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో! తెలియలేరా మానవుల్ , పాపరా
జీజాతాతిమదాంధబుద్ధులగుచున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ఈషత్, ధనమ్, సంప్రాప్తుమ్ = కొద్దిగా ధనాన్ని సంపాదించుకొనటానికని
దాసవత్, రాజ్ఞాం, ఆశ్రయః, సుఖం, కిము = దాసుడిలాగా రాజులను
ఆశ్రయించటం సుఖమా?
స్వ-ఇచ్ఛా-చరణమ్, భవ-అబ్ధి-తరణమ్, త్వత్-సేవనమ్,సుఖం,వా=తన ఇష్టం
వచ్చినట్లు చేసుకొనేది, సంసారసముద్రాన్ని దాటించేది,ఐన నీ సేవ సుఖమా?
ప్రతిపద-ప్రక్రాంత-పాప-క్రియా-సంజాత-ఉద్ధత-దుర్మద-అంధ-హృదయాః=అడు
గడుగున చేయబూనిన పాపపు పనుల వల్ల వచ్చిన గాఢదుర్మదంతో బుద్ధి
గుడ్డిదైన,
అమీ, జనాః, నో, జానంతి = ఈ జనులు తెలియరు.

88. కిం పశ్యంతి న వా పురాఽద్య పరిత స్సాక్షాత్పరేతాన్ జనాన్?
యద్య ప్యప్రభవో విహాతు మనుషు స్వార్థేషు కాంక్షా దృఢాః !
తే త్వాం నామ కదా భజంతి? యది వా, తేషాం త్వదర్చారతిః
ప్రాగన్యాశ్రయనిష్ఫలత్వసహనాత్, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నిన్నం జూడరొ మొన్న జూడరొ జనుల్ నిత్యంబుఁ జావంగ, నా
పన్నుల్ గన్న నిధాన మయ్యెడి ధనభ్రాంతిస్ విసర్జింపలే
కున్నా, రెన్నడు నిన్నుఁ గందురిక మర్త్యుల్? గొల్వరేమో నినుస్,
విన్నం బోవక ప్రోవకుండు నెడలస్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పురా, అద్య, పరితః, సాక్షాత్ = మునుపు,ఇప్పుడూ తమ చుట్టూ, కళ్ళెదుట,
పరేతాస్, జనాస్, పశ్యంతి, న, కిం = చచ్చిన జనులను చూడటం లేదా ?
యది, అపి = అట్లైనాగానీ,
అసుషు, స్వ-అర్థేషు, దృఢాః, కాంక్షాః, విహాతుమ్ = ప్రాణాల మీద-తమ
సంపదల మీద ఉన్న దృఢమైన కోరికలను వదలుకోవటానికి
అ-ప్రభవః, యది = అశక్తులైతే కనుక,
తే, త్వామ్, నామ, కదా, భజంతి?= వాళ్ళు ఇక నిన్నంటూ ఎప్పుడు
సేవిస్తారు ?
ప్రాక్, అన్య-ఆశ్రయ-నిష్ఫలత్వ-సహనాత్= మొదట ఇతరులను ఆశ్రయించటం
నిష్ప్రయోజనం కావటాన్ని సైచటాం ద్వారా,
యది, తేషామ్,త్వత్-అర్చా-రతిః,వా = ఒకవేళ , వాళ్ళకు నీ పూజపట్ల ఆసక్తి
కలుగుతుందేమో!

89. వస్త్రం కిం? గజచర్మఖండ ; మశనం కిం ? కాలకూటం ; కరే
పాత్రం కిం? పరమేష్ఠిరుండ; మథ కా భూషాః? మహాశీవిషాః
నైపథ్యం తవ తాదృశం ; తదఖిలం జ్ఞాత్వాపి , విష్ణుః కథం
త్వత్పాదాబ్జయుగం దధాతి హృదయే? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

వన్నే యేనుగుతోలు దుప్పటము, బువ్వా కాలకూటంబు, చే
గిన్నే బ్రహ్మకపాల, ముగ్రమగు భోగే కంఠహారంబు, మేల్!
ని న్నీ లాగున నుంటయుం దెలిసియున్ నీ పాదపద్మంబుఁ జే
ర్చె న్నారాయణు డెట్లు మానసమునన్ శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, వన్నె+ఏ=వన్నే (=వన్నెయా), బువ్వ+ఆ=బువ్వా (=బువ్వయా), గిన్నె+ఏ=గిన్నే(=గిన్నెయా), భోగి+ఏ = భోగే (=భోగియే) అనేవి వాడుక రూపాలు.)

టీక:

వస్త్రం, కిం? గజ-చర్మ-ఖణ్డం = (నీకు) వస్త్రం ఏమిటి? ఏనుగు తోలు ముక్క.
అశనం, కిం? కాలకూటం = తిండి ఎమిటి ? కాలకూటవిషం.
కరే, పాత్రం, కిం ? పరమేష్ఠి-రుణ్డం = చేతిలో గిన్నె ఏమిటీ ? బ్రహ్మ పుర్రె.
అథ, భూషాః, కాః? మహా-ఆశీవిషాః = అలంకారాలు మాత్రం ఎమిటి? పెద్ద విషసర్పాలు.
తవ, నైపథ్యం, తాదృశం = నీ వేషం అలాంటిది.
తత్, అఖిలం, జ్ఞాత్వా, అపి = అదంతా తెలిసి కూడ,
విష్ణుః, త్వత్-పాద-అబ్జ-యుగం, కథం, హృదయే, దధాతి ? = విష్ణువు నీ పాదపద్మాలను ఎట్లా తన మనసులో పెట్టుకొంటున్నాడు?

90. ద్వారి ద్వారి చ కాంచుకీయకరవేత్రాగ్రక్షతోరస్స్థలాః ,
ద్వాస్థాసహ్యాదురుక్తిమర్షణవశాః , భూయస్తదభ్యర్థినః
నేహంతే నృపసేవనాయ భవితుం తే, యే భవత్సేవకాః ,
ప్రాప్తుం కంచన విత్తమాత్రవిభవం, శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

ద్వారద్వారములందుఁ గంచుకిజనవ్రాతంబు దండంబులన్
దోరంతఃస్థలి బగ్గనన్ బొడుచుచున్ దుర్భాషలాడన్, మరిన్
వారిన్ బ్రార్థన సేసి రాజులకు సేవల్ సేయగా బోరు ల
క్ష్మీరాజ్యంబునుఁ గోరి నీ పరిజనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

యే, భవత్-సేవకాః, తే = ఎవరు నీకు సేవకులో వారు,

కం,చన, విత్త-మాత్ర-విభవం, ప్రాప్తుమ్, నృప-సేవనాయ = కొద్దిపాటి ధనమనే సంపదను సాధించటానికని రాజుల సేవకోసమై,

ద్వారి, ద్వారి, చ = ప్రతి వాకిటిలో,

కాంచుకీయ-కర-వేత్ర-అగ్ర-క్షత-ఉరస్-స్థలాః = ద్వారపాలకుల చేతులలోని బెత్తాల కొసలతో గుండెలమీద దెబ్బలు తినేవాళ్ళూగాను,

ద్వాః-స్థ-అసహ్య-దురుక్తి-మర్షణ-వశాః = వాకిటి కావలి వాళ్ళ సైపరాని తిట్లను సహించేవాళ్ళుగాను,

భూయః, తత్-అభ్యర్థినః = మళ్ళీ మళ్ళీ వాళ్ళను వేడుకొనేవాళ్ళుగాను,

భవితుమ్, న, ఈహంతే = కావటానికి ఇచ్ఛగించరు.

91. భిక్షాం గ్రామజనా న కిందదతి? కిం స్థాతుం గుహాస్సంతి నో ?
శీతస్స్వచ్ఛజలం సరిత్సు న చ కిం? వీథ్యాం న చీరాణి కిం ?
కిం త్వం నాల మసంగినోఽవితు?మమీ లోకా నృపాన్ సేవితుం
కస్మా ద్యాంతి పదం విహాయ తవ? భోః ! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

ఊరూరన్ జనులెల్ల భిక్షమిడరో! యుండన్ గుహల్ గల్గవో!
చీరానీకము వీథులన్ దొరకదో! శీతామృతస్వచ్ఛవాః

పూరం బేరులఁ బారదో! తపసులన్ బ్రోవంగ నీవోపవో!
చేరంబో యెద రేల రాజుల జనుల్? శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

గ్రామ-జనాః, భిక్షాం, దదతి, న,కిం? = ఊళ్ళలో జనం బిచ్చం పెట్టరా?

స్థాతుమ్(స్వప్తుం), గుహాః, నో, సంతి, కిం? = ఉండటానికి గుహలు లేవా?

సరిత్సు, శీత-స్వచ్ఛ-జలం, చ, న, కిం? = నదులలో చల్లని మంచినీరు మాత్రం లేదా?

వీథ్యామ్, చీరాణి, న, కిం? = వీథిలో చింకిపాతలు ఉండవా?

అ-సంగినః, అవితుమ్, త్వమ్, అలం, న, కిం? = విరక్తులను కాపాడటానికి నీవు చాలవా?

అమీ, లోకాః, తవ, పదం, విహాయ = ఈ జనులు, నీ పాదాన్ని వదలి,

నృపాన్ సేవితుమ్ కస్మాత్ యాంతి భోః = రాజులను కొలవటానికి ఎందుకు పోతున్నారయ్యా!

92. కేచిత్ త్వాం ప్రతి 'కుర్వనుగ్రహమి' తి ధ్యాయంతి భక్తా స్తు తే,
తన్నిష్ఠోచిత మేవ దాస్యసి ఫలం నన్వర్థితో వా న వా!
యావత్విష్ట మపూప మప్యథ భవే తావత్, దురాశేప్సితం
నైవాప్యం, భజనం తవార్థఫలదం శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

దయఁ జూడుండని కొంద రాడుదురు నిత్యంబున్ నినున్ గొల్చుచున్,
నియమం బెంతొ ఫలంబు నంతియె కదా నీ వీయఁ! బిండెంతొ యం
తియ కా నిప్పటియున్! దురాశపడి బుద్ధిం గోర నేలబ్బు స
త్రియలన్ నిన్ను భజింప కిష్టసుఖముల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

తే, భక్తాః, కేచిత్, తు, త్వాం, ప్రతి = నీ భక్తులు కొందరైతే, నిన్ను ఉద్దేశించి,

అనుగ్రహం, కురు, ఇతి, ధ్యాయంతి = 'దయ జూడు.' అని తలుస్తూ ఉంటారు.

అర్థితః, వా, న,వా ,= నిన్ను అడిగినా అడగకపోయినా,

ఫలం, తత్-నిష్ఠా-ఉచితమ్, ఏవ, దాస్యసి, నను = ఫలితాన్ని, వాళ్ళ నిష్ఠలకు

తగ్గదానినే ఇస్తావు గదా!

పిష్టమ్, యావత్, అథ, అపూపమ్, అపి, తావత్, భవేత్ = పిండి ఎంతో, మరి

రొట్టెకూడ అంతే ఔతుంది.

దురాశా-ఈప్సితమ్,న,ఆప్యమ్,ఏవ = దురాశతో కోరుకొన్నది దొరకనే

దొరకదు.

తవ, భజనమ్, అర్హ-ఫలదమ్ = నీపట్ల భక్తి, (భక్తికి / భక్తునికి) తగిన

ఫలితాన్ని ఇచ్చేది.

93. నాదో ఽత్వోత్వమకారయుక్త ఉదభూ దాత్మాభ్రతో, యోగిభిః

స త్వోంకార ఇతి స్తుతః , ప్రణవ ఇత్యుక్తో భవోత్తారణః

విశ్వాదిః స, సుఖం చ తన్మహిమతో యన్నాదబిందూద్భవం

సాక్షాత్ స ప్రణవో ఽసి, తత్సుఖమసి శ్రీకాళహస్తీశ్వర ! *

మూలము :

ఆరావం బుదయించెఁ దారకముగా నాత్మాభ్రవీథిస్ మహా

కారోకారమకారయుక్తమగు నోంకారాభిధానంబు, చె

న్నారుస్ విశ్వ మనంగఁ దన్మహిమచే నా నాదబిందుల్ సుఖ

శ్రీ రంజిల్లఁ గడంగు, నీ వదె సుమీ, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ఆత్మ-అభ్రతః = ఆత్మ అనే ఆకాశం నుండి

అత్వ-ఉత్వ-మకార-యుక్తః, నాదః, ఉదభూత్ = అత్వ,ఉత్వ,మకారాల కలయికతో ఒక నాదం పుట్టింది.

యోగిభిః, సః, ఓంకారః, ఇతి, స్తుతః, భవ-ఉత్తారణః ప్రణవ ఇతి ఉక్తః = దానిని యోగులు, ఓంకారం అని స్తుతించారు. జన్మ తరింప జేసే ప్రణవం అన్నారు.

సః విశ్వ-ఆదిః = ఆ ఓంకారం విశ్వానికి మూలం.

తత్-మహిమతః, నాద-బిందు-ఉద్భవమ్, యత్, సుఖమ్ =దాని (ఆ ఓం కారపు) మహిమ వలననే, నాద-బిందువుల ద్వారా వచ్చే ఆనందం.

సాక్షాత్, సః, ప్రణవః, అసి, తత్, సుఖమ్, అసి = నీవు సాక్షాత్తు ఆ ప్రణవానివి, ఆ ఆనందానివి.

94. త్వద్భక్తై ర్బహుధా ఽర్థితో ఽప్యహరహం నానావిధై స్సేవనై
స్తేషాం న ప్రదదాసి వాంఛిత మహో ! లోభ స్తు కో౽యం తవ?
భవ్యం చింతయ, యద్యఖండసుఖమ ప్యేభ్యః ప్రయచ్ఛ స్యతో
భణ్డార స్తు న హీయతే ఖలు తవ ! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నీ భక్తుల్ బదివేలభంగుల నినుస్ సేవింపుచుస్ వేడగా
లోభం బేటికి, వారి కోర్కులు కృపాళుత్వంబునస్ దీర్పరా
దా! భవ్యంబుఁ దలంచి చూడు, పరమార్థం బిచ్చి పొమ్మన్న, నీ
శ్రీభండారములోఁ గొరంత పడునా, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అహః-అహమ్ = ప్రతిదినం,

త్వత్-భక్తైః, నానా-విధైః, సేవనైః, బహుధా, అర్థితః, అపి = నీ భక్తులు రకరకాల

పూజలు చేస్తూ పలుమార్లు వేడుకొన్నప్పటికీ,

తేషామ్, వాంఛితమ్, న, ప్రదదాసి = వాళ్ళ కోరికను నీవు తీర్చటం లేదు.

అహో, తవ, అయం, లోభః, కః = అహా! నీకు ఈ లోభం ఏమిటి?

భవ్యం, చింతయ = సరిగా ఆలోచించు.

ఏభ్యః,అ-ఖణ్డ-సుఖం,అపి, ప్రయచ్ఛసి,యది= వీళ్ళకు మోక్షమే ఇచ్చినా గాని,

అతః, తవ, భండారః, తు, న, హీయతే, ఖలు= ఇందువల్ల నీ బొక్కసం మాత్రం తరిగిపోదు గదా!

95. పూర్వేషాం దదిథైవ మోక్ష, మధునా కాలేన కిం తే ఽభవత్?

వ్యర్థం కిం జనవాక్య మేత 'దధికో లోభో జరాయా' మితి?

ఏకస్మిన్ సుమతౌ త్వదేకమనసా "త్రాయస్వ మా మీశ్వరే"

త్యాక్రోశ త్యపి, నో చిరాయ దయసే ! శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

మొదలన్ భక్తుల కిచ్చినాడవుగదా మోక్షంబు, నేడేమయా!

మదియంగా ముదియంగఁ బుట్టు ఘనమౌ మోహంబు లోభంబు న

న్నది సత్యంబు, కృపన్ దలంప వొక పుణ్యాత్ముండు నిన్నాత్మఁ గొ

ల్చి దినంబున్ మొరపెట్టగాఁ, గటకటా శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పూర్వేషామ్, మోక్షమ్, దదిథ, ఏవ = పూర్వకాలపు వాళ్ళకు ముక్తిని ఇవ్వనే ఇచ్చావు.

కాలేన,అధునా, తే,కిమ్,అభవత్= కాలం గడచే కొద్ది, ఇప్పుడు నీకు ఎమైంది?

జరాయామ్, లోభః, అధికః, ఇతి, ఏతత్, జన-వాక్యం, వ్యర్థం,కిం="ముదిమిలో లోభం ఎక్కువ" అనే ఈ జనవాక్యం వ్యర్థమా!

ఏకస్మిన్, సు-మతౌ = ఒక సజ్జనుడు,

త్వత్-ఏక-మనసా =నిన్నే తన మనసంతా నింపుకొని,

"ఈశ్వర! మామ్, త్రాయస్వ." ఇతి, ఆక్రోశతి,అపి= "ఈశ్వరా! నన్ను కాపాడు."

అని మొరపెట్టుకొంటున్నా,

చిరాయ, నో, దయసే = ఎంతకాలానికీ దయజూడవు!

96. కాలద్వారకవాటకార్గళ , మఘప్రస్తావనార్థాంతక-

ప్రాంతోద్యద్గణకాస్యనాకురసనాదుర్నాగనాగాశనః

మృత్యూగ్రాననదంష్ట్రికాద్రిభిదురం, త్వన్నామ కింనామ నో

దద్యా దార్తిహరం , స్మృతం యది హృది ! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

కాలద్వారకవాటబంధనము , దుష్కాలప్రమాణక్రియా

లీలాజాలకచిత్రగుప్తముఖవల్మీకోగ్రజిహ్వోద్భృత

వ్యాళవ్యాళవిరోధి , మృత్యుముఖదంష్ట్రాహార్యవజ్రంబు , ది

క్చేలాలంకృత! నీదునామ మరయన్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-నామ = నీ పేరు,

కాల-ద్వార-కవాటక-అర్గళమ్ = యముడు అనే వాకిటి తలుపుకు గడియ.

అఘ-ప్రస్తావన-అర్థ-అంతక-ప్రాంత-ఉద్యత్-గణక-ఆస్య-నాకు-రసనా-దుర్నాగ-

నాగాశనః = పాపాలను చెప్పటం కోసం యముడి దగ్గర లేవబోతున్న

చిత్రగుప్తుడి ముఖం అనే పుట్టలోని నాలుక అనే ఘోరసర్పానికి గరుడుడు.

మృత్యు-ఉగ్ర-ఆనన-దంష్ట్రికా-అద్రి-భిదురం = మృత్యువు భీకరముఖంలోని

కోరలనే కొండలకు వజ్రం.

హృది, స్మృతం, యది = మనసులో స్మరించుకొంటే గనుక,

ఆర్తి-హరం, త్వత్-నామ, కిం,నామ,నో, దద్యాత్ = బాధలను పోగొట్టే నీ పేరు, దేనిని మాత్రం ఈయదు?

97. పాపేభ్యో యది, లక్షమూల్య మపి వా పథ్యం న చిత్తస్య మే ;
దేహ్యేకం మమ, దానసత్యసమతాకారుణ్యవంతం నృపమ్
మత్వా త్వా మివ తం, వ్రజామి పరమాం ప్రీతిం; తరామ్యంతతో
జన్మాబ్ధిం చ; న చేత్, త్వమేవ శరణం శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

పదివేలైనను లోకకంటకులచేఁ బ్రాపించు సౌఖ్యంబు నా
మదికిన్ బథ్యము గాదు, సర్వమునకున్ మధ్యస్థుడై సత్యదా
నదయాదుల్ గల రాజు నా కొసగు, మెన్నన్ వాని నీ యట్ల చూ
చి దినంబున్, ముద మొందుదున్ గడపటన్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పాపేభ్యః, యది = పాపాత్ములనుండి ఐతేగనుక,

లక్ష-మూల్యమ్, అపి,వా, మే, చిత్తస్య, పథ్యం, న = లక్ష విలువ చేసేదైనాసరే నా మనసుకు నచ్చదు.

దాన-సత్య-సమతా-కారుణ్యవంతమ్,నృపమ్, ఏకం, మమ, దేహి = దానం, సత్యం, సమత్వం,దయ- ఇవి అన్ని ఉన్న ఒక రాజును నాకు ఇవ్వు.

తమ్, త్వామ్, ఇవ, మత్వా, పరమామ్, ప్రీతిమ్, వ్రజామి = అతడిని నీవు అనుకొని, బాగా సంతోషపడతాను.

అంతతః, జన్మ-అబ్ధిమ్, చ, తరామి = చివరకు భవసాగరాన్ని కూడ దాటుతాను.

న, చేత్, త్వమ్, ఏవ, శరణం = లేకపోతేగనుక (*అలాంటి రాజును ఈయలేక పోతే గనుక*) నీవే దిక్కు .

98. దృష్టాః కింన పితామహాశ్చ, పితరః , పుత్రాశ్చ, వృద్ధాః పరే
యాతాః ప్రత్యహ మంతకం ప్రతి? జనా మృత్యోః కథం బిభ్యతి?
జంతూనాం నిధనం ధ్రువం, సుత సుహృద్దారేషు పశ్యత్స్వపి ;
ధ్యాతుం త్వాంతు యతంత ఏవ నహి తే, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తాతల్ తల్లియుఁ దండ్రియున్ మరియుఁ బెద్దల్ జావగాఁ జూడరో!
భీతిం బొందగ నేలఁ జావునకుగాఁ, బెండ్లాము బిడ్డల్ హిత
వ్రాతంబున్ బలవింప జంతువులకున్ వాలాయమై యుండగాఁ?
జేతోవీధి నరుండు నిన్గొలువడో! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

ప్రతి-అహమ్, అంతకమ్,ప్రతి, యాతాః = దినదినం యముడి దగ్గరకు పోయిన పితామహాః, చ, పితరః, పుత్రాః, చ, పరే, వృద్ధాః, చ, దృష్టాః, కిం,న? = తాతలు, తండ్రులు, కొడుకులు,ఇతరవృద్ధులు- వీళ్ళు కనబడటం లేదా?

జనాః, మృత్యోః, కథమ్,బిభ్యతి?= జనం, చావుకు ఎందుకు వెరచుతున్నారు?

సుత-సుహృత్-దారేషు, పశ్యత్సు, అపి, జంతూనామ్, నిధనం, ధ్రువమ్ = కొడుకులు,మిత్రులు,భార్యలు, చూస్తూ ఉండగానే, ప్రాణులకు చావు తప్పదు.

తే, త్వామ్, ధ్యాతుమ్, తు, యతంతే, ఏవ, న, హి = వాళ్ళు (జనులు) నిన్ను ధ్యానించటానికి మాత్రం ప్రయత్నమే చేయటం లేదు గదా!

99. వంశాఖ్యాన మసత్యభాషణ మసత్సేవా మతథ్యస్తుతిం,
పైశున్యమ్ పరహింసనం చ, జనతానిందావచోమర్షణం

ధృష్ట స్సర్వమిదం కరోతి హి పరశ్రీసంగ్రహార్థం జనః !
సా చ శ్రీః కతి వా యుగాని వసతి! శ్రీకాళహస్తీశ్వర!

మూలము :

జాతుల్సెప్పుట, సేవ సేయుట, మృషల్ సంధించు, టన్యాయవి
ఖ్యాతిం బొందుట, కొండెకా డవుట, హింసారంభకుం డౌట, మి
థ్యాతాత్పర్యములాడు, టన్నియుఁ బరద్రవ్యంబు నాశించి, యా
శ్రీ తా నెన్నియుగంబు లుండఁగలదో! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

వంశ-ఆఖ్యానమ్ = కులాన్ని గురించి చెప్పుకొనటాం,
అ-సత్యభాషణమ్ = అసత్యాలు చెప్పటం,
అ-సత్-సేవామ్ = చెడ్డవాళ్ళను సేవించటం,
అ-తథ్య-స్తుతిమ్ = వట్టి పొగడ్తలు పలకటం,
పైశున్యమ్ = చాడీలు చెప్పటం,
పర-హింసనమ్ చ = ఇతరులను బాధించటం,
జనతా-నిందా-వచః-మర్షణమ్ = లోకనిందను సహించటం,
పర-శ్రీ-సంగ్రహ-అర్థం, ధృష్టః, జనః, ఇదమ్, సర్వమ్, కరోతి, హి = పరుల సంపదను కాజేయటానికి,దిట్టతనంతో మనుజుడు ఇదంతా చేస్తాడు గదా!
సా, శ్రీః,చ, కతి, యుగాని,వసతి,వా!= ఆ సంపదైనామాత్రం, ఎన్ని యుగాల పాటు ఉంటుందో!

101. పాపాత్మా కృతవా నఘాని కతిచిత్ పాపైస్సహాహం రహః ;
తత్ "తే స్వీకరణార్హతా న, న సహే గచ్ఛే" తి,గేహాద్బహిః ,
విక్షిప్తో ఽపి, తవ ప్రఘాణవలభీ మాలంబ్య లంబే దృఢం ,

ద్రక్ష్యామ్యేవ, కథం రిరక్షసి న మాం , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

చెడుగుల్ గొందరఁగూడి చేయగఁ బనుల్ జీకట్లు దూరంగఁ బా
ల్పడితిన్, గాన భరింపరాని నిను నొల్లం జాలఁ బొమ్మంచు ని
ల్వెడలం ద్రోచినఁ జూరు బట్టుకొని నే ప్రేలాడుదున్ గోర్కెఁ, గో
రెడి యర్థంబులు నాకు నేల యిడవో, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అహమ్, పాప-ఆత్మా, పాపైః, సహ, రహః, కతిచిత్, అఘాని, కృతవాన్= నేను పాపాత్ముడను. పాపులతో కలిసి, చాటుగా కొన్ని పాపాలు చేసాను.

తత్ =అందువలన,

తే, స్వీకరణ-అర్హతా, న, న, సహే, గచ్ఛ, ఇతి = "నీకు (నేను) స్వీకరించే అర్హత లేదు. నేను సహించను. పో." అని,

గేహాత్,బహిః,విక్షిప్తః, అపి = (నన్ను) ఇంటినుండి బయటకు విసరివేసినాగాని,

తవ, ప్రఘాణ-వలభీమ్, దృఢమ్, ఆలంబ్య, లంబే = నీ ఇంటి ముంగిటి చూరు గట్టిగా పట్టుకొని ప్రేలాడుతాను.

మామ్, కథమ్, న, రిరక్షసి! ద్రక్ష్యామి, ఏవ = నన్ను ఎట్లా కాపాడగోరవో! చూచి తీరుతాను.

102. భస్మాలేప సితాంగకాః,గురుజటాభారోత్తమాంగా,స్తపో
నిష్ఠా,స్సాధిత పంచవర్ణమనవో,వైరాగ్యవంతో దృఢం
సంతుష్టాః,ఋజుభాషణా,స్సుమనసో,రుద్రాక్షమాలాధరాః ,
యే, తాన్ కానపివా భజామి మనసా; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

భసితోద్ధూళనధూసరాంగులు, జటాభారోత్తమాంగుల్, తపో
వ్యసనుల్, సాధితపంచవర్ణరసనుల్, వైరాగ్యవంతుల్, నితాం
తసుఖస్వాంతులు సత్యభాషణసముద్యద్రత్న రుద్రాక్షరా
జిసమేతుల్ తుద నెవ్వరైనఁ గొలుతుస్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

భస్మ-ఆలేప-సిత-అంగకాః = బూడిద పూతతో తెల్లని దేహాలున్న వాళ్ళు,

గురు-జటా-భార-ఉత్తమాంగాః = పెద్ద జడలు గట్టిన జుట్టు గల తలలతో ఉన్న వాళ్ళు,

తపః-నిష్ఠాః = తపస్సులో మునిగిఉండేవాళ్ళు,

సాధిత-పంచ-వర్ణ-మనవః = పంచాక్షరీమంత్రాన్ని సాధించిన వాళ్ళు,

దృఢమ్, వైరాగ్యవంతః = గట్టి వైరాగ్యం గలవాళ్ళు,

సంతుష్టాః = సంతోషంతో ఉండేవాళ్ళు,

ఋజు-భాషణాః = సత్యంమాట్లాడే వాళ్ళు,

సుమనసః =మంచి మనసు గలవాళ్ళు,

రుద్రాక్ష-మాలా-ధరాః,యే = రుద్రాక్షలదండలను ధరించేవాళ్ళు- ఎవరైతే ఉంటారో,

తాస్, కాస్, అపి వా మనసా భజామి = వాళ్ళను, ఎవరినైనా సరే, మనసార సేవిస్తాను.

103. పాషాణే కమలం కథం సకమలం? చాణ్డాలవాట్యాం కథం
విప్రాణాం నిలయః ? తథైవ మలినే చిత్తే క్వ పుణ్యం మమ?
జ్ఞాత్వేదం చ, జుగుప్ససే మయి వృథా; యద్య త్వమాలోకసే,
తత్త న్మయ్యఖిలం విభావయ గుణమ్ ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

జలజశ్రీ గల మంచినీళ్ళు గలవా చట్రాతిలో? బాపురే!

వెలివాడన్ మరి బాపనిల్లు గలదా వేసాలు గాకక్కటా!

నలి నా రెండు గుణంబు లెంచి మదిలో నన్నేమి రోయంగ? నీ

చెలువం బైన గుణంబు లెంచుకొనవే, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పాషాణే, స-కమలమ్, కమలమ్, కథమ్ = బండరాతిలో, నీళ్ళతో కూడిన తామర ఎట్లా (ఉంటుంది) ?

చాణ్డాల-వాట్యామ్, విప్రాణామ్, నిలయః, కథమ్ = చండాలవాటికలో, బ్రాహ్మణుల ఇల్లు ఎట్లా (ఉంటుంది)?

తథా, ఏవ, మమ, చిత్తే, మలినే, పుణ్యమ్, క్వ?= ఆ విధంగానే, నా మనసు కలుషితమై ఉండగా, పుణ్యం ఎక్కడ ఉంటుంది ?

ఇదమ్, జ్ఞాత్వా, చ, మయి, వృథా, జుగుప్ససే = ఇది తెలిసి కూడ, నా పట్ల వృథాగా జుగుప్స పడుతున్నావు.

మయి, త్వమ్, యత్,యత్, ఆలోకసే, తత్,తత్, అఖిలం,గుణమ్, విభావయ= నాలో నీవు ఏదేది చూస్తావో, అదంతా సుగుణంగానే ఎంచుకో.

104. ద్విత్రైర్వాథ నిమేషకైః, ర్ఘటికయా, ఽహ్నా ,ఽథ మాసేన వా,

వర్షేణాపి, చిరేణ వా, నియతితో దేహాః పతిష్యంత్యమీ ;

లోకా ధర్మపథం న కంచిదపి వా గృహ్ణంతి ; ధర్మోఽస్తు సః ;

త్వద్భక్తిం చ న మన్వతే హత ధియః , శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

గడియల్ రెంటికొ మూటికో గడియకో కాదేని యెల్లుండియో

కడనేడాదికొ యెన్నడో యెరుగ, మీ కాయంబు లీ భూమిపైఁ
బడగా నున్నవి, ధర్మమార్గ మొకటిం బాటింప, రీ మానవుల్
చెడుగుల్ నీ పదభక్తియుం దెలియరో, శ్రీకాళహస్తీశ్వరా!
(దీనిలో, ఒకటిస్ = ఒకటియును అనేది విశిష్టరూపం.)

టీక:

ద్వి-త్రైః, నిమేషకైః, వా, ఘటికయా, అహ్నా = రెండు మూడు నిమిషాలకో, ఒక గడియకో, ఒక నాటికో,

అథ, మాసేన, వా, వర్షేణ, అపి, చిరేణ, వా = లేక నెలకో, ఏడాదికో, లేక చాల కాలానికో,

నియతితః, అమీ, దేహాః, పతిష్యంతి = విధివశాత్తు ఈ దేహాలు పడిపోతాయి.

లోకాః, కంచిత్,అపి, ధర్మ-పథం,వా,న, గృహ్ణంతి = జనులు ఏ ధర్మమార్గాన్ని కూడా అనుసరించటం లేదు.

సః, ధర్మః, అస్తు = ఆ ధర్మం అట్లా ఉండనీ.

హత-ధియః, త్వత్-భక్తిమ్, చ, న, మన్వతే = బుద్ధిమాలినవాళ్ళు, నీ భక్తినైనా పట్టించుకొనటం లేదు.

105. యస్త్వత్పాద మచంచలోఽర్చతి జన, స్తస్యాఽశ్వపల్యంకికా-
వాసః ప్రేష్యమదేభమణ్డనసతీపుత్రాః కియద్వా ఫలమ్?
దౌర్భాగ్యాత్ కురుతే న కోఽపి సుకరం త్వత్పూజనం సర్వదం
కల్పానోకహపల్లవాభచరణ! శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

క్షితిలో దొడ్డ తురంగసామజము లే చిత్రమ్ము, లాందోళికా
తతు లే లెక్క, విలాసినీజనసువస్త్రవ్రాతభూషాకలా

పతనూజాదిక మేమి దుర్లభము నీ పాదమ్ము లర్చించుచో,

జితపంకేరుహపాదపద్మయుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

(పద్యానువాదం రెండు పాదాలలో దాదాపు ఐపోయింది. కనుక,

అనువాదాన్ని కొద్దిగా విస్తరించాను.)

టీక:

కల్ప-అనోకహ-పల్లవ-ఆభ-చరణ = కల్పవృక్షపు చిగురులవంటి పాదాలు

ఉన్నవాడా!

యః, జనః, అ-చంచలః, త్వత్-పాదమ్, అర్చతి,తస్య = ఏ జనుడైతే, నిశ్చలుడై

నీ పాదాన్ని పూజిస్తాడో, వాడికి,

అశ్వ-పల్యంకికా-వాసః-ప్రేష్య-మదేభ-మణ్డన-సతీ-పుత్రాః = గుర్రాలు,పల్లకులు,

వస్త్రాలు,బంట్లు,ఏనుగులు,నగలు,భార్యలు,పుత్రులు, అనేవి

కియత్, ఫలమ్, వా = ఎంతపాటి ఫలితం అని?

సు-కరమ్, సర్వదమ్, త్వత్-పూజనమ్ = సులభంగా చేయగలదీ, అన్నిటినీ

ఇచ్చేదీ, ఐన నీ పూజను

దౌర్భాగ్యాత్, కః, అపి, న, కురుతే = దురదృష్టవశాత్తు ఎవడుగూడ చేయటం

లేదు.

106. భక్త్యాయశ్చుళుకాంబు చైక కుసుమంచాఽఽధాయ మౌళౌ తవ,

ధ్యాయన్ పూజయతి ప్రపన్నహృదయో, ధన్యస్య తస్య ధ్రువం

గంగాంభశ్శశిఖణ్డలబ్ధి రిహచా ఽముత్రాపి, కాలే భవత్-

సారూప్య వ్రజనాత్; తవైష మహిమా శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

సలిలమ్ముస్ జులుకప్రమాణ మొక పుష్పమ్ముస్ భవన్మౌళి ని

శ్చలభక్తిప్రతిపత్తిచే నరుడు పూజల్ సేయగా ధన్యుడౌ
నిల, గంగానదిఁ జంద్రఖండమును దా నిందుస్ దుదిస్ గాంచు నీ
చెలువం బంతయు, నీ మహత్త్వ మిదిగా, శ్రీకాళహస్తీశ్వరా!
('గంగానదిఁ జంద్రఖండమును దా నిందుస్ దుదిస్ గాంచు నీ చెలువం బంతయు ...' అన్నచోట, ఇందుస్ అన్నదానికి సరైన సామంజస్యం కుదరటంలేదు. యథాతథంగా అనువాదం మాత్రం చేసాను.)

టీక:

యః, భక్త్యా = ఎవడైతే, భక్తితో

చుళుక-అంబు, చ, ఏక-కుసుమం, చ, తవ, మౌళౌ, ఆధాయ = చేరెడు నీళ్ళు, ఒక పూవు, నీ తల మీద ఉంచి,

ప్రపన్న-హృదయః, ధ్యాయన్, పూజయతి = నిన్నుచేరిన మనసుతో నిన్ను ధ్యానిస్తూ పూజిస్తాడో,

తస్య, ధన్యస్య, కాలే = ఆ ధన్యుడికి తరువాత కాలంలో

భవత్-సారూప్య-వ్రజనాత్ = నీ సారూప్యాన్ని పొందటం వల్ల,

ఇహ, చ, అముత్ర, అపి = ఈ లోకంలో, పై లోకంలో కూడ ,

గంగా-అంభః-శశి-ఖండ-లబ్ధిః, ధ్రువమ్ = గంగా జలమూ చంద్రఖండమూ లభించటం నిక్కం.

ఏషః, తవ, మహిమా = ఇది నీ మహిమ.

106. పద్మాభా, విమలా, మనోజజయదా, విద్యుత్ప్రభా, మోహనా
ఇత్యుత్ప్రేక్ష్య జనాః , సతీజనదృశో దృక్చిత్తమోహంగతాః
అంత ర్దృష్టివిలోకనా, త్పరసుఖే, చైక్యే చ లభ్యే సుఖం,
తస్మి న్నైవ మనో దద త్యణు మపి; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తమనేత్రద్యుతిఁ దామె చూడ సుఖమై తాదాత్మ్యమున్ గూర్పగా,

విమలమ్ముల్ కమలాభముల్, జితలసద్విద్యుల్లతాలాస్యముల్,

సుమనోబాణజయప్రదమ్ము లనుచున్ జూచున్ జనం బూని హా

రి మృగాక్షీనివహమ్ము కన్నుగవలన్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

సతీ-జన-దృశః = స్త్రీల కన్నులను,

పద్మ-ఆభాః, విమలాః, మనోజ-జయదాః = పద్మాలవంటివి, స్వచ్ఛమైనవి, మన్మథుడిని గెలిపించేవి,

విద్యుత్-ప్రభాః, మోహనాః = మెరుపు కాంతులు గలవి, మోహింపజేసేవి,

ఇతి, ఉత్ప్రేక్ష్య = అని అతిగా ఊహించి వర్ణించుకొని,

జనాః, దృక్-చిత్త-మోహం, గతాః = జనులు కళ్ళనూ మనసునూ భ్రమింప జేసుకొంటున్నారు.

అంతః-దృష్టి-విలోకనాత్ = తమ లోపలి చూపువలననే,

పర-సుఖే, చ, ఐక్యే, చ, సుఖం, లభ్యే = మోక్షమూ, ఐక్యమూ కూడ సులభంగా దొరుకుతుండగా,

తస్మిన్, అణుమ్, అపి, మనః, దదతి, న, ఏవ = దాని మీద రవ్వంత కూడ మనసు పెట్టనే పెట్టరు (జనులు).

107. దక్షం నో తవ నిందకం కి మవధీః ? కిం నా ఒప్యశాసీ రజం?
కస్మా ద్వర్ధయసే ఒద్య దుర్జన మహో త్వద్భక్తనిందాచణం,
భేదం పశ్యసి వా కి మద్య తవ చ త్వత్సేవిన శ్చ ద్వయోః ?
నైవం చేత్, కథమ స్యవీక్షిత మివ ? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నిను నిందించిన దక్షుపైఁ దెగవొ, వాణీనాథు శాసింపవో,

చనునా నీ పదపద్మసేవకులఁ దుచ్ఛంబాడు దుర్మార్గునిన్

బెనుపన్, నీకును నీదు భక్తతతికిన్ భేదంబు గానంగ వ

చ్చెనొ! లేకుండిన నూరకుండఁగలవా! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

తవ, నిందకమ్, దక్షమ్, నో, అవధీః, కిమ్ = నిన్ను నిందించిన దక్షుడిని

నీవు చంపలేదా?

అజమ్, అపి, అశాసీః, కిం,న? = బ్రహ్మను మాత్రం శిక్షించలేదా?

అద్య, త్వత్-భక్త-నిందాచణం, దుర్జనం,కస్మాత్, వర్ధయసే? అహో!= ఇప్పుడు,

నీ భక్తులను నిందించే దుర్జనుడిని ఎందుకు పెద్ద చేస్తున్నావు?

అద్య, తవ, చ, తవ, సేవినః, చ, ద్వయోః, భేదమ్, పశ్యసి, కిమ్, వా = నేటికి-

నీకూ నీ భక్తుడికీ, ఇద్దరకూ మధ్య భేదాన్ని చూస్తున్నావా?

ఏవం,న, చేత్, అ-వీక్షితమ్, ఇవ, కథమ్, అసి? = ఇట్లా కాకపోతే కనుక-

చూడనట్లు ఎట్ల ఉంటున్నావు?

108. ప్రస్తం కిం కరిదైత్యహారి, కరత శ్శూలం? ప్రశాంతో ను కిం

సక్రోధేక్షణమాత్రదగ్ధమదనః, ఫాలాక్షిఘోరానలః ?

కస్మా త్త్వం పరదూషకాన్ న దహసి? న్యాయ్యం కిమేత త్తవ?

శ్రేయ స్తే కియ దాచరన్నవ మహత్? శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

కరిదైత్యుం బొరిగొన్న శూలము కరగ్రస్తంబు గాదో! రతీ

శ్వరునిన్ గాల్చిన ఫాలలోచనశిఖావర్గంబు చల్లారెనో!

పరనిందాపరులన్ వధింప, విదియున్ భావ్యంబె! వారేమి చే
సిరొ నీకున్ బరమోపకార మరయన్, శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

కరి-దైత్య-హారి, శూలమ్, కరతః, స్రస్తమ్, కిమ్ = గజాసురుడిని చంపిన శూలం (నీ) చేతినుండి జారిపోయిందా ?

స-క్రోధ-ఈక్షణ-మాత్ర-దగ్ధ-మదనః, ఫాల-అక్షి-ఘోర-అనలః = కోపంతో చూచిన చూపుతోనే మన్మథుడి కాల్చి వేసిన (నీ) నొసటి పెనుమంట,

ప్రశాంతః,కిం,ను = పూర్తిగా చల్లారిపోయిందా?

పర-దూషకాన్, త్వమ్, కస్మాత్, న, దహసి?= ఇతరులను నిందించే వాళ్ళను నీవు ఎందుకు కాల్చివేయటం లేదు?

తవ, ఏతత్, న్యాయ్యమ్, కిమ్ ?= నీకిది న్యాయమా?

తే, తవ, కియత్, మహత్, శ్రేయః, ఆచరన్ != వాళ్ళు నీకు ఎంత గొప్ప మేలు చేసారో ?

109. దుర్గాధీశపదం, రణో, రిపుసభాదౌత్యం చ, చోరక్రియా,
భైషజ్యం, నృపసేవనం, మనుజపః, సాంయాత్రికత్వం, సమాః ;
సాఫల్యా త్ఫల మూర్జితం ; యది నచేత్, శ్రీప్రాణనాశ; స్తత-
స్తత్తన్నిర్వహణం న సర్వసుకరం, శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

దొరమున్ దుర్గము రాయబారము మరిన్ దొంగర్కమున్ వైద్యమున్
నరనాథాశ్రయ, మోడబేరమునుఁ, బెన్మంత్రంబు, సిద్ధించిన-
న్నరయన్ దోడ్డఫలంబు గల్గు, నదిగా కాకార్యమే తప్పినన్
సిరియుం బోవును, ప్రాణహానియు నగున్ శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో మరియుస్ అనటానికి మరిస్, దొంగరికముస్ అనటానికి దొంగర్కముస్ అన్నవి విశిష్టరూపాలు. సిద్ధించినస్+అరయస్ = సిద్ధించినన్నరయస్ అనే సంధి దుష్టం. సిద్ధించెనేని+అరయస్ = సిద్ధించెనే నరయస్, అంటే నిర్బాధం.)

టీక:

దుర్గ-అధీశ-పదమ్, రణః, రిపు-సభా-దౌత్యమ్, చ, చోర-క్రియా = దుర్గానికి అధిపతిగా ఉండటం,శత్రుసభలో రాయబారం చేయటం, దొంగతనం,

భైషజ్యమ్, నృప-సేవనమ్, మను-జపః, సాంయాత్రికత్వమ్= వైద్యం, రాజులను కొలవటం,మంత్ర జపము, సముద్రాలమీద విదేశాలకు వెళ్ళి చేసే వాణిజ్యము,

సమాః = ఇవి సమానాలు.

సాఫల్యాత్, ఫలమ్, ఊర్జితమ్ = సఫలమైతే, ఫలితం గొప్పది.

యది, న, చేత్, శ్రీ-ప్రాణ-నాశః = ఒకవేళ కాకపోతే- సంపద, ప్రాణాలు, కూడా పోతాయి.

తతః, తత్-తత్-నిర్వహణమ్, సర్వ-సుకరమ్, న = అందువలన, ఆయాపనుల నిర్వహణ, అందరకూ సుకరం కాదు.

110. పుత్రం ప్రాప్య,ధనం నిధాయ భువి వా,నిర్మాయ దేవాలయం
విప్రోద్వాహశతం విధాయచ, కృతీర్లబ్ధ్వా కవిభ్యో ఽపివా
సంస్థాప్యాఽపి వనం,నిఖాయ చ సరో,యః పుణ్యవాన్ సోఽపి చ
త్వద్భక్తార్జితలోక మేతు మబలః ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

తనయుంగాంచి, ధనంబుఁ బాతి, దివిజస్థానంబుఁ గట్టించి, వి
ప్రున కుద్వాహముఁ జేసి, సత్కృతికిఁ బాత్రుండై, తటాకంబు నే

ర్వునఁ ద్రవ్వించి, వనంబుఁ బెట్టి మననీ; వోలేడు నీ సేవఁ జే
సిన పుణ్యాత్ముఁడు బోవు లోకములకున్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

పుత్రమ్, ప్రాప్య = కొడుకును పొంది,

ధనమ్, భువి, నిధాయ, వా = ధనాన్ని భుమిలో (నిక్షేపంగా) పాతి కాని,

దేవాలయమ్, నిర్మాయ = గుడి కట్టించి,

విప్ర-ఉద్వాహ-శతమ్, విధాయ,చ= నూరు బ్రాహ్మణవివాహాలు చేయించి కాని,

కవిభ్యః, కృతీః, లబ్ధ్వా, అపి, వా = కవులనుండి కావ్యాలను అంకితం పొంది కాని,

వనమ్, సంస్థాప్య, అపి = తోటను నాటించి కాని,

సరః, నిఖాయ, చ = చెరువు త్రవ్వించి కాని,

యః, పుణ్యవాన్, సః, అపి, చ = ఎవడైతే పుణ్యవంతుడౌతాడో, వాడు గూడ,

త్వత్-భక్త-ఆర్జిత-లోకమ్, ఏతుమ్, అ-బలః = నీ భక్తులు సాధించిన లోకాన్ని చేరటానికి అశక్తుడే.

111. భాషంతే ఖలు రజ్జుసర్పవదితి ; ప్రాయో జపాచంద్రమః
కాంతాసత్తివది త్య, పీహ పటవ ద్వా కుంభవద్వేతి చ,
ప్రజ్ఞావాదరతా న చిత్సుఖరసం విందంతి దుర్మేధసో ,
బధ్నంత్యేవ కథా, స్తృణాగ్రచలనే ; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

పటవ, ద్రజ్జుభుజంగవ, ద్రజతవిభ్రాంతిస్ఫురచ్ఛుక్తివ,
ద్ఘటవ చ్చంద్రశిలాజపాకుసుమరుక్సాంగత్యవ, త్తంచు వా
కృటిమ ల్వేర్తురు చిత్సుఖం బనుభవింపన్ లేక దుర్మేధసుల్,

జిటుకన్నం దలపోయఁజూతు రథముల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక :

రజ్జు-సర్పవత్, ఇతి = త్రాటిని చూసి పామనుకొన్నట్లు (భ్రాంతి) అని,

ప్రాయః, జపా-చంద్రమః-కాంత-ఆసత్తివత్, ఇతి, అపి = దాదాపు, దాసాని పూవుకు చంద్రకాంతశిల చేరువ ఐనట్లు (ప్రతిఫలనం) అనీ,

ఇహ, పటవత్, వా, కుంభవత్, వా, ఇతి, చ = ఈ విషయంలో (పోగులతో నేసిన) వస్త్రం పోలికగా, లేదా, (మట్టితో చేసిన) కుండపోలికగా అనీ,

ప్రజ్ఞా-వాద-రతాః, భాషంతే, ఖలు = (తర్కాలతో) వాదపటిమను చూపటంలో మునిగినవాళ్ళు, మాట్లాడుతూ ఉంటారు సుమా! ,

దుః-మేధసః, చిత్-సుఖ-రసమ్, విందంతి,న=(ఈ)అల్పబుద్ధులు, జ్ఞానంవలన వచ్చే సుఖం రుచిని తెలియలేరు.

తృణ-అగ్ర-చలనే, కథాః, బధ్నంతి, ఏవ = గడ్డిపోచ కొన కదలిక మీదనైనా సరే, కథలను అల్లుతునే ఉంటారు.

112. “భో రాజన్! సముపస్థితః కవిరసౌ త్వద్దర్శనార్థీ, మహాన్
విద్వాన్స్చ, ప్రతిభానవాన్, న కురుతే నిందాకవిత్వాదికం
శ్లాఘ్యం తత్కవితావిధాన” మితి చే దుక్తం; ఖలో భూపతిః
“దృష్టో ఽసౌ తు, విసర్జయే” తి వదతి ; శ్రీకాళహస్తీశ్వర !

(భో రాజన్! సముపస్థితః కవిరసౌ త్వాం ద్రష్టు, మాశ్వేవ స-
త్కావ్యం వక్తి చ , తస్య శక్తి రసమా, నిందాకవిత్వాప్రియః,
శ్లాఘ్యం తత్కవితావిధాన'' మితి చే దుక్తమ్, ఖలో భూపతిః
“దృష్టో ఽసౌ తు విసర్జయే” తి వదతి శ్రీకాళహస్తీశ్వర!)

మూలము :

'క్షితినాథోత్తమ! సత్కవీశ్వరుడు వచ్చెన్ మిమ్ములన్ జూడగా,
నతడే మేటి కవిత్వవైఖరిని, సద్యఃకావ్యనిర్మాత, తత్
త్ప్రతిభల్ మంచివి, తిట్టుపద్యములు చెప్పం,' 'డాతడైనన్ మమున్
గ్రితమే చూచెను బో' మ్మటందు రధముల్ శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

భోః, రాజన్ = అయ్యా! రాజా!

అసౌ, కవిః, త్వత్-దర్శన-అర్థీ, సముపస్థితః = 'ఇడుగో, ఈ కవి మీ దర్శనం కోసం వచ్చి ఉన్నాడు....'

మహాన్, విద్వాన్,చ, ప్రతిభానవాన్= 'గొప్ప విద్వాంసుడు, ప్రతిభావంతుడు...'

నిందా-కవిత్వాదికమ్, న, కురుతే = 'తిట్టు కవిత్వం వంటివి చెప్పడు....'

తత్-కవితా-విధానమ్, శ్లాఘ్యమ్ = 'అతని కవితాపద్ధతి మెచ్చుకోదగ్గది.'

ఇతి, ఉక్తమ్, చేత్ = అని చెప్పితే గనుక,

ఖలః భూపతిః = దుష్టుడైన రాజు, అసౌ తు దృష్టః విసర్జయ ఇతి వదతి = "ఇతడైతే చూసాము లే. పంపించి వేయి." అని అంటాడు.

113. క్లి ష్టో౽యం నియమో,దదామి కవితాం కేభ్యో౽పి న త్వాం వినా,
బద్ధం చ వ్రతకంకణం, భువి జనశ్లాఘ్యే వ్రతే దీక్షితః
నిర్వోఢుం కిమహం క్షమో!మమ తనూః,ప్రజ్ఞా,ధృతి శ్చ క్షమాః?
భ్రష్టా కాలగతి, స్త్వమేవ శరణం; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నీకుంగాక కవిత్వ మెవ్వరికి నే నీ నంచు మీదెత్తితిన్,
జేకొంటిన్ బిరుదంబుఁ, గంకణము ముంజేఁ గట్టితిన్, బట్టితిన్
లోకుల్ మెచ్చ వ్రతంబు, నా తనువు కీలున్ నేర్పులున్ గావు, ఛీ

ఛీ! కాలంబుల రీతి దప్పెడుఁ జుమీ! శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

అయమ్, నియమః, క్లృప్తః = ఈ నియమం పెట్టుకొన్నాను (పెట్టుకోబడింది).

త్వామ్, వినా, కేభ్యః, అపి, కవితామ్, న, దదామి= నీవు తప్ప, ఎవ్వరికి కూడ కవిత్వాన్ని ఇయ్యను.

వ్రత-కంకణమ్, చ, బద్ధమ్ = వ్రతానికి గుర్తుగా తోరాన్ని కూడ కట్టుకొన్నాను .

భువి, జన-శ్లాఘ్యే, వ్రతే, దీక్షితః=లోకంలో జనం మెచ్చే వ్రతానికి దీక్ష పట్టాను.

అహమ్, నిర్వోఢుమ్, క్షమః, కిమ్? = నేను నెరవేర్చగలనా?

మమ, తనూః, ప్రజ్ఞా, ధృతిః, చ, క్షమాః, కిమ్? = నా దేహం,తెలివి,ధైర్యం ఇవి సమర్థాలేనా?

కాల-గతిః, భ్రష్టా = కాలం తీరు చెడిపోయింది.

త్వమ్, ఏవ, శరణమ్ = నీవే దిక్కు.

114. నేచ్ఛస్,త్వత్స్మరణేన చిత్సుఖపదం సంప్రాప్తు; మర్థాశయా
దుర్మార్గా నుపగమ్య , తత్కుచరితైః ప్రభ్రష్టనైజాశయః,
శ్రిత్వా దుష్టనృపా న్స్తతో, విధివశాత్ తేషాం రుషాఽఽర్తో బుధో,
వహ్నిం హర్తుమనాః కిరన్నివ ఘృతం; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

నిచ్చల్ నిన్ను భజించి చిన్మయమహానిర్వాణపీఠంబుపై
రచ్చల్ సెయక, యార్జవంబు కుజనవ్రాతంబుచేఁ గ్రాగి, భూ
భృచ్చండాలురఁ గొల్చి వారు దనుఁ గోపింపస్ బుధుం డార్తుడై,
చిచ్చారస జము రెల్లఁ జల్లుకొనునో శ్రీకాళహస్తీశ్వరా!

టీక:

త్వత్-స్మరణేన, చిత్-సుఖ-రసమ్, ప్రాప్తుమ్, న, ఇచ్ఛన్ = నిన్ను స్మరించటం ద్వారా జ్ఞానసుఖం పొందాలని కోరక,

అర్థ-ఆశయా, దుర్మార్గాన్, ఉపగమ్య = ధనం మీది ఆశతో దుర్మార్గులను చేరి,

తత్-కు-చరిత్రైః, ప్రభ్రష్ట-నైజ-ఆశయః = వాళ్ళ పాడుపనులవల్ల తన కోరిక చెడిపోగా,

తతః, దుష్ట-నృపాన్, శ్రిత్వా = ఆ మీదట చెడ్డ రాజులను ఆశ్రయించి,

విధివశాత్, తేషామ్, రుషా, ఆర్తః బుధః = దైవవశాన వాళ్ళకు (తనమీద) వచ్చిన కోపంవలన బాధలుపడి, పండితుడు ,

వహ్నిమ్, హర్తుమనాః, ఘృతమ్, కిరన్, ఇవ = అగ్నిని ఆర్పగోరి నెయ్యి చల్లుకొంటున్నట్లు ఐనాడు.

115. సర్వం దేహమిదమ్ వధూనఖముఖోల్లేఖైః కిణై రంకితమ్ ,
వక్షస్తు స్తన ఘర్షణై రుపలితమ్ , వ్యర్థం స్మరార్థం వయః
మస్తం ధ్వస్తశిరోజకం, భవతి మే వక్తుం జుగుప్సా పరా,
సంసారా త్కురు మాం విరక్త మధునా; శ్రీకాళహస్తీశ్వర !

మూలము :

కాయల్ గాచె వధూనఖాగ్రములచేఁ గాయంబు, వక్షోజముల్
రాయన్ రాపడె రొమ్ము, మన్మథవిహారక్లేశవిభ్రాంతిచేఁ
బ్రాయం బాయెను, బట్టగట్టె తల, చెప్పన్ రోత సంసార, మేఁ
జేయంజాల, విరక్తుఁ జేయఁగదవే శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో, అయ్యెను అనటానికి ఆయెను అనేది వ్యావహారికరూపం.)

టీక:

ఇదమ్, దేహమ్, సర్వమ్ = ఈ దేహమంతా,

వధూ-నఖ-ఉల్లేఖైః, కిణైః, అంకితమ్ = స్త్రీల గోళ్ళ కొనల గీరుడులవలన కాయలతో నిండిపోయింది.

వక్షః, తు, స్తన-ఘర్షణైః, ఉపలితమ్ = వక్షస్స్థలమేమో వక్షోజాల రాపిడికి రాయిదేలిపోయింది.

వయః, స్మర-అర్థమ్, వ్యర్థమ్ = వయసంతా కామార్తితో వ్యర్థమై పోయింది.

మస్తమ్, ధ్వస్త-శిరోజకమ్ = తలమీది వెండ్రుకలు ధ్వంసమైనాయి.

వక్తుమ్, మే, పరా, జుగుప్సా, భవతి = చెప్పటానికి నాకు చాలా రోత కలుగుతున్నది.

అధునా, మామ్, సంసారాత్, విరక్తమ్, కురు = ఇక నన్ను సంసారంనుండి విరక్తుడిని చేయి.

116. యావన్నో రదనాః పతంతి ముఖతో, యావన్న దేహః శ్లథో ,
యావత్ స్త్రీజన ఏతి నో విముఖతాం, యావజ్జరా నాఽఽగతా,
యావత్ కేశయుతం శిరో న పలితం, యావన్న దేహే రుజో,
మంతవ్యౌ తవ తావదేవ చరణౌ; శ్రీకాళహస్తీశ్వర !

శ్రీకాళహస్తీశ్వరశతకమ్ సమాప్తమ్.

మూలము :

దంతంబుల్ పడనప్పుడే, తనువునం దారూఢి యున్నప్పుడే,
కాంతాసంఘము రోయనప్పుడె, జరాక్రాంతంబు గానప్పుడే,
వింతల్ మేన జనింపనప్పుడె, కురుల్ వెల్వెల్ల గానప్పుడే,
చింతింపన్ వలె నీ పదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా!

(దీనిలో మొదటిపాదంలో ఉన్న అఖండయతిని కొందరు ఒప్పుకోరు గాని, మహాకవులైన వాళ్ళే దీనిని వాడి ఉన్నారు.)

టీక:

యావత్, ముఖతః, రదనాః, నో, పతంతి=ఎంత కాలంలో నోటినుండి పళ్ళు ఊడవో

యావత్, దేహః, న, శ్లథః = ఎంతకాలంలో శరీరం బలహీనం కాదో,

యావత్, స్త్రీ-జనః, విముఖతామ్, న, ఏతి=ఎంతకాలంలో స్త్రీలు వెగటుపడరో,

యావత్, జరా, న, ఆగతా = ఎంతకాలంలో ముదిమి రాదో,

యావత్, శిరః, కేశ-యుతమ్, న, పలితమ్=ఎంతకాలంలో తల జుట్టుతో ఉండి నరయదో,

యావత్, దేహే, న, రుజః = ఎంతకాలంలో శరీరంలో రోగాలు కలుగవో,

తావత్, ఏవ, తవ, చరణౌ, మంతవ్యౌ = అంత కాలంలోనే నీ పాదాలను ధ్యానించాలి. (*పాదాలు ధ్యానింపదగినవి.*).

శ్రీకాళహస్తీశ్వరశతకపు సంస్కృతానువాదానికి టీక సమాప్తము.

-* * * * *-

ఉపసంహారః

ఆంధ్రః కవి ర్ధూర్జటి రగ్రగణ్య-

శ్చకార రాజాశ్రయజాతదుఃఖః

శతాధికైః కావ్య మిదం తు పద్యై-

స్తస్యానువాదో రచితో మయైవమ్

అగ్ర-గణ్యః, ఆంధ్రః, కవిః, ధూర్జటిః = అగ్రగణ్యుడైన తెలుగు కవి ధూర్జటి,

రాజ-ఆశ్రయ-జాత-దుఃఖః = రాజులను ఆశ్రయించటంవలన తనకు బాధలు కలిగి,

ఇదమ్, కావ్యమ్, తు, శత-అధికైః, పద్యైః, చకార = ఈ కావ్యాన్ని, నూటికి పైగా తెలుగు పద్యాలతో రచించాడు.

మయా, ఏవమ్, తస్య, అనువాదః, రచితః= నేను, ఇలా దానికి అనువాదాన్ని రచించాను.

హూణే బాణేందుఖదృశి శాకే గిరివహ్నిరత్నచంద్రే ఽబ్దే ,

సంపూర్ణా కృతిరేషా మన్మథచైత్రాదిపక్షదశమతిథౌ.

హూణే,బాణ(5)-ఇందు(1)-ఖ(0)-దృశి(2)=ఆంగ్లశకం 2015 వ సంవత్సరంలో, శాకే, గిరి(7)- వహ్ని(3)- రత్న(9)- చంద్రే(1),చ = శాలివాహనశకసంవత్సరం 1937 లోను,

మన్మథ-చైత్ర-ఆది-పక్ష-దశమ-తిథౌ = మన్మథ సంవత్సరపు చైత్రమాసపు తొలి (శుక్ల) పక్షపు దశమి తిథి నాడు,

ఏషా, కృతిః, సంపూర్ణా = ఈ కావ్యం పూర్తి ఐంది.

జోగాంబా జననీ మమ , ప్రియసుత స్తస్యా ద్వితీయో ఽస్మ్యహం ,

హూణాబ్దే యుగచంద్రనాకనయనే సా కార్తికే స్వర్గతా ,

తత్స్మృత్యర్థ మిమాం కృతిం రచితవాన్ లఘ్వీం యథాశక్త్యహం ,

కే నామాత్ర గుణాః ? న మే స విషయ, స్తత్ర ప్రమాణం బుధాః

జోగాంబా, మమ, జననీ = జోగాంబ నా తల్లి.

అహమ్, తస్యాః, ప్రియసుతః, ద్వితీయః, అస్మి = నేను ఆమెకు రెండవ కొడుకును.

హూణ-అబ్దే, యుగ(4)-చంద్ర(1)-నాక(0)-నయనే(2), కార్తికే, సా, స్వర్గతా = ఆంగ్ల సంవత్సరం 2014 కార్తికమాసంలో ఆమె మరణించింది.

తత్-స్మృతి-అర్థమ్ = ఆమె స్మృతికోసం,

అహమ్, యథా-శక్తి, ఇమామ్, లఘ్వీమ్, కృతిమ్, రచితవాన్ = నేను నా చేతనైనట్లు ఈ చిన్న కృతిని రచించాను.

అత్ర, కే, నామ, గుణాః = ఇందులో ఏమిటి గుణాలు?

సః, మే, విషయః, న, తత్ర, బుధాః, ప్రమాణమ్ = అది నా విషయం కాదు. దానికి పండితులు ప్రమాణం.

ఆంధ్రః , కుత్ససగోత్రో, జోగాంబాసుబ్బరాయయోః పుత్రః

నందవరవిప్రవంశ్యో ,   మార్కణ్డేయప్రసాదనామాహమ్ .

అహమ్, ఆంధ్రః = నేను ఆంధ్రుణ్ణి.   కుత్స-సగోత్రః = కుత్స గోత్రికుడను.

జోగాంబా-సుబ్బరాయయోః, పుత్రః = జోగాంబ, సుబ్బారావుల కొడుకును.

నందవర-విప్ర-వంశ్యః = నందవరశాఖ బ్రాహ్మణుడను.

మార్కణ్డేయప్రసాదనామా = మార్కణ్డేయప్రసాద్ అనే పేరున్న వాడను.

బొడ్డుచెర్ల మార్కండేయప్రసాద్,   బాపట్ల ,

శా.శ. **1937,** మన్మథ చైత్రశుక్లదశమి.   **29 03 2015.**

-** ఇతి శ్రీః**-